Vol. I
Book No. 6

16th March, 1985.
Saturday,
25th Phalgun, 1966 S.E.

# THE ANDHRA PRADESH

# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS


| | | Pages |
|---|---|---|
| 1. | Oath or Affirmation. | 499 |
| 2. | Condolence Motion. | 499 |
| | re : Demise of Shri. G. Pattabhi Ramaswami Chowdary, former Member of A. P. Legislative Assembly. | 499 |
| 3. | Papers Laid on the Table. | 500 |
| 4. | Paper placed on the Table. | 501 |
| 5. | Correction of Printing errors in the Booklet of Review of Economic Trends and State Plan 1985 - 86. | 501 |
| 6. | Government Bills. | 502 |
| | Andhra Pradesh Abolition of Posts of Part-time Village Officers Bill, 1985. (introduced) | 502 |
| | Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1985. | 503 |
| 7. | Announcement, | 510 |
| | re : Resignation and nomination of Membership of the Amenities Committee. | 510 |
| | re : Fixation of Time for receipt of | 510 |
| 8. | Government Bill | 510 |
| | Andhra Pradesh Appropriation Bill, (Passed). | 510 |
| 9. | Appendix. | 568 |


* * *

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF A. P.
AT JYOTHI PRINTERS, KANDUKUR - 523 105
1985.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker : ... | Sri G. Narayana Rao |
| Deputy Speaker : ... | Sri A. V. Suryanarayana Raju |
| Panel of Chairmen : ... | 1. Sri Simhadri Satyanarayana |
| | 2. Sri H. B. Narse Goud |
| | 3. Smt. Y. Sita Devi |
| | 4. Sri M. Rajaiah |
| | 5. Sri V. Jaipal |
| | 6. Sri Vaddi Ranga Rao |
| Secretary : ... | Sri E. Sadasiva Reddy |
| Deputy Secretaries : ... | Sri C. Venkatesan |
| | Sri N. Pattabhi Rama Rao |
| Assistant Secretaries : ... | 1. Sri P. Satyanarayana Sastry |
| | 2. Sri p.V.K.L.N.V. Raghavasarma |
| | 3. Sri K. V. N. Appa Rao |
| | 4. Sri V.V. Subrahmanyam |
| | 5. Sri V.V. Bhaskara Rao |
| | 6. Sri S. Suryanarayana Murty |
| Chief Reporter : ... | Smt. M. V. S. Jayalakshmi |

* * *

## GOVERNMENT OF ANDHRA PRADESH
Governor : SRI SHANKER DAYAL SHARMA.

### CABINET MINISTERS

| | |
|---|---|
| 1. Sri N. T. Rama Rao, Chief Minister. | General Administration Urgan land ceillings, Law and Order, Scheduled Caste and Scheduled Tribes cell, Elections, Accommodation, Minorities Commission Planning including Bureau of Economics and Statistics, Large and Medium Industries, Information and Public Relations, Cinematographic Act, Film Development including A. P. State Film Development corporation, Food and Civil Supplies Backward Classes Welfare, including Backward Classes Corporation.<br><br>Minor Irrigation idcluding Ground Water, A. P. State Irrigation Development Corporation and Drainage. |
| 2. Sri N. Srinivasulu Reddi | Land Revenue, Land Reforms, Registration and Stamps, Debt Settlement Board, Survey and Settlement, Estate Abolition, Welfare of Freedom Fighters, Administration of Chief Minister's Relief fund, Relief and Rehabilitation including relief to families suffering in natural calamities. |
| 3. Sri Mahendranath (P) | Finance, Power, Small Savings, Lotteries. |

| | | |
|---|---|---|
| 4. | Srik. Jana Reddi | Transport, Roads and Buildings. |
| 5. | Sri Karanam Ramachandra Rao | Panchayat Raj, National Rural Employment Programme, Rural Development and Rural water Supply. |
| 6. | Smt. Pratibha Bharathi | Scheduled Castes Walfare, provision of House-sites to Weaker Sections, A.P. Scheduled Castes Financial Corporation, Tourism Development Corporation, Flying and Gliding Clubs, Cultural Affairs, Women and Child Welfare, Women Employment Scheme. |
| 7. | Sri Y. Ramakrishnudu | Co-operation. |
| 8. | Sri R. Rajagopal Reddi | Agricultural, including Horticulture, Command Area Development Rural indebtedness, Agricultural indebtedness Animal Husbandry, including Dairy Development and Fisheries. |
| 9. | Sri V. Nageswara Rao | Home and Ligislative Affairs. |
| 10. | Sri S. Ramachandra Reddi | Small - Scale Industries, including Khadi and Village Industries, Employment schemes, Leather Industries Development Corporation, Handloom and Textiles including Sericulture, Ports and Commerce, Export Promotion including State Trading Corporation, Marketing, Warehousing, Weights and Messures. |
| 11. | Sri G. Mudhukrishnam Naidu | Education, Archives and Archaeology. |
| 12. | Sri K. E. Krishna Murthy | Major and Medium Irrigation, Flood Control. |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES OFFICIAL REPORT

---

Sixth Day of the First Session of the Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday The 16th March, 1985.

The House met at Half-past Eight of the clock
( Mr. Speaker in the chair )

## OATH OR AFFIRMATION

Name of the Member, Name of the Constituency
Sri B. Ratnasabhapati Rajampet.

## CONDOLENCE MOTION

re : Demise of Sri G. Pattabhi Ramaswami Chowdary, former M.L.A.

Mr. SPEAKER :

"This House places on record its deep sense of sorrow at the demise of Sri G, Pattabhi Ramaswami Chowdary, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

( Pause )

Sri G. Pattabhi Ramaswami Chowdary hailed from Kondapi in Prakasam district and belonged to agriculturist family. He was born on 11th November, 1924. He was staunch freedom fighter and took active part in many movements during the struggle for freedom. He took part in Scouts Movement. He served people in many ways. He was the president of the District Congress Party and President of Panchayat Samithi Kondapai from

---

* An astarik before the name indicates conformation by the Member.

1956 to 1976. He was also the President of the Agriculture Development Bank. He associated with the National Textile Corporation and served as its director. Sri G. Pattabhi Ramaswami Chowdary represented Kondapi constituency in the Legislative Assembly during 1978-83. May his soul rest in peace. Let us observe two minutes silence as a mark of respect to the departed soul.

Now the question is :

"That this House places on record its deep sence of sorrow at the demise of Sri G. Pattabhi Ramaswamy Chowdary, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sence of sympathy to the members of the bereaved family."

(Pause)

The motion was adopted nemcon all the Members standing.

## PAPERS LAID ON THE TABLE

1. Amendments to the A. P. Legislative Assembly and Legislative Council Member (Free Transit by Railway) Rules, 1975.

Minister for Home and Legislative Affairs (Sri Vasantha Nageswara Rao) : Sir, I beg to lay on the Table a copy of the Notification containing amendments to the Andhra Pradesh Legislative Assembly and Legislative Council Members (Free transit by Railway) Rules, 1975 issued in G O. Ms No. 433, G.A. (Elec. A) Department, dt. 24-7-1984 and published in the Andhra Pradesh Gazettee extraordinary issue No. 40 dated 6-8-1984, in accordance with sub-section (3) of Section 13 of the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications Act, 1953

2. Amendments to the Travelling Allowance Rules to Ministers for Assumption and for relinquishment of office and for Tours and Enhancement of mileage rates.

Sri Vasantha Nageswara Rao : Sir, I beg to lay on the Table a copy of the notification containing amendments to the Travelling Allowance Rules to Ministers for Assumption and for relinquishment of Office and for Tours, Enhancement of mileage

rates, issued in G.O Ms. No. 647, G.A. (Elec A) Deptt , dated 5-11-1984, published in the A. P. Gazette Rules Suppelment to Part-I Extraordinary issue No. 47, dt 5-11-1984 in accordance with sub-section(3) of Section 13 of the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications Act, 1953.

Mr. SPEAKER : Papers laid.

## PAPERS PLACED ON THE TABLE

Decisions of the Business Advisory Committee meeting dt. 15-3-1985

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్.టి. రామారావు) : 1985, మార్చి 15వ తేదీన జరిగిన కార్యక్రమ సలహా సమితి సమావేశంలో గైకొన్న నిర్ణయాలపై నివేదిక ప్రతిని సభా సమక్షమందుంచుచున్నాను.

(See Appendix)

మిస్టర్ స్పీకర్ : సభా సమక్షమందు పై పత్రము ఉంచబడినది.

## CORRECTION OF PRINTING ERRORS IN THE BOOKLET ON REVIEW OF ECONOMIC TRENDS AND STATE PLAN 1985-86

Minister for Finance (Sri P. Mahendra Nath) : Mr. Speaker, Sir, certain errors have come to my notice yesterday (15th March, 1985) late in the evening. I am taking the earliest opportunity to correct them.

1. On page 25 in the booklet on Review of Economic Trends and State Plan 1985-86... 19th line the the existing sentence reads... "admission to aid of unaided schools and colleges"... It should be read as... "admission to aid of unaided sections in aided colleges."

2. In the same booklet on page 60 second paragraph for "Hussainsagar", it should be read as "Himayatsagar".

3. I take this opportunity to correct a minor printing error in the Explanatory Memorandum (Telugu copy) on page 102 second paragraph... "10%" it should be read as... "6%'t

The English copy contains the correct percentage namely 6%.

I regret the errors.

Mr. SPEAKER: Corrections are carried out.

## GOVERNMENT BILL

1. The Andhra Pradesh Abolition of Posts of Part-Time Village Officers Bill, 1985.

Minister for Revenue (Sri Nallapareddi Srinivasul Reddy):

Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Abolition of Posts of Part-time Village Officers Bill, 1985."

Mr. SPEAKER: Motion moved.

the question is:

"That leave be granted to introdue the Andhra Pradesh Abolition of Posts of Part-time Village Officers Bill, 1985."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

2. The Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1985 (L.A. Bill No. 1 of 1985)

Sri P. Mahendranath: Sir, I beg to introduce the Andhra Prapesh Appropriation (Vote on Account) Bill, 1985.

Mr. SPEAKER: Motion moved.

Sir P. Mahendranath: Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1985 be taken into consideration"

Mr. SPEAKER: Motion moved.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : మినిస్టరుగారు రెండవ బిల్లు కూడా మూవ్ చేసిన తరువాత రెండు బిల్లులమీద డిస్కషన్ పెడితే బాగుంటుంది.

Andhra Pradesh Appropriation Bill, 1985. (L. A. Bill No. 2. of 1985)

SRI P. MAHENDRANATH : Sir, I beg to introduce "the Andhra Pradesh Appropriation Bill, 1985."

Mr. Speaker: Motion moved.

SRI P. MAHENDRANATH : Sir, I beg to move that :

"The Andhra Pradesh Appropriation Bill, 1985 be taken into consideration."

MR. SPEAKER : Motion moved.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :- అధ్యక్షా, ఈ అప్రాప్రియేషన్ బిల్లు మూవ్ చేసినప్పుడు ప్రభుత్వం వారు అదనంగా బడ్జెటులో పొందుపరచని నిధులు ఖర్చు చేసే సందర్భంలో సప్లిమెంటరీ గ్రాంట్ల రూపంలో అసెంబ్లీ నుండి ఆమోదం పొంది ఈ రోజు మన దగ్గర ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ అదనపు ఖర్చుల భారం భరించ డానికి అవసరం ఏర్పడిన కారణాలు, సంబంధించిన ఆర్థికమంత్రిగారు తమ బిల్లును ఇంట్రొడ్యూస్ చేసినప్పుడే కొంత ప్రస్తావించి ఉంటే బాగుండేది. అది సత్సంప్రదాయ- కూడా అవుతుంది. ఎలాగైతేనేమి, ఖర్చులు సభ అనుమతి పొందకుండా ఏ ఖర్చుపైతే పెట్టబడినాయో, అవి అనంతరం అనుమతి పొందడం జరుగుతోంది. అంటే ఒక ఇల్లీగల్ ఆక్టును లీగలైజ్ చేసినట్లయింది. అనివార్యమైన పరిస్థితులలో రాష్ట్రప్రభుత్వం ఖర్చు చేయవలసి వస్తుంది. చేశారు. కానీ మనం ఓట్ ఆన్ అకౌంట్ మీద చర్చలు జరిపి నప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలి. రాష్ట్రప్రభుత్వం ప్రజా ధనాన్ని మేనేజ్ చేయడంలో చాలా వరకూ బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తున్నట్లుంది. విపరీతమైన ఖర్చుల భారం భరించడంవల్లనే దానిలో అన్ ప్రొడక్టివ్ ఎక్స్పెండిచర్ను సోషల్ వెల్ఫేర్ మెజర్స్ పేరుతో చేస్తున్నందుకు మనకు నానాటికీ ఆర్థిక పరిస్థితి క్షీణించి రాష్ట్రం భయంకరమైన ఆర్థిక సంక్షోభంలో తలమునకలయిన దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వం వారు సమర్పించిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెటులో సూచించిన లోటు రు. 258.77 కోట్లు. దానికితోడు రేపు మార్చి లోపల ప్రభుత్వం వారు పూడ్చుకోవలసిన, తిరిగి చెల్లించవలసిన రిజర్వు బ్యాంకు ఓవర్ డ్రాఫ్టుల భారంకూడా చాలా ఎక్కువగా ఉంది మాకందిన సమాచారం ప్రకారం అది రు. 350 కోట్లయినా ఉండాలి. నిన్న, మొన్న జరిగిన అడ్జస్ట్మెంట్స్ ఫలితంగా ముఖ్యమంత్రి గారు రు. 179 కోట్లని సభలో ప్రకటించారు. వారు ఇచ్చిన స్టేట్ మెంట్ కరెక్టని భావించినా అంత పెద్ద మొత్తం ఓవర్ డ్రాఫ్ట రాష్ట్రప్రభుత్వం రిజర్వ

బ్యాంకుకు చెల్లిస్తే తప్ప తిరిగి బ్యాంకు రాష్ట్ర ప్రభుత్వానికి ఖర్చుచేసే అధికారం ఇవ్వక పోవచ్చును. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఉపన్యాసంలోకానీ, ఆర్థికమంత్రిగారి ఉపన్యాసంలో కానీ ఆధారపడి ఆలోచిస్తే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల పేరుతోనే ప్రజలలో పేరు సంపాదించుకోవాలని ఆలోచిస్తున్నట్లుంది. సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు పరస్పర విరుద్ధమైనవి కాకపోవచ్చును. ఈ రెండు కార్యక్రమాల మధ్య సమన్వయం కలిగించి రాజ్యపాలన సాగించవలసియున్నట్లుగా ఆర్థికమంత్రిగారు చెప్పారు. సంక్షేమ కార్యక్రమాలు ఈనాటివి కాదు.

ప్రజలు ఎన్నుకున్న రిప్రజంటేటివ్ గవర్నమెంటు ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారంలోకి వచ్చినప్పటినుంచి కూడా సంక్షేమ పథకాల పేరుతో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది కాని సంక్షేమ కార్యక్రమాలు, ఇతర ఆర్థిక అభ్యున్నతికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల మధ్యగల పరస్పర సంబంధాన్ని దృష్టిలో ఉంచుకుని కృషి చేయాలనే సంగతి గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు విస్మరించలేదు కాని రెండు సంవత్సరాల క్రితం తెలుగుదేశం ప్రభుత్వం మాత్రం చాలా ఉదార బుద్ధితో సంక్షేమ కార్యక్రమాల కోసం తమ శక్తిని, తమ ఆధీనంలో ఉండే డబ్బును ఖర్చు చేస్తున్నట్లు స్పష్టంగా మాకు అర్థం అవుతోంది. ఇటువంటి ఖర్చులు మనం ఎన్ని అయినా పెట్టుకోవచ్చును. కానీ మన ఆర్థిక వనరులను కూడా అంచనా వేసుకోవాలి. భారీ ప్రాజెక్టులు మనం చేపట్టవలసినవి చాలా ఉన్నాయి.

ఈ గవర్నమెంటు అధికారంలోకి వచ్చిన తరువాత కూడా చాలా అదనంగా కమిట్‌మెంట్సు చేసారు. వాటికి అయ్యే ఖర్చు వివరాలు కూడా ఆలోచన చేస్తే కేవలం ఇరిగేషను రంగంలోనే ఖర్చు చేసింది. ఆ ప్రాజెక్టుసు కూడా పూర్తి అయ్యే పరిస్థితిలేదు. కేవలం బడ్జెటులో 40 శాతం దాదాపు మీరు సంక్షేమ కార్యక్రమాలకోసం ఖర్చు పెడితే ఈ ప్రొడక్టివ్ ఎసెట్స్ రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడేటటువంటిది శాశ్వతంగా రాష్ట్రాభివృద్ధికి తోడ్పడేపథకాలు ఇరిగేషన్‌ప్రాజెక్ట్సుఅయినా, పవర్‌ప్రాజెక్ట్సుఅయినా. అవికుంటుపడకుండాచూడాలి కుంటుపడితేవచ్చేతరాలవాళ్ళకుమనం జవాబు చెప్పవలసిఉంటుంది. ఈనాడు ఈ రాష్ట్ర ప్రభుత్వం రు. 165 కోట్లు కిలో రెండు రూపాయల బియ్యంపథకంకోసం ఖర్చు పెడుతున్నట్లు చెబుతోంది. రు. 165 కోట్లు కాదు ఇప్పుడు ఆకుపచ్చ కార్డ్సు పొందనివారి సంఖ్య దాదాపుఇంకా 50 శాతం ఉంది అన్నాక ఉండికూడా ఆకుపచ్చ కార్డుపొందని వారి సంఖ్య 50 శాతం మిగిలిపోయింది. ఎప్పటికయినా వారికి ఆకుపచ్చ కార్డ్సు సరఫరా చేయకతప్పదు. అలా చేసినప్పుడు ఇంకా రు. 165 కోట్లు ఖర్చు పెట్టవలసి ఉంటుంది. ఈ రకంగా కేవలం కిలో రెండు రూపాయల బియ్యం పథకం పేరుతోనే రు. 300 కోట్లు పైబడి ఖర్చు చేయవలసి ఉంటుంది. అలాంటప్పుడు మీకున్న వనరులు సరిపోతాయా అనేది అర్థం చేసుకోవాలి. అదనంగా మీరు చాలా క్రొత్త స్కీమ్స్ అగ్రికల్చర్ లేబర్‌కు

వృద్ధాప్యం వచ్చిన తరువాత పెన్షన్ ఇచ్చే స్కీము ప్రవేశపెట్టారు. ఇది చాలా మంచి పథకమే. కానీ ఈ రాష్ట్రంలో వృద్ధాప్యం వచ్చి ఇతర ఆధారం లేకుండా జీవిస్తున్నటువంటి అగ్రికల్చరల్ లేబర్స్ స్టాటిక్స్ మీరు సంపాదించారా? మీ దగ్గర స్టాటిస్టిక్స్ కరక్టుగా ఉంటే వారికి చెల్లించవలసిన డబ్బు ఎంతో మీరు అంచనావేసి ఉండాలి. అలాంటప్పుడు ఈ అగ్రికల్చర్ లేబర్ పెన్షన్ స్కీము కోసం అదనంగా మరో రు. 100 కోట్ల రూపాయలు ఖర్చు చేయవలసి ఉంటుంది. ఈ స్కీము పేరుతో మీరు అవసరం ఉన్న ప్రతి వ్యవసాయ కూలీకి అర్హతబట్టి పెన్షన్ స్కీము శాంక్షన్ చేసే బాధ్యత తీసుకోవలసి ఉంటుంది. ఈ నైతిక బాధ్యతను గుర్తించి ఈ స్కీమును జయప్రదం అయ్యేలా ఇంప్లిమెంటు చేయడానికి అదనంగా ఒక రు. 100 కోట్లు ఖర్చుచేయవలసి వస్తుంది. మీరు సోషల్ వెల్‌ఫేర్ మెజర్స్‌కు చాలా పెద్ద మొత్తం కేటాయించక తప్పడంలేదు. దీనినుంచీ ఖర్చుల భారం పెరిగిపోతోంది. పబ్లిక్ ఎక్స్చెకర్‌మీద పెద్ద బర్డెన్ పడుతోంది. ఈ రాష్ట్రంలో డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లమ్ చాలా తీవ్ర రూపం ధరించింది. ప్రజా ప్రతినిధులతో ఏర్పడిననాటినుంచీ ఈ రాష్ట్రంలో మంచినీటి సమస్య పరిష్కరించే ప్రయత్నం సాగుతూనే ఉంది. ఎన్ని కోట్లు ఖర్చుచేసినా ఈ సమస్య పరిష్కారం కావడంలేదు. ఈనాడు అనావృష్టితో బాధపడుతున్న ఈ రాష్ట్రంలో ప్రత్యేకంగా వర్తమాన సంవత్సరంలో చాలా భయంకర సమస్య ఏర్పడింది. నీటికొరత కారణంగా ప్రతి గ్రామంలో హాహాకారాలు వినిపిస్తున్నాయి. కానీ ఈ సమస్య పరిష్కరించే ప్రయత్నం ప్రభుత్వం నుంచి సిన్సియర్‌గా, సీరియస్‌గా జరగడంలేదని నా అభిప్రాయం. ఎన్నికల సందర్భంలో అధ్యక్షా, మేమేకాదు అధికారపక్షంలో ఉండే సభ్యులుకూడా గ్రామాలకు వెళ్ళినప్పుడు వారి దీనారావాలు మీరు విన్నారు. ఆ సంగతి మీకు తెలిసే ఉండాలి. ప్రతిచోట ఏ గ్రామానికి వెళ్ళినా మంచినీటికొరత ఏర్పడి ఉంది. గ్రామాల్లో ఎన్నో బోర్‌వెల్స్ త్రవ్వినా నీళ్ళు లేవంటున్నారు. బోర్స్ ఉంటే ఉప్పునీరు వచ్చిందంటున్నారు. కొన్ని బోర్స్ ఛేంజ్ చేయవలసిన పరిస్థితి ఉంది. ఒక పద్ధతి ప్రకారంగా ఈ సమస్య పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం పనిచేస్తోందని నేను అనుకోవడంలేదు. చాలా తీవ్రమయిన సమస్య. ఇప్పుడుకూడా మంచినీటిసమస్యను మనంతీర్చలేకపోతే వాస్తవంలోబాధ్యతలుచేపట్టికూడా, మనం విఫలం అనేఅభిప్రాయంప్రజలలోఏర్పడేపరిస్థితివచ్చింది. ప్రాబ్లమ్స్‌విలేజెస్‌లిస్ట్, సెంట్రల్‌ప్రభుత్వం వారుఆమోదించిన లిస్టు ఉన్నది. ఆరెండు లిస్టులలోకూడా యాక్చ్యువల్‌గా ప్రాబ్లమ్‌ఉన్న గ్రామాలు చేర్చబడినందున, ప్రాబ్లమ్‌లేని విలేజెస్ కూడా త్రాగునీటి కొరత ఏర్పడకుండా ఉండేందుకు ప్లాన్‌లో ప్రొవైడ్‌చేసిన రూరల్ వాటర్ సప్లయికి చేసిన డబ్బులు మనం వాడుకోలేకపోతున్నాం. ఈ పరిస్థితిని అర్థం చేసుకుని, లిస్ట్ వన్, లిస్ట్ టు లో లేని గ్రామాలలో కూడా రాష్ట్ర ప్రభుత్వంవారు ప్రత్యేకంగా నిధులు కేటాయించే ఆలోచన నేటికీ చేయడంలేదు. ఇంతకుముందు ఉన్న ప్రభుత్వంలో లిస్ట్ వన్, లిస్ట్ టు లో లేని గ్రామాలకు కూడా ప్రత్యేకంగా అప్పుడప్పుడూ కొన్ని స్కీమ్స్ తయారుచేసి హాట్ వెదర్ ఫండ్స్‌లాగా కరువు కాటకాలు వచ్చినప్పుడు పెట్టే ఖర్చు పేరుతో విడుదల అయ్యే

ఫండ్స్ యాక్చ్యువల్‌గా రికగ్నిషన్ పొందిన లిస్ట్ వన్, లిస్ట్ టు గ్రామాలకోసం డబ్బులు కేటాయించేవారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం ఆ పని చేస్తున్నట్లు లేదు. ఒకవేళ చేసినా సంతృప్తికరంగా నిధులు రావడంలేదు. మనం మంచినీటి సమస్య తీర్చడానికి చేపట్టిన కార్యక్రమాలు గ్రామాలలో సంతృప్తికరంగా ఇంప్లిమెంటు కావడంలేదు సంవత్సరాలు గడచిపోయినా ఆ పనులు కుంటుపడుతున్నాయి. దీనికి ఎవరు బాధ్యులు? ఆ గ్రామాలకు మనం వెళ్ళినప్పుడు ప్రజలనుంచీ ప్రశ్నల వర్షం కురిపిస్తుంటే మనం సమాధానం చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీని విషయం చాలా తీవ్రంగా ఆలోచించాలి. ఈ సంవత్సరం ఇంటర్నేషనల్ యూత్ ఇయర్‌గా గుర్తిస్తున్నారు. మొత్తం ప్రపంచ దేశాలలో త్రాగునీటి కొరత తీర్చడానికి ప్రభుత్వాలు స్వీకరించాయి. కనీసం ఈ సంవత్సరమయినా మీరు పట్టుదలతో మొత్తం గ్రామాలలో మంచినీటి అవసరాలకు సంబంధించిన ఇన్ఫర్మేషన్ సేకరించి ఆయా గ్రామాలకోసం మీరు ప్రభుత్వంనుంచీ కేటాయించవలసిన నిధులు విషయం సాంకేతికంగా ఒకసారి అంచనా వేసుకుని వెంటనే ఆ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయండి. ఇంజనీరింగు స్టాఫ్ తమ లెవెల్‌లో చేస్తున్నటువంటి లోపమో లేక ఆ పనులు చేపట్టి నిర్వహించడంలో ఆసక్తి కనపరచకుండా నిర్లక్ష్యం చేస్తున్న కంట్రాక్టర్లో తెలుసుకోవాలి. కంట్రాక్టర్ల లోపమో, డిపార్టుమెంటు లెవెల్లో జరుగుతున్న జాప్యమో తొలగించడానికి ఒక ఎఫెక్టివ్ మెషినరీని క్రియేట్ చేయవలసిందిగా నేను అధ్యక్షులు వారి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

9-00 a.m. దానికి ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి. దానిని పూర్తిచేసే ప్రయత్నం చేయండి. లేకపోతే మనం శాపగ్రస్థులుగానే వుండిపోవలసి వస్తుంది. అప్పుడు ప్రజలు మనలను శపిస్తారు. చివరకు క్షమించరన్న సంగతి కూడా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. నిర్ణీత కాలపరిమితిలో ఈ పనులు పూర్తి చేయడానికి ఆదేశాలు ఇవ్వవలసిందిగా. పట్టుదల, శ్రద్ధ తీసుకోవలసిందిగా మనవిచేస్తున్నాను. ప్లాన్ ఫండ్స్ అందుబాటులో లేకపోయినా మన రాష్ట్ర బడ్జెట్‌లో ఎక్కువ ఫండ్స్ కేటాయించడానికి తగిన చర్యలు తీసుకోవాలి. ఇరిగేషన్‌పై నేను ఇంతవరకు గవర్నరు అడ్రసు మీద మాట్లాడడం జరిగింది. ఈ ప్రభుత్వం ఎక్కడనూ జాప్యం చేయడానికి వీలు లేదు. ఎలాంటి నిర్లక్ష్యాన్ని ప్రజలు సహించరు. • మనం ఇంతవరకు చేపట్టిన మీడియం ఇరిగేషన్ పథకాలు, భారీ నీటి పారుదల ప్రాజెక్టులు ఆరవ ప్రణాళికాలో పూర్తి కావలసివున్నా, పూర్తిచేయలేక పోయాము. ఏడవ ప్రణాళికలో కూడా వాటిని పూర్తిచేసే ఆశలు కనబడడంలేదు. నీటి పారుదల ప్రాజెక్టు మీద ప్రతి సంవత్సరం మనం ఎస్టిమేట్స్‌లో రూపొందించిన అంచనాలు తల్లక్రిందులై రేట్లలో మార్పు వచ్చింది. ఎస్కలేషన్ పేరుతో ఎస్టిమేట్స్ కూడా రివైజ్ చేయవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. జూరాల ప్రాజెక్టుకు 76 కోట్ల రూపాయలు అంచనా వేసి వుంచే ఈ రోజు ఆ ప్రాజెక్టు క్రింద 100 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఎందుకు మనం నిర్ణయించుకున్న కాలపరిమితిలో ఆ పని

పూర్తి కాలేదు? ఈ ప్రాజెక్ట్ మీద ఖర్చుచేసే డబ్బు మనం సకాలంలో ఖర్చు చేయని కారణం చేత ఎస్టిమేట్స్ విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఒకవైపు ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయి ఫలితాలు ప్రజలకు అందజేయలేకపోతున్నాము రెండవ వైపు కాస్ట్ ఎస్కలేషన్ మూలంగా ద్రవ్యోల్బణ భారం విపరీతంగా పడుతున్నది. మనం ఖర్చు చేస్తున్న డబ్బు ఆ ప్రాజెక్టులో లాకప్ అయిపోతున్నది. చివరకు ఆర్థిక వ్యవస్థను తారు మారు చేసే పరిస్థితి వున్నది. రోజు, రోజుకు ధరల సూచికలో కూడా మార్పు వస్తున్నది ప్రతి రంగంలో ధరలు పెరిగి పోవడానికి ప్రాజెక్టులో మన పెట్టుబడులు లాకప్ అయి పోవడమే కారణమని అర్థం చేసుకోవాలి.

పరిమితమైన వనరులను దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టుల మీద కమిట్‌మెంట్స్ చేయడానికి కాని, క్రొత్త ప్రాజెక్టులమీద కమిట్‌మెంట్స్ చేస్తూ వున్న వనరులను సమకూర్చుకోలేక చివరకు ప్రతి రంగంలో పర్‌ఫామెన్స్ చాలా నిరుత్సాహకరంగా వున్నది. ఇది ఈ నాడు మనం ఫేస్ చేస్తున్న దుస్థితి. సంగూర్ ప్రాజెక్టు ఏ నాడో పూర్తి కావలసి వున్నది. ప్రతి సంవత్సరం జంట నగరాలలో మనం అనుభవిస్తున్న త్రాగు నీటి సమస్యను దూరం చేయడానికి ప్రభుత్వం ఆ నాడు సింగూర్ ప్రాజెక్టు తీవ్రతను గుర్తించి చేపట్టడం జరిగింది ఆ ప్రాజెక్టు పనులు ఇంకా మందకొడిగా సాగుతున్నాయి. ఆ సింగూర్ ప్రాజెక్టు మీద వెంటనే అటెన్షన్ ఇచ్చి డబ్బులు విరివిగా ఖర్చు చేసి ఆ స్కీమును పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను. మహబూబ్ నగర్‌లోని ప్రజలకు జూరాల ప్రాజెక్టు ప్రాణ ప్రదమైనది. ఆరవ ప్రణాళికలోనే పూర్తి చేయవలసివుండెను. కానీ ఏడవ ప్రణాళికలో కూడా పూర్తి అవుతుందనే నమ్మకంలేదు. ఈ సంవత్సరం యాన్యువల్ ప్లాన్‌లో అయినా పెద్ద మొత్తం కేటాయించి ఆ ప్రాజెక్టు మీద ఖర్చు పెట్టవలసిందిగా కోరుతున్నాను. రెండు వేల ఎ.డి.లో ఈ కృష్ణా జలాల గురించి కానీ, గోదావరీ జలాల గురించి కాని పునః పరిశీలన జరిపే అవకాశం కేంద్ర ప్రభుత్వానికి వున్నది ఈ పునః పరిశీలన జరిపే అవకాశం వచ్చినప్పుడు, ఒకవేళ మనం నీరు వాడక పోతే కూడా ప్రమాదం ఏర్పడవచ్చు. మనం ఈ కృష్ణా జలాలలో లభించిన నీరు సంపూర్ణంగా వినియోగించుకోడానికి తగిన ప్రయత్నంచేసి మనం చేపట్టిన పథకాలను వెంటనే ఫలప్రదమగునట్లు చేయాలి. ఇప్పుడు పోలవరం. ఇచ్చంపల్లి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా మనకు లభించిన నీటిని వాడుకోవలసిన అవసరం ఎంతయినా వున్నది. కేవలం పోలవరం ప్రాజెక్టు విషయంలో నేషనలైజ్డ్ ప్రాజెక్టుగా గుర్తించాలని పదే పదే పట్టుదల వహించి కేంద్ర ప్రభుత్వ బాధ్యతగా గుర్తించి మనం వదిలిపెడితే లాభంలేదు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం విదేశాల నుంచి అయినా అప్పులభించే అవకాశం వుంటే ప్రయత్నం చేసి గట్టి చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతయినా వున్నది. ఇచ్చంపల్లి ప్రాజెక్టు అంతర్జాతీయ ప్రాజెక్టు అయినప్పటికి మన ఇండస్ట్రీస్‌కు ఎంతయినా అవసరం.

కేంద్ర ప్రభుత్వం జోక్యం చేయదలచుకున్నా లేకపోతే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర గవర్న మెంట్ జోక్యం చేయదలచుకున్నా ఒక రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడానికి గల పరిస్థితులను సృష్టించే అవకాశం కూడా మనమే కలిగించాలి. రాష్ట్ర ప్రభుత్వం నిందించే ధోరణి అవలంభిస్తే మాత్రం అది మనలను గురించి మంచిపేరు సంపాదించుకో డానికి వీలుండదని మనవిచేస్తున్నాను. ఈ నాడు రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దిగజారి పోతూ వుండే ముఖ్యమంత్రిగారికి ధైర్యం ఎలా వుంటుందో నాకు అర్థం కావడంలేదు. పూర్తి ఆత్మ విశ్వాసం కోల్పోయిన పరిస్థితి మనం అనుభవిస్తున్నాం. ముఖ్యమంత్రిగారు తమ గృహ సంబంధమైన ఆర్థిక సంబంధమైన వ్యవహారాలను నిర్వహించడంలో చాలా సమర్థులన్న పేరు మొదటి నుంచి వున్నది తమ ఆస్తిని భద్రపరచడంలోనూ, లేకపోతే తమ సంపదను సక్రమంగా వినియోగించడంలో చూపిన నైపుణ్యాన్ని ప్రజల ఆర్థిక సంబంధమైన వ్యవహారాలలో చూపలేకపోతున్నారు. అదే నాకు చాల బాధగా వున్నది. వారు ఇవి చాలా జాగ్రత్తగా పరిశీలించాలి.

బియ్యాన్ని పంచిపెడితే ఓట్లు వస్తాయనే దృష్టి మంచిది కాదు. సంక్షేమ కార్య క్రమాల పేరుతో మనం పబ్లిక్ ఎక్స్‌పెండిచేరర్‌ను లూటీ చేసే పరిస్థితి తిరిగి రాకూడదని బాధ పడే వారిలో నేను ఒకరిని. పవర్ ప్రాజెక్టుల మీద చాలా ఖర్చు చేస్తున్నాము. ఇదిచాలా ప్రధానమైన సెక్టర్. ఈనాడు పవర్ కంజూమర్స్‌లో రైతులు ప్రధాన పాత్ర వహిస్తు న్నారు. గ్రామీణ ప్రాంతాలలో సేద్యపునీటి బావుల విద్యుత్ సరఫరా పరప్రసాదంలో భావించబడుతున్నది. ప్రతి గ్రామంలోను కొల్లలుగా వున్న సమస్యలను డిపార్ట్‌మెంట్ వారు పరిష్కరించలేకపోతున్నారు. మీరు ప్రతి జిల్లాకు, తాలూకాకు వెళ్ళినప్పుడు ప్రత్యేకించి విద్యుత్ వినియోగం గురించి ప్రత్యేక మీటింగ్స్ పెట్టి పవర్ కంజమ్షన్ గురించి రెవ్యూ చేయండి. పవర్ డిస్ట్రిబ్యూషన్ గురించి రెవ్యూ చేయండి. సమస్య తీవ్రతమీకు అర్థం అవుతుంది ఈనాడు రైతు తన బావికి కరెంట్ మోటర్ తెచ్చి వేసు కోవాలంటే ఎంతో నరక యాతన పడవలసి వస్తున్నది. ప్రజా ప్రతినిధులుగా మేము ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దగ్గిరికి వెళ్ళి రైతుల సమస్యలను ప్రస్తావిస్తే, మేము నిస్సహాయులము, మోటర్ సప్లయ్ లేదని చెబుతున్నారు. అలాంటప్పుడు ఎస్టిమేట్స్ ఎందుకు శాంక్షన్ చేస్తున్నట్లు? ఈ ఎస్టిమేట్సు ఒక దశాబ్దంగా మూలన పడి వున్నాయి. శాంక్షన్ వచ్చాక రైతుకు పోల్స్, ఆదనపు ట్రాన్స్‌ఫార్మర్సు సప్లయ్ చేయవలసిందే. పంప్ సెట్లను శక్తివంతం చేయించాలి, అప్పుడే రైతుకు సంతృప్తి కలుగుతుంది. మన క్రెడిబిలిటీ పెరుగుతుంది. ఈ విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో మనం దారుణ పరిస్థితిని అనుభవిస్తున్నాము. 225 కె. వి. ట్రాన్స్‌ఫార్మర్స్ వినియోగం విషయంలో తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగిన సంగతి పోయిన అసెంబ్లి సమావేశాలలో మీ దృష్టికి

తీసుకురావడం జరిగింది. మీరు ట్రాన్స్ ఫార్మర్స్ శక్తివంతం చేస్తామని, పంపిణీ విధానం మెరుగు పరుస్తామని అసెంబ్లీ ఫ్లోర్లో హామి యివ్వడం జరిగింది. ఆ రంగంలో ప్రగతి మాకు కనబడడం లేదు. దీని గురించి మీరు ప్రత్యేక శ్రద్ధ వహించవలసినదిగా కోరుతున్నాను. ట్రాన్స్‌పోర్ట్ రంగాన్ని తీసుకుంటే రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ద్వారా నిర్మిస్తున్న బస్‌లలో నాణ్యత దెబ్బతింటున్నది. అవి సరిగా రన్ కావడం లేదు. ప్రజలనుండి విపరీతంగా కంప్లయింట్స్ వస్తున్నాయి. డబ్బు ఖర్చు చేసిన దానికి తగిన ఫలితం మనం పొందగలగాలి. ప్రజలనుండి కంప్లయింట్స్ రాకుండా చూడాలి. నేను ఒక చిన్న సంఘటన చెబుతాను - బస్‌లో వున్న రద్దీ వలన బస్ కండక్టర్ కూడా ఫుట్ బోర్డ్ మీద ప్రయాణం చేసి, బస్ బోల్తాపడడం వలన చని పోవడం జరిగింది. బస్ ఫ్లీట్ ఆఫ్ సర్వీస్ ఎందుకని పెంచడంలేదు? ఫ్రీక్వెన్సీ ఎందుకు పెంచడంలేదు? ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసినదిగా అధ్యక్షులవారి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. యాన్యువల్ ప్లాన్ గురించి చెబుతూ సెక్టర్‌వైజ్ ఎలొకేషన్ గత సంవత్సరంలోలాగానే వచ్చే 1985-86 లో కూడా కంటిన్యూ అవుతుందని చెప్పారు. అదే స్థాయిలో మనం ఖర్చు చేస్తే ఏడవ ప్రణాళికలో 7,500 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని అంచనా వుంటే మొదటి యాన్యువల్ ప్లాన్ లోనే దానికి రెట్టింపు ఖర్చు చేసే అవకాశాలు మనకు లేకపోతే మనం ఈ ప్లాన్ స్కీమ్సు అమలు చేయడంలో ఎంతవరకు కృతకృత్యులము అవుతామో, మీరే ఆలోచించండి. ఈనాడు అప్రాప్రియేషన్ బిల్ పేరుతో సప్లిమెంటరీ గ్రాంట్స్ మంజూరు చేసుకొని ఆ డబ్బంతా మీ యిష్టం వచ్చినట్లు ఖర్చు చేయడానికి మీకు అవకాశం లభించింది. రాష్ట్రంలో స్టేబుల్ గవర్నమెంట్ ఏర్పడింది కనుక బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. డబ్బు జాగ్రత్తగా ఖర్చు చేయాలి. వెళ్ళిన చోటల్లా యిష్టం వచ్చినట్లు వాగ్దానాలు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో కంట్రిబ్యూషన్ లేకుండానే కాలేజీలను శాంక్షన్ చేయడం, కొన్ని ప్రాంతాలలో - ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో — కార్పస్ ఎమవుంట్ డిమాండ్ చేస్తున్నారు. విద్యావిషయికంగా ప్రతి తెలంగాణా జిల్లా వెనుకబడి వుందనే సంగతి మీకూ తెలుసు. ఎడ్యుకేషన్ విషయంలో లాప్ సైడెడ్‌గా డెవలప్ మెంట్ జరుగుతున్నది. కొన్ని తాలూకా హెడ్ క్వార్టర్సులో కూడా డిగ్రీ కాలేజీలు లేని విషయం ప్రజలకు తెలుసు. ప్రభుత్వం యినిషియేటివ్ తీసుకొని ఎక్కడయితే లాప్‌సైడెడ్ డెవలప్‌మెంట్ కనబడుతుందో ఆ ప్రాంతాలకు కార్పస్ ఎమవుంట్‌తో సంబంధం లేకుండా కాలేజెస్‌ను శాంక్షన్ చేసి ఈ విషయంలో వున్న అసమానతలను తొలగించవలసినదిగా కోరుతూ, శెలవు తీసుకుంటున్నాను.

## ANNOUNCEMENT

1. re : Resignation and nomination of Membership of Amenities Committee -

*-*

Mr. Speaker :- I am to announce to the House that Sri Boina Rajaiah has resigned for the Membership of the Amenities Committee. Inominate Sri Bojapally Rajaiah of Ghanapur Constituency to be the Member, in the vacancy caused due to resignation of Sri Boina Rajaiah.

2. re :- Fixation of Time for receipt of amendments -

... ... ...

Mr. Speaker :- I am to announce to the House that amendments to the Andhra Pradesh Abolition of Part-time Village Officers Bill, 1985, will be received upto 5-00 P.m., to-day.

## GOVERNMENT BILL

### Andhra Pradesh Appropriation Bill, 1985 — (Contd.)

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :- అధ్యక్షా. దాదాపు రూ. 2,200 కోట్ల రూపాయలకు మించిన తాత్కాలిక బడ్జెట్‌ను ఆమోదించి దాన్ని వినియోగించుకొనడానికి అనుమతి కావాలని కోరుతూ గౌరవ ఆర్థిక మంత్రిగారు బిల్లును ప్రవేశపెట్టారు. సాధారణంగా చర్చ తరువాత ఈ రోజు బిల్లు ఆమోదించబడుతుంది. అందుకు సందేహం లేదు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం యొక్క కార్య విధానం గురించి ఆ ప్రభుత్వంపైన కొత్తగా వచ్చిన బరువు బాధ్యతలను గురించి, ఏ ఆశలతో ఆశయాలతో, దృక్పథాలతో ఆరు కోట్ల ఆంధ్రులు ఈ నూతన ప్రభుత్వం వైపు చూస్తున్నారో, దాని గురించి ఇంతకు మునుపు గవర్నర్‌గారి ప్రసంగానికి చర్చ సందర్భంలో మనవి చేశాను, కొన్ని నిర్మాణాత్మక కార్యక్రమాల వైపు రాష్ట్ర ప్రభుత్వ దృష్టిని మరల్చడానికి కృషి చేస్తున్నాను. అధ్యక్షా, మీకూ తెలుసు, యిప్పటికి మన రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగములలోను అనేక నియమ నిబంధనలకు లోను అవుతూ, కట్టుబాట్లకు లోనవుతూ, వాటిని అధిగమించే శక్తిలేక అనేక ప్రజాహిత కార్యక్రమాలలో, సంక్షేమ కార్యక్రమాలలో, త్వరితగతిని ముందుకు పోలేక అనేక ఆటంకాలు కలుగుతూ వుండడంవల్ల మన అభివృద్ధి కార్యక్రమాలు చాలా మందకొడిగా సాగుతూ వుండడం జరుగుతోంది.

డబ్బు ఖర్చు అయినప్పటికీ ఫలితము లేదు. సకాలములో రాక, వచ్చినా ఆ ప్రభావము ప్రజలమీద పడడం లేదు. సామ్రాజ్యవాదుల కాలములోనో, నిజామ్ ప్రభుత్వ కాలములోను పెట్టుకొన్న నియమ నిబంధనల ఆటంకముల వల్ల ప్రగతి మార్గములో వున్న ప్రజలకు ఫలితాలు చేరడంలేదు. కొన్ని యిబ్బందుల వల్ల నియమ నిబంధనలు ఏర్పాటు చేసుకొనవలసి వచ్చింది. పైనుంచి క్రింది వరకు కార్యనిర్వహణకు రూల్సును సడలించడానికి సాధ్యమవుతుందో పరిశీలన చేసి నిర్ణయాలు చేయడానికి ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడానికి పూనుకోవాలని అప్పుడే ఈ కార్యక్రమము యొక్క ప్రయోజనం సిద్ధిస్తుందని మనవిచేస్తున్నాను. భూసంస్కరణలు గురించి చర్వితచరణంగా చెప్పదలచుకొనలేదు. గవర్నరు ప్రసంగముపైన ముఖ్యమంత్రిగారు సమాధానమిస్తూ చాల యుక్తి పరముగా సాధ్యమైనంత త్వరలో సాధ్యమైనంత ప్రయత్నం చేసి అమలు చేస్తాము అని అన్నారు నా సూటి ప్రశ్న ఒక్కటే. భూ సంస్కరణల చట్టముపైన సుప్రీమ్‌కోర్టు యిచ్చిన తీర్పును దృష్టిలో పెట్టుకొని సవరణను తీసుకువచ్చి, శాసనసభలో ఆమోదింపచేసి అమలుచేసి ఎక్కువ కంటె ఎక్కువ సంఖ్యలో భూమిని సంపాదించి భూములు లేని నిరుపేదలకు భూమినిచ్చి నిరుద్యోగసమస్యా పరిష్కారాన్ని సాధనంగా పనిచేస్తారనుకొంటే మౌనముద్ర వహించి దాటవేసే పరిస్థితిగా కన్పిస్తున్నది. ఆర్థిక మంత్రిగారు దీనిని దృష్టిలో పెట్టుకొని అయినా సవరణ బిల్లును అసెంబ్లీలో పెట్టడం అవసరమని మనవిచేస్తున్నాను. దీనిపైన గతములో నేను ఒక ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టాను. ప్రభుత్వం అంగీకరించింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 2 సంవత్సరాల కాలములో కాబినెట్‌లో చర్చకు రావడం, సవరణ చట్టాన్ని ఆమోదించాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాని ఏమి అయినది? ఆ సవరణ బిల్లు ఎందుకు యిక్కడకు రాదు? గ్రామాధికారుల బిల్లును తీసుకువచ్చారు. భూసంస్కరణ సవరణ బిల్లు సిద్ధముగా వుంది. ఎందుకు తీసుకురావడంలేదు? ఏమైనా రాజకీయ కారణాలున్నాయా? పరిపాలనా సంబంధమైనకారణాలున్నాయా? ప్రజాహితమైన, విప్లవాత్మకమైన బిల్లును తీసుకురావడానికి ధైర్యముతో ముందుకు రావాలి. దేవాదాయ, ధర్మాదాయ భూముల సమస్య. అనేక సందర్భాలలో పెద్ద పోరాటాలు సాగించి ముఖ్యమంత్రిగారికి మెమోరాండములు సమర్పించడం జరిగింది. ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటుచేసి దేవాదాయ, ధర్మాదాయ భూముల సంబంధించి అవసరమైన సవరణను తీసుకువస్తామని, చల్లా కొండయ్యగారి అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ భూముల సమస్యను ఆ కమిటీకి అప్పగించారు. ఇది కొన్ని లక్షల కుటుంబాలకు సంబంధించిన సమస్య. భూస్వాములుగా వున్నవారు దేవాదాయ భూములను అనుభవిస్తూ వుంటే వారికివ్వాలని చెప్పడంలేదు. 5 ఎకరాల మాగాణీ, 10 ఎకరాల మెట్ట సొంత కమతాలను కలుపుకొన్నప్పటికీ వున్న కౌలు రైతులను ఆ భూముల నుంచి తొలగించకుండా వుండే ఏర్పాటు చేయాలి. భూములను ఆక్షన్ వేసి

వచ్చిన డబ్బులో దేవాలయాలను బాగుచేస్తామనేది ఈ సాంఘిక పరిస్థితులలో అశాస్త్రీయమైనది. భూసంస్కరణలు అంటే దున్నేవారికే భూమి భూస్వాములనుంచి కౌలు రైతులకు యివ్వాలని కోరాము. కాని ఇంతవరకు దేవాదాయ, భూములను సంబంధించి స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం విచారకరము. ఇప్పుడైనా ఈ కమీషన్ పర్వ్యూ నుంచి తీసివేసి ఉన్నతాధికారులతో కూడిన కమిటీని ఏర్పాటుచేసి ఆలోచించవలసి వుంటుంది. ఆ కమిటీవారు పరిశీలించి పరిష్కారము చెప్పడానికి అవకాశం వుంటుంది. రాజకీయ దృక్పధము వుంటే సమస్యా పరిష్కారమవుతుంది ఎట్టి సంకోచము, అనుమానము వుంటే సమస్యను పరిష్కరించలేరు. నిర్ణయాలు చేయలేరు. 30 సంవత్సరాల నుంచి చూస్తున్నాము. స్పష్టమైన విధాన నిర్ణయాలు తీసుకోవాలి. రైతుల విషయం. గిట్టుబాటు ధరలు లేక రైతులు అవస్థ పడుతున్నారు గిట్టుబాటు ధర యిచ్చే అధికారం రాష్ట్రానికి లేదని ముఖ్యమంత్రిగారంటున్నారు. నిజమే. అగ్రికల్చరల్ ప్రైసెస్ - కమీషన్‌లో రాష్ట్రాల ప్రతినిధులు, రైతు ప్రతినిధులు వుండాలని, గిట్టుబాటు ధరలు కావాలని పోరాడుదాము. దానివల్ల రాష్ట్రములో ప్రత్యేకమైన వ్యవసాయ ధరల కమీషన్ ఏర్పాటును వాయిదా వేయడం మంచిదికాదు. మనము ఎందుకు వేసుకోకూడదు? రాజ్యాంగ రీత్యా నిషేధము వుందని నివారించారా? రాష్ట్రము లెవెల్‌లో మనం కమీషన్‌ని వేసుకోవచ్చు. పరిశీలన చేయవచ్చు. 10 పంటల విషయంలో గిట్టుబాటు ధరలు అని నిర్ణయాలు చేసుకొని కేంద్రంమీద వత్తిడి తీసుకువద్దాము. వారు ఆ నిర్ణయానికి భిన్నముగా వుంటే ఆందోళన చేద్దాము. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌ద్వారా కాని, ఇతర కార్పొరేషన్స్‌ని ఏర్పాటుచేసి దానిద్వారా కాని రైతుల నుంచి కొనుగోలు చేసి ధర పడిపోకుండా అదుపులో పెట్టి రైతును ఆదుకోవడానికి నిర్దుష్టమైన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. సహకార పరపతి సమస్య ముఖ్యమైనది. సహకారశాఖా మంత్రిగారు ఆలోచించాలి. ఒకసారి రిజర్వ్ బ్యాంక్ వారు, వరల్డ్ బ్యాంక్ వారు పరిశీలన చేశారు. సన్నకారు, చిన్నకారు రైతుల దీర్ఘ కాలిక ఋణాలు కాని, స్వల్పకాలిక ఋణాలు కాని ఋణభారము పెరుగుతున్నది అని దురదృష్టకరమైన నిర్ణయానికి వచ్చారు. రైతులయొక్క ఇండెటెడ్‌నెస్‌ని పెంచుతున్నదే తప్ప తగ్గించడంలేదు. దానిని రివాల్యుయేట్‌చేసి అవసరమైన నిబంధనలు సవరించి రైతుల ఆర్థికస్వాతంత్ర్యాన్ని, రైతు తన కాళ్ళమీద తాను నిలిచేదానికి సహకార పరపతి సౌకర్యాన్ని అందించేదానికి వున్న నిబంధనలు మార్చడానికి ఏమి యిబ్బంది వుంది? ప్రభుత్వానికి బలము వుంది కాబట్టి మార్చాలి. ధైర్యముతో చేయాలి. మన రాష్ట్రములో తరచుగా కరువు కాటకాలు, అనావృష్టి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రతి 2 సంవత్సరాలకు అతివృష్టి లేక అనావృష్టి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రైతులు తట్టుకోలేకపోతున్నారు. డెల్టా ప్రాంతాలు వేరు. డ్రై ఏరియాస్ వేరు. రాయలసీమలో, తెలంగాణాలో డ్రై ఏరియాలు వున్నాయి. ఇక్కడ రైతులు ప్రకృతి

వై పరీత్యాలకు గురయి 2,3 సంవత్సరాల వరకు కోలుకోలేని పరిస్థితులలో రైతులు పడిపోతున్నారు. వారికి సంబంధించిన సహకార పరపతి నిబంధనలు అవసరం. ప్రకృతి వై పరీత్యాలు అనావృష్టి లేక అతివృష్టి లేక పురుగు పట్టి పంట నాశనమైనట్లు రిపోర్టు వస్తే మొత్తము సహకార పరపతి ఋణాలమీద వడ్డీని రైటు ఆఫ్ చేయాలనే నిర్ణయం ప్రభుత్వం చేయాలి. వరుసగా రెండవ సంవత్సరం కూడా ప్రకృతి వై పరీత్యాల వల్ల పంట దెబ్బ తింటే అంతకుముందు సంవత్సరం యిచ్చిన ప్రిన్సిపల్ అమౌంటును రైట్ ఆఫ్ చేయక తప్పదు. రద్దు చేసి తీరాలని నార్డ్ బ్యాంక్, రిజర్వ్ బ్యాంక్ వాల్యుయేషన్‌లో వచ్చింది. ఏదో విధంగా డెట్ రిలీఫ్ సిద్ధాంతాన్ని అమలుచేయక తప్పదు. అని అంగీకరించారు. ఒక సంవత్సరం పంట పోతే వడ్డీ మాఫీ చేయాలి వరుసగా రెండవ సంవత్సరం పంట పోతే వడ్డీతోబాటు మొదటి సంవత్సరపు ప్రిన్సిపల్ అమౌంటును రద్దు చేయాలనే నిబంధన చేస్తే రైతులకు ప్రోత్సాహము కల్గిస్తుంది.

గవర్నమెంటుపై, కోపరేటివ్ మూమెంట్‌పై విశ్వాసం పోస్తుంది. మాకు 500 కోట్ల రూపాయలు రావలసివున్నాయని బ్రహ్మాండంగా కాగితాల మీద వ్రాసుకుంటున్నారు తప్ప అది ప్రభుత్వానికి రావడం లేదు. షార్ట్ టరమ్ లోన్స్‌ను ఎమ్.టి. పోగా కన్వర్టు చేస్తున్నారు. అందువల్ల భవిష్యత్తులో రైతులు ఇవ్వవలసిన బరువు పెరుగుతున్నది తప్ప వాటికి తిరిగి ఇవ్వడం సాధ్యం కావడం లేదు. వారికి గిట్టుబాటు ధరలు లేవు. స్వయం సాయం చేసుకోటానికి శక్తి పెరగడం లేదు. అప్పుల భారం పెరుగుతున్నది. ఇక విద్యుచ్ఛక్తి విషయం వస్తే ఎలక్ట్రిసిటీబోర్డు స్పెషల్ గ్యారెంటి అని చెప్పింది. సన్నకారు రైతులకు లాభం కలుగుతుందని, కొన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి కావాలని ఎక్కువ బావులకు ఎక్కువ హార్స్‌పవర్ తీసుకొంటామని, ఎక్కువ డబ్బు చెల్లిస్తామని ఒప్పందం చేసుకున్నారు. ఆ ఒప్పందం ప్రకారం ఫ్లాట్‌రేట్ సిస్టమ్ వున్నప్పటికీ, సంవత్సరానికి హార్స్‌పవర్‌కు 50 రూపాయలకు మించి తీసుకోకూడదన్న నిబంధన వున్నప్పటికీ సన్నకారు, చిన్నకారు రైతులను మీరు స్పెషల్ గ్యారెంటి ఇచ్చారు కాబట్టి మీనుండి 150 రూపాయలు తీసుకొంటామని ఎలక్ట్రిసిటీబోర్డు వారి నుండి 150 రూపాయలు తీసుకుంటున్నారు. ఇవ్వకపోతే డిస్‌కనెక్ట్ చేస్తున్నారు. స్పెషల్ గ్యారెంటి వున్న గ్రామాలలో కూడా అక్కడి రైతాంగానికి కూడా ఫ్లాట్‌రేట్ 50 రూపాయలు వర్తింపచేయాలి తప్ప స్పెషల్ గ్యారెంటి వుంది కనుక అదనపు భారం వేస్తామంటే వారు కట్టలేకుండా వున్నారు. కనుక దానిని సవరించి వారి నుండి కూడా ఫ్లాట్‌రేట్ వసూలు చేయాలని మనవి చేస్తున్నాను. 9-30 a.m

ఇక, విద్యావిషయానికి వస్తే 7 వ తరగతి తరువాత 8 వ తరగతి, 9 వ తరగతి 10 వ తరగతిని ఏర్పాటు చేసుకోవాలంటే వెనుకబడిన ప్రాంతాలలో, రాయలసీమ తెలం

గాణాలలోని డ్రై ఏరియాలలో ప్రతి తరగతికి 12500 రూపాయలు కంట్రిబ్యూషన్ కట్టాలనే కఠినమైన నిబంధన వుంది. వెనుకబడిన ప్రాంతాలవారు, డ్రై ఏరియాల లోని వారు ఆ కంట్రిబ్యూషన్ కట్టలేకుండా వున్నారు. పంచాయితీల వద్ద డబ్బు లేదు కనుక ఆ నిబంధనను కూడ తొలగించాలని, ఆ విధంగా సవరణ చేయాలని కోరు తున్నాను.

ఇక, మంచినీటి సమస్య వచ్చినప్పుడు ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీముకు 2 లక్షలు మంజూరు చేసినప్పుడు దానిలో రాష్ట్ర ప్రభుత్వం కొంత కంట్రిబ్యూషన్ అడుగుతున్నది పది పర్సెంటు అడుగుతున్నది. లక్షరూపాయలు కట్టకపోవడం వల్ల పది లక్షల స్కీము అసలు కావడం లేదు. మంచినీటి సరఫరా విషయంలో డ్రై ఏరి యాలలో, వెనుకబడిన ప్రాంతాలలో విధిగా కంట్రిబ్యూషన్ ఇవ్వాలనే నిబంధనను తొల గించి ప్రయారిటి ఫిక్స్‌చేసి ఇవ్వాలని, ఒకవేళ కేంద్రప్రభుత్వ నిబంధన అలా వున్నప్ప టికీ దానిని రాష్ట్రప్రభుత్వం భరించివేయాలి కానిబలహీనవర్గాలను,వెనుకబడినవర్గాలను డ్రై ప్రాంతాలవారిని ఈనిబంధన నుండి మినహాయించాలని, ఆ విధమైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. తెలంగాణాలో కరీంనగర్ జిల్లా, వరంగల్‌జిల్లా, నల్గొండ జిల్లాలకు, శ్రీరామపాదసాగర్ ప్రాజెక్టు వల్ల ప్రయోజనం కలుగుతుంది. డబ్బు లేకపోవడం వల్ల రెండవ దశ ప్రారంభం కాలేదు. కరీంనగర్ జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల, గంగా ధర, హుస్నాబాద్, భీమదేవరపల్లి తాలూకాలు, వరంగల్లు జిల్లాలో ఘనపూర్, నల్గొండ జిల్లాలో జనగాం తాలూకా ఇలా 8, 9 తాలూకాలు తరుచు కరువుకు గురి అవుతూ వుంటాయి. ప్రతి రెండు సంవత్సరాలకు అనావృష్టి ఏర్పడుతుంది నేను దాని గురించి ఆరు సంవత్సరాల క్రితం ప్రభుత్వానికి చెబితే శ్రీరామపాదసాగర్ నుండి ఎత్తిపోతల పథకం పెట్టి నీరు సరఫరా చేస్తామని అప్పుడు సర్వే చేయించారు. తరువాత ఎత్తి పోతల పథకం కాకుండా శ్రీరామపాదసాగర్‌కు ఎగువన ఒక కాలువ తవ్వితే రామపాద సాగర్‌కు వచ్చే వరద నీటిని ఆ కాలువ ద్వారా పంపితే 8, 10 తాలూకాలకు ఉపయోగ పడుతుందని, చెరువులు, కుంటలు నింపుకోటానికి అవకాశం వుంటుందని, మంచినీటి కొరత వుండదని, బావులలో నీరు వుంటే లిఫ్ట్ ఇరిగేషన్‌ద్వారా పంపింగ్‌ద్వారా వ్యవసాయం చేసుకో వచ్చుననిరిప్రజెంటేషన్ ఇస్తే దానికి సర్వే జరపటానికి అనుమతి ఇచ్చారు. శ్రీమతి ఇందిరా గాంధిగారు ఎన్నికల సందర్భంలో జనగాం వచ్చినప్పుడు కూడ ఆ స్కీమును తయారు చేసి మాకు పంపించండి, మేము అనుమతి ఇస్తాము, ఎంత డబ్బు కావాలంటే అంత శాంక్షన్ చేస్తాము అని ఆమె చెప్పారు. అది కూడా రికార్డు చేయించి ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడం జరిగింది. మన ప్రభుత్వం వెంటనే సర్వే చేయించి డబ్బును సాధించి మెట్ట ప్రాంతాలలో శాశ్వత కరువు నివారణ పథకాలను, శ్రీరామపాదసాగర్ ఫ్లడ్ కెనాల్‌ను సాధించటానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ హెచ్. నర్సేగౌడ్ (మడకసిర) :- అధ్యక్షా, చాలామంది మిత్రులు మన రాష్ట్రం ఎక్కువగా రిజర్వ్‌బ్యాంకు నుండి ఓవర్‌డ్రాఫ్ట్ తీసుకోవడం జరిగిందని చెప్పడం జరిగింది. దీనికి సంబంధించి కేంద్ర ఆర్థికమంత్రిగారు ఒక స్టేటుమెంటు ఇవ్వడం జరిగింది. వారిచ్చిన స్టేటుమెంటు ప్రకారం ఆంధ్రప్రదేశ్ తీసుకున్న ఓవర్‌డ్రాఫ్ట్ రు. 177 కోట్లు అయితే బీహారు 221 కోట్లు. యు.పి. 311 కోట్లు, కర్నాటక 177 కోట్లు తీసుకున్నట్లు తెలిసింది. ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు ఇంత పెద్ద రాష్ట్ర మయిన ఆంధ్రప్రదేశ్ 177 కోట్లు ఓవర్‌డ్రాఫ్ట్ తీసుకోవడం అంటే అది అంత పెద్ద సమస్య కాదని మనవి చేస్తున్నాను.

అదే విధంగా మన మిత్రులు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ అంతా లోటు బడ్జెట్ అని చెప్పడం చూస్తున్నాము, వింటున్నాము. అయితే మన సెంట్రల్ గవర్నమెంటు ఓవర్ డ్రాఫ్టు చూస్తే వందల కోట్లు వుంది. అటువంటి లోటు బడ్జెటును ఏ విధంగా సరిదిద్దగలరనేది ఆలోచించాలి. అయిదుగురు ముఖ్యమంత్రులు కోటానుకోట్ల రూపాయల ఓవర్ డ్రాఫ్టు తీసి తెలుగుదేశము ప్రభుత్వానికి రాష్ట్రాన్ని అప్పగించారు. అటువంటి సమయములో తెలుగుదేశము ప్రభుత్వము కొన్ని నెలల్లో మొత్తం ఓవర్ డ్రాఫ్టును చెల్లించడం జరిగింది. అటువంటి తరుణంలో యీ రు. 177 కోట్ల ఓవర్ డ్రాఫ్టు వుందంటే పెద్ద సమస్య కాదు. వనరులు వున్నవి. పన్నులు వసూలు చేసేవి వున్నవి. అందరికి తెలుసు. మూడు నాలుగు ఏండ్ల నుండి ప్రభుత్వ యంత్రాంగం మొత్తం కూడ పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలలో సతమతమై స్తంభించిపోయింది. దానిని బాగు చేస్తే వచ్చే రెవిన్యూ కలక్షన్సు, కమర్షియల్‌టాక్సెస్ కలక్షన్సు, యితర పన్నులు సమకూరిస్తే యీ రు. 177 కోట్లు పెద్ద సమస్య కాదని మనవిచేస్తున్నాను. ఇకపోతే ఇష్టం వచ్చినట్లు డబ్బు ఖర్చు పెడుతున్నారు తెలుగుదేశము ప్రభుత్వం అని మిత్రులు చెప్పడం జరిగింది. నాదొక మనవి. సంక్షేమ కార్యక్రమాలకు ఏ ప్రభుత్వం అయితే కంకణం కట్టుకుందో దానికి తప్పకుండా కొంత ఖర్చు ఎక్కువ కనబడుతుంది. ఇది వరకు ఎన్నో కార్య క్రమాలు చేపట్టడం జరిగింది. దానిలో 50 పర్సెంటు సంక్షేమ కార్యక్రమాలకు కేటా యించడం జరిగిందని అందరికి తెలుసు. అటువంటి సంక్షేమ కార్యక్రమాలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అని నేను ప్రశ్నిస్తున్నాను. ఊరకే డామ్‌లు కట్టటం కాదు, రోడ్స్ వేయడం కాదు, ప్రతి మానవుడకి తినడానికి తిండి, వుండడానికి గూడు, కట్టడానికి గుడ్డ కావలసిందే. అటువంటి సదుపాయాలను కల్పించకుంటా ప్రభుత్వం ఎందుకు అని సూటిగా ప్రశ్నిస్తున్నారు. అటువంటి తరుణములో 40 పర్సెంటు గాకుండా 50 పర్సెంటు వనరుల సంక్షేమ కార్యక్రమాలకు కేటాయిస్తే అది ప్రభుత్వం అనిపించుకుంటుందని సవినయంగా మనవి చేస్తున్నాను.

ఇకపోతే రాయలసీమ జిల్లాలు వున్నవి, అక్కడ పరిస్థితి ఏ విధంగా వుందో ఎక్కువ మిత్రులకు తెలుసు. ఎన్నో వేలకు వేల మంది వూర్లు వదిలి కర్నాటక రాష్ట్రానికి పోతున్నారు. ఎందుకంటే రెండు సంవత్సరాల నుండి వర్షం పడకుండా పంటలు లేకుండా చేసేదానికి పనులు లేకుండా వున్నందున ఎంతో మంది కర్నాటక రాష్ట్రానికి వలస పోతున్నారు.

( మిస్టరు డిప్యూటీ స్పీకర్ యిన్ ది చైర్ )

అటువంటితరుణంలోరాయలసీమ జిల్లాల్లోని ఏపల్లెకుపోయినా ఏ పట్టణానికిపోయినా త్రాగు నీటి సమస్య సమస్యగానే వుంది. తెలుగుదేశము ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ నీటి పథకాలలో 80 పర్సెంటు సక్సెస్ అయింది. అయితే ఏమి జరిగిందంటే రాయల సీమ జిల్లాలో వాటరు టేబుల్ ప్రతి సంవత్సరం కొన్ని అడుగుల లోతుకు వెళ్ళిపోతు న్నది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పుడు 500 బోర్స్ వేయడం జరిగింది. తరువాత 250కి సవరించడం జరిగింది. 60, 70 అడుగుల లోతున వేసిన బోర్లు అప్పుడే ఎండి పోవడం జరిగింది. 80 పర్సెంటు బోర్స్ ఎండిపోవడముతో త్రాగునీరు సమస్య, సమస్య గానే మిగిలిపోయింది. సక్సెస్‌గాకుండా మిగిలిపోయింది. అటువంటి తరుణములో ప్రభు త్వము వారు ఒక చిన్న సవరణ చేసి రాయలసీమ జిల్లాలలో గాని అప్‌ల్యాండ్స్‌లో వున్న ప్రదేశాల్లోగాని వెనుకబడిన ప్రదేశాల్లో గాని 157 అడుగుల లోతున ప్రతి బోర్ వచ్చేట్లు చేస్తే రాబోయే సంవత్సరాలలో బాగుంటుందని సూచిస్తున్నాను.

అనంతపురం జిల్లాలోని 8తాలూకాల్లో చిత్తూరు జిల్లాలోని 9తాలూకాల్లో ఎటువంటి వర్షం వచ్చినా కూడ రైతులకు యిబ్బంది మిగిలి వుంటుంది. ఈ సందర్భములో మనవి చేసేదేమంటే, శివరామకృష్ణయ్యగారు ఒక ప్లాను తయారు చేసినట్లు తెలుస్తున్నది. ఆ ప్లాను ప్రకారం తుంగభద్రలోని ఎక్సెస్ వాటరు 37 టి.యం.సి. ని. పేరలల్ ఛానల్ ద్వారా తీసుకుపోయి - 225 కిలో మీటర్ల కెనాల్ తీసి మూడు రిజర్వాయర్సు నిర్మించి, వాటి ద్వారా అనంతపురములోని 8 తాలూకాలకు. మిగిలిన నీటిని చిత్తూరు జిల్లాకు తర లించడానికి వీలుంటుందని, అయితే రు. 221 కోట్లు ఖర్చు అవుతుందని - సూచన ప్రాయంగా నివేదిక అర్పిస్తున్నారని తెలుస్తున్నది. దీనిని సాంకేతికంగా పరిశీలిస్తే - దీనిని వదిలితే - వేరే మార్గం లేదని తెలుస్తున్నది. బచావత్ ఎవార్డు ప్రకారం కర్నాటక నుండి 10 టి. యం. సి. వాటరు అప్పర్ భద్ర నుండి డ్రా చేయవచ్చు కర్నాటక ప్రభుత్వం అంగీకరిస్తే - ఫ్లడ్ వాటరు 35 టి యం. సి. వుంది. దానిని తీసుకుపోయి రాయదుర్గ్, కళ్యాణ్ దుర్గ్, మడకశిర, సత్యసాయి మొదలైన 8 తాలూకాలకే గాకుండా చిత్తూరు జిల్లాకు కూడా తరలించవచ్చు. అటువంటి సదుపాయాన్ని సాంకేతిక రిపుణు

లతో చర్చించి సత్వరమే కర్నాటక ప్రభుత్వముతో చర్చలు జరపాలి. రెండు రాష్ట్రాలకు వుపయోగంగా వుంటుంది. వారికి విజయనగరం స్టీలు ప్లాంటుకు నీరు కావలసి వుంది. ఇప్పుడు కె సి కెనాలు నుండి డ్రా చేయడానికి ఏమీ లేదు. వారి బళ్ళారి పట్టణానికి త్రాగునీటి వసతి, విజయనగరం స్టీలు ప్లాంటుకు నీరు లభిస్తుంది. శ్రీరామకృష్ణయ్యగారు సూచించినట్లు చేస్తే రెండు రాష్ట్రాలకు కంబైన్డు ప్రాజక్టుగా పెట్టుకుంటే విజయవంతంగా వుంటుంది.

రాయలసీమకు జరిగిన నష్టాన్ని పూడ్చడానికి బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇంకొక విషయం. బడ్జెటులో ఒక సవరణ తెచ్చి కొంత మొత్తాన్ని కేటాయిస్తే బాగుంటుంది. మన రైతులు, అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు బ్యాంకుల ద్వారా అయితేనేమి కమర్షియల్ బ్యాంక్స్ ద్వారా అయితేనేమి యితర ఏజన్సీల ద్వారా అయితేనేమి అప్పులు తెచ్చుకొని 20, 30 వేలు ఖర్చుపెట్టి సేద్యపు బావులు వేసుకోవటం జరిగింది. అటువంటి సేద్యపు బావులు, రాయలసీమలో నల్గొండ, మహబూబ్‌నగర్, మిగతా ఆవ్‌ల్యాండ్ ఏరియాలలో ఎండిపోయి, నీరు లేకుండా బావులుగా మాత్రమే మిగిలిపోయాయి. కాని అప్పు మాత్రం ప్రతి సంవత్సరం రైతు నెత్తిమీద బరువుగా నిలిచిపోయింది. అటువంటిదానికి ఈ బడ్జెటులో కనీసం అయిదారు కోట్లు సబ్సిడి యిస్తే సన్నకారు రైతులు ఋణవిముక్తులు అవుతారు. ఎండిపోయిన బావులలో నీటి వసతి కల్పిస్తే బాగుంటుంది. బడ్జెట్‌లో ప్రొవిజను చూపించాలి. మొన్ననే దీని మీద డిస్కషను జరిగినట్లు వుంది.

దీనిని గురించి రూరల్ డెవలప్‌మెంటు సెక్రటరీగారు తయారు చేసిన ఒక పథకము కూడా ఉన్నట్లు వినపడుతోంది. దీనిని చేపడితే యీ వెనుకబడిన జిల్లాలలో ఉన్న చిన్న రైతులకు మంచి సహాయం చేసినట్లు ఉంటుందని సూచిస్తున్నాను. అదేవిధంగా యింకా యెన్నో ఉన్నాయి. చేపట్టిన కార్యక్రమాలలో సవరణలు చేయవలసిన కార్యక్రమాలు ఉన్నాయి మొన్ననే ఒక మిత్రుడు సూచించినారు. కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పుడు రూ. 400 లకు, రూ. 1,000 లకు యిళ్ళు కట్టడం జరిగింది. అవి ప్రొద్దున్న కడితే సాయంత్రానికి గాలికి పోయినట్లు రికార్డు చేయడం జరిగిందని సూచించినారు. అయితే రూ. 6,000 లకు కట్టే యిళ్ళు కూడా సమితి అధ్యక్షులు వారి కార్య నిర్వహణలో సరిగా చేయకుండా కొన్ని పక్కా యిళ్ళు కూడా పక్కాగా కట్టకుండా కాంట్రాక్టర్లతో లాలూచీ పడి కట్టె సామానులతోకాని, యిటుకలతో కాని సరియైన నాణ్యతతో కాకుండా కడుతున్నారు. ఆ విధంగా కట్టేవారి పైన కఠినమైన చర్య తీసుకోక పోతే యీ యిళ్ళ కట్టే పథకం జయప్రదం కాదు. అటువంటి సమితుల నుంచి ఆ పథకాన్ని రెగ్యులర్‌గా పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు హేండోవర్ చేస్తే బాగుంటుంది. దీనిని సమితుల అధ్యక్షుల ద్వారా కట్టించాలనే ఆర్డర్‌ను తీసివేసి, యోగ్య-

యితే ఫిర్యాదులు ఉన్నాయో అటువంటి చోట వీటిని పంచాయితీరాజ్ ఇంజనీర్‌గారికి హేండోవర్ చేసి కట్టిస్తే బాగుంటుంది. ఇటువంటి మహత్తరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రభుత్వాన్ని కొన్ని అంశాలలో దుయ్యబట్టడం జరుగుతోంది. అయితే ఒకటే మనవి చేస్తున్నాను. మొన్ననే ప్రజలు తీర్పు యిచ్చినారు. ఈ ప్రభుత్వం చైతన్యవంతంగా సమసమాజ నిర్మాణంలో శ్రమ జీవులకు విముక్తి కల్గి చిందని గ్రహించి, యీ తెలుగుదేశం ప్రభుత్వం మరల పరిపాలించడానికి ప్రజలు యీ తీర్పు యిచ్చినారు. అటువంటి ప్రభుత్వం విషయంలో మన మిత్రులు దాగారెడ్డిగారు యేమని చెప్పినారంటే, కొన్ని కార్యక్రమాలు బాగానే ఉన్నాయని కాని వాటిలో కొన్ని లోపాలు ఉన్నాయని, వాటిని సవరించుకుంటే బాగుంటుందని అన్నారు. ఆ లోపాలు యేమి ఉన్నా కూడా మన మిత్రులు కాకుండా యెవరు అయినా సూచిస్తే బాగుంటుంది. ఆ విధంగా మిత్ర పక్షం వారు, ప్రతిపక్షాలు అధికార పక్షం వారు అంతా కలిసి రాష్ట్రాభివృద్ధికి యితోధికంగా తోడ్పడి చైతన్యవంత రాష్ట్రంగా దిద్దడంలో సహకరిస్తే అంతకంటే మహాభాగ్యం యింకొకటి వుండదని వివరిస్తూ తమరు యీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు సమర్పించుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు (మిట్‌పల్లి) :- అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఉంది. దీని ఫలితంగా అతి సునాయాసంగా డబ్బును వారి చేతిలో పెట్టుకోగల్గుతున్నారు. అయితే గత అనుభవాలను ఒకసారి దృష్టిలో ఉంచుకుంటూ యీ ప్రభుత్వం కనుక ఒక నయాపైసా కూడా వృధా చేస్తే మేము సహించము అని మనవిచేస్తున్నాను. గతంలో చూసినాము లిడ్‌కేప్, ఫిషరీస్ తదితర కార్పొరేషన్ల వల్ల మనకు కోట్లాది రూపాయలు నష్టం వచ్చింది. ఆర్థికశాఖా మంత్రి మహేంద్రనాథ్ గారి ప్రపంచంలో సూచించిన కార్యక్రమాలన్నీ కేవలం సామాన్య మానవుని వీపు తట్టి సంతృప్తి పరచే విధంగా ఉన్నాయి కాని అతని కడుపు యే విధంగా నింపుతారనేది లేదు. నేను యెక్కువ విషయాలు చెప్పదలచుకోలేదు. ముఖ్యంగా తెలంగాణాకు సంబంధించిన పోచంపాడు ప్రాజెక్టు గురించి ఒక విషయం చెప్పవలసి ఉంది. 1984-1985 వరకు పోచంపాడు ప్రాజక్టుకు దాదాపు రూ. 41 కోట్లు అవసరం ఉంది. అక్కడ సిబ్బంది సేలరీస్‌కు కాని ల్యాండ్ ఎక్విజిషన్ కాంపెన్‌సేషన్ కోసం కాని యితర ఖర్చులకు కాని మొత్తం రూ. 41 కోట్లు కావాలి. ఇంత మొత్తం యిచ్చినప్పటికి కూడా లోటు యేర్పడేటట్లు ఉంది. కనుక దానికి అత్యవసరంగా రూ. 6 కోట్లు అయినా యివ్వకపోతే పోచంపాడు ప్రాజెక్టు పూర్తి కాదని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో సత్వరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం యెంతైనా ఉందని తెలియజేస్తున్నాను. ఇకపోతే వ్యవసాయదారుల గురించి యితర సభ్యులు చాలామంది చర్చించినారు. ప్రతి గ్రామములో కూడా వ్యవసాయదారులుకన్నా యెక్కువ రైతు కూలీలు ఉంటారనేది

మరచిపోకూడదని మనవి చేస్తున్నాను. రైతు కూలీల సమస్యలను మనము పరిష్కారము చేయలేకపోతే వారి సంక్షేమం అనివార్యం అవుతుంది. రైతుకూలీలు తమ పేరు ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీలో నమోదు చేసుకొనే అవకాశం కల్పించారు. అయినప్పటికీ వారికి తెలియని కారణం చేత వారు ఎంప్లాయిమెంటుకు పోయి పేరు నమోదు చేసుకోవడం లేదు. దీనికి ఒక ప్రత్యేకమైన డ్రైవ్ తీసుకొని రైతుకూలీలు యెంతమంది ఉన్నారనే అ శాన్ని తీసుకొని వారికి ఉపాధి కార్యక్రమాన్ని చేపట్టాలి. తర్వాత తెలంగాణాలో పోయిన సంవత్సరం లోఓల్టేజ్ కారణంగా కరెంటు మోటార్లు చెడిపోయి యెంతో నష్టం కల్గింది. దీనికి తగిన చర్యలు తీసుకొని అవసరం అయితే యెంత డబ్బు అయినా వెచ్చించి ఆ కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ గద్దె రంగారావు (బందరు) : అధ్యక్షా, యీ బిల్లును సపోర్టు చేస్తూ మన మిత్రులు మాట్లాడిన దానికి నా అభిప్రాయాన్ని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. సంక్షేమ కార్యక్రమాలకు యెక్కువ డబ్బు ఖర్చుపెడుతున్నారని కాంగ్రెసు మిత్రులు వాపోతున్నారు. వారి పరిపాలనలో సంక్షేమ కార్యక్రమాలు అమలు గురించి గుర్తించి ప్రజలు బుద్ధి చెబుతారనేది మరచిపోతే యిప్పటికయినా గుణపాఠం నేర్చుకున్నారని మనవి చేస్తున్నాను. వారి పరిపాలనలో 100కి 52 మంది తిండిలేక బాధపడుతూ ఉంటే యీ నాడు సంక్షేమ కార్యక్రమాల యొక్క ఫలితాన్ని ఓర్వలేని స్థితిలో ఉన్నారేమో అనుకుంటున్నాను. ఏది యేమైనా యీ పరిపాలనలో ఉండే పేద ప్రజానీకం కోసం యీ సంక్షేమ కార్యక్రమాలు నడుస్తాయని, నడపబడతాయని తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అభివృద్ధి అంటే 35 సంవత్సరాలు పరిపాలన తర్వాత మనము యెంత అభివృద్ధి చెదినాము? అన్నది ఒకసారి ఆత్మపరిశీలన చేసుకుంటే బాగుంటుంది. వారిని విమర్శించడం కాదు. తరువాత యింతకు ముందు మనము మంచినీటి పథకాలు చాలా అమలు పరచు కున్నాము. ఏది యేమైనా యింతకు ముందు జరిగిన పరిపాలనలో శ్రద్ధ తీసుకోకపోవడం వల్ల అవి చాలా చోట్ల దిగిపడిపోయినాయి. దీనిని డ్రైవ్‌గా తీసుకొని యీ మంచినీటి పథకాన్ని నడపకపోతే మనము యింకా వెనుకబడి పోతామని మనవిచేస్తున్నాను. ఊరు ప్రక్కనే కాల్వ వెదుతూ ఉంటుంది. కాని ఆ ఊరులో వారికి త్రాగడానికి మంచినీళ్ళు ఉండవు. కనుక ఆ ఊరుకు దగ్గరగా ఉండే కాల్వలోని నీటి సౌకర్యాన్ని ఉపయోగించుకొని సరియైన పద్ధతి మీద మంచినీరు సప్లయి అయ్యేటట్లు చూడాలి. అవిధంగా గ్రామాలలో మంచినీటి పథకం అమలుజరిగేటట్లు చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువరి మరుగుదొడ్ల విషయం గురించి అనేక సార్లు చెప్పుకుంటూ ఉన్నాము తప్ప ఆ కార్యక్రమాన్ని సరియైన పద్ధతి మీద నడపడం లేదని మనవిచేస్తున్నాను.

మరుగుదొడ్ల విషయంలో చాలాకాలము నుండి గ్రామ ప్రజలు యిబ్బంది పడుతున్నారు. అవి చెప్పలేని స్థితిలో వున్నాయి. యుద్ధ ప్రాతిపదిక మీద వీటి విషయంలో
10-00a.m. ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని, ప్రతిగ్రామంలో మరుగుదొడ్లు ఏర్పాటు చూడవలెనని మనవి చేస్తున్నాను.

ఇండ్ల స్థలాల విషయంలో పట్టణాలలో చాలా యిబ్బందికరంగా వుంది. ఇండ్ల స్థలాలుకావాలన్న మునిసిపాలిటి నుండి క్లియరెన్స్ సర్టిఫికెట్ రావడం కష్టతరంగా వుంది. ఇండ్ల స్థలాల కార్యక్రమం విషయంలో మరింత ముందుకు వెళ్ళి, ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలెనని కోరుతున్నాను. ఇండ్లస్థలాలు ప్రతివారికి యిప్పించే స్థితిలోలేము. ఫలాని స్థలము కావాలన్నడు, భూస్వామి కోర్టుకు వెళ్ళడం ఏండ్ల తరబడి కేసులు పెండింగులో పడడం జరుగుచున్నది. అడ్వాన్స్ పొజిషన్ తీసుకొని స్థలాలను పంచిపెట్టాలి. నేను స్వానుభవంతో చెబుతున్నాను. ఎంతో కాలము నుండి కొన్ని స్థలాలు ఇప్పటికి యివ్వబడలేదు

పల్లెటూరికి, బస్తీకి తేడా ఏమీ లేదు. ఏ పొజిషను సర్టిఫికెట్స్ పొందడంలో సిటీలో ప్రతివారు చాలా ఇక్కట్లు పడుతున్నారు. అటువంటి ఇక్కట్లు తొలగించి, ఈజీగా సర్టిఫికేట్స్ పొందే అవకాశాన్ని సృష్టించాలని మనవి చేస్తున్నాను. ఈనాడు తెలుగు దేశం ప్రభుత్వము అట్టడుగున వున్న ప్రజానీకానికి ఎన్నో సహాయ కార్యక్రమాలు చేపట్టుతున్నది. ఇది సక్రమమైనటువంటిది. నేను చెప్పేది కేవలము ఆంధ్ర ప్రదేశ్ కాదు, ఇండియాలోని అన్ని పార్టీలు గుర్తించవలసిన అవసరముంది. అదేమిటి అంటే, ఒక కూలీ తాను సంపాదించిన రోజు కూలి రూ. 10 లు గానీ, రూ. 20 గాని, దానిని తన ఇంటికి తీసుకొని పోతున్నాడా ? దానిని దుర్వ్యసనాలకు అంటే ఏ కాటన్ మార్కెటుకు వెళ్ళడమో, సారా దుకాణానికి వెళ్ళడమో జరగడం, ఇంటికి వెళ్ళేసరికి వట్టి చేతులతో వెళ్ళడం జరుగుచున్నది. ఆడదాని కూలితో జీవితాన్ని గడుపుతున్నారు. సాయంకాలానికి ఎవరి సంపాదన వారు వారి ఇండ్లకు తీసుకోనిపోయేటట్లు చూడాలి. ఈ మధ్య మద్రాసులో వున్నపుడు 15 ఇండ్లు సర్వే చేశారు. అక్కడి ఆడవారు ఏమన్నారంటే మా ఆయన సంపాదనతో లాటరీ టికెట్లు కొంటాడు, నా 10 రు.ల సంపాదనతో ఇంటిపోషణచేస్తామని 10 మంది ఆడవారన్నారు. మగవాడు, తాను సంపాదించుకొన్న డబ్బు సంసారానికి పోగా, మా ఆవిడ సంపాదించిన కూలితో లాటరీ టికెట్స్ కొంటున్నామని అన్నాడు. దేశ నైతిక విలువలు దిగజారి పోతున్నాయి. లాటరీ సిస్టాన్ని తీసివేయండని నైతిక విలువలను పెంచండి, నీతి నియమాలు పెంచండి, ఇది చాలా అవసరము. ఇది చేయలేక పోతే మీరు ఎన్ని చేపట్టినా లాభము లేదు. పేదవాడు పేద వాడిగానేవుంటాడు.

ఇరిగేషన్ గురించి రైతుల గురించి మనమెన్నో చెబుతున్నాము. 80 శాతం రైతులున్నారు ఈ రోజు మరొకఅడుగు ముందుకు పోవాలనే ఉద్దేశముతో పంటకాలువలను ప్రోత్సహిస్తున్నారు. కాలువల మరమ్మతులు చేస్తున్నారు. దీనికి మూల కారణం ఏమిటి? ఇర్రిగేషన్‌లోవున్న రైతు తను మురుగు నీరు పోవలెనని, పంట నీరు కావలెనని కోరుతాడు. ఎపుడు ఈ సౌకర్యము చేసినవారమవురాము.

కరెంటు సప్లయి విషయం చూస్తే, ఇదొక అసమ్మర్థతతో లోపభూయిష్టంగావుంది. ఈ సప్లయి విధానము ఇక ముందుకు కూడా కొనసాగితే దేశము దిబ్బతింటుంది. ఏ దేశం అయినా అభివృద్ధి చెందాలంటే ఆ దేశంలో వున్న ఇంజనీర్లు, డాక్టర్లు, గొప్ప గొప్ప మేధావులు బాగా పనిచేస్తే తప్ప, దేశము బాగుపడదు. రోజు ఒక వంతెన కట్టాలన్నా, ఒక కాలువ నిర్మించాలన్నా వెనువెంటనే పనులు జరుగవు. నా నియోజక వర్గములో 3 సంవత్సరాల క్రిందట ముగ్గురు మినిష్టర్లు మారిన తరువాత ఒక వంతెన మంజూరు అయితే, ఆ వంతెన నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. దాని ఎస్టిమేట్స్ మరింత రెట్టింపు అయ్యాయి. కంట్రాక్టరు రాలేదు. ఇంజనీర్లు పట్టించుకోరు. ప్రభుత్వము చూస్తూ వూరుకుంటుంది. ఈ విధంగా అభివృద్ధి కార్యక్రమాలు మూలబడిపోతున్నాయి. కేటాయించిన డబ్బులు ఖర్చు కావడం లేదు. నిపుణులతో ఒక కమిటీనివేసి ఒక నిర్దిష్టమైన కార్యక్రమాన్ని చేపట్టాలని కోరుతున్నాను.

అందువల్ల నేను మనవిచేసేది ఏమిటంటే యిది లోటు బడ్జటు అయినా వోట్ ఆన్ ఎకౌంటు బడ్జటు అయినా మన రాష్ట్ర ప్రగతికి వెన్నుపోటు ఏమీకాదు. ఆదాయము కంటే ఖర్చు ఎక్కువ అయినపుడు ఖర్చుల భారం పెరిగి ఆలోచన ఎక్కువ అవుతుంది. అది ప్రగతికి మార్గం అవుతుంది. అందువల్ల దేశం అభివృద్ధి చెందాలంటే వనరులకంటే కూడా ఎక్కువ ఖర్చుపెట్టవలసి ఉంటుంది. అదే అభివృద్ధికి మార్గం అవుతుంది. దానివల్ల యీ ప్రభుత్వం ఏదో కొట్టుకుపోతోంది అనడం భావ్యంకాదు, అట్లా ఏదో జరిగిపోతుందని ప్రతిపక్షాలవారు చెప్పాలని చెబుతున్నారు తప్ప వేరు ఏమీకాదు. మనం చేసే ప్రతీదనీ కూడా 100 మందిలోనూ 90 మందికి అందుబాటులో ఉండాలి. అటువంటి బడ్జటులు యికముందుకూడా తయారు కావాలని ఆకాంక్షిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు (నాగూర్) :- ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ అప్రోప్రియేషన్ బిల్లు అనేకంటే మిస్ అప్రాప్రియేషన్ బిల్లు అనడం సమంజసం. ఎందుకంటే దాదాపు 257 కోట్ల రూపాయలతో లోటు బడ్జటు ప్రవేశపెట్టారు. అంతేకాకుండా 400 కోట్ల రూపాయలు ఓవర్ డ్రాఫ్టు చేసిన మొత్తము కలుపుకుంటే 700 రూపాయలు లోటుగా ఉంటుంది. ఆ విధంగా యిక్కడ డబ్బు చాలా దుర్వినియోగం చేయబడింది.

వెనుకటికి ఒకసారి చెన్నారెడ్డిగారి హయాములో 30 కోట్ల రూపాయలు లోటు బడ్జటుతో ఆర్థికమంత్రి రాజారామ్‌గారు ఉన్నపుడు బడ్జటు ప్రవేశపెట్టబడితే యిక్కడ ఉండే ప్రతిపక్ష నాయకులు యిపుడు మిత్ర పక్షములో ఉన్నవారు ఏదో కొంపలు మునిగిపోయినట్లు కళ్ళు ఎర్రబడేటట్లు, కంటినీరు కార్చి బట్టలు తడిసిపోయేట్లు యిక్కడ బాధపడ్డారు. కాని యిపుడు 700 కోట్ల రూపాయలు బడ్జటు అయితే మిత్రపక్షములో ఉన్నవారు ఏమీ మాట్లాడలేనపోతున్నారు. ఏదైనా విమర్శ చేస్తున్నపుడు మనము ముందు కరక్టుగా ఉన్నామా లేదా, మనము కరక్టు దారిలో నడుస్తున్నామా లేదా అనేది చూసుకోవాలి. ఇపుడు మిత్రపక్షముగా ఉంటూ ఉన్నవారు విమర్శ చేయడంలేదంటే ఇందులో ఏదో కుంభకోణం ఉంది.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట) :- గౌరవ సభ్యులు మాట్లాడడానికి పూర్తి స్వేచ్ఛ యిక్కడ ఉంది. కాని ఇతరులు ఏవో మాటలు అన్నట్లు, అననట్లు యితర సభ్యులను నిందించడం న్యాయంకాదు. మా పార్టీకి ఉన్న రాజకీయ దృక్పథం ప్రకారంగా బడ్జటులోని లోపాలను మేము కూడా చెప్పాము. దానికి వారికి నచ్చకపోతే అది వేరే విషయం. బహుశః కాంగ్రెసు పార్టీవారు ప్రతిపక్షంగా ఉన్నపుడు యీ బడ్జటును దివాళా వ్యవస్థను దారితీసేది, బూర్జువా వ్యవస్థగా కొన్ని మాటలు వారు అన్నారు. మేము చెబుతున్న మాటలలో ఒక మాట వారిని అనమనండి. అదే మాకు చాలు.

శ్రీ ఎస్. విజయరామరాజు : గౌరవసభ్యులు ఓంకార్‌గారు బూర్జువా అనే పదాలు మేము వాడినట్లు అంటున్నారు. అవి మేము వాడలేదు. అటువంటి పడికట్టు పదాలు వాడడం మాకు చేతకాదు.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట) :- అది పడికట్టు పదంకాదు. వారు కూడా అదే వర్గానికి చెందినవారు.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) :- ప్రతిపక్షాలవారికి యిచ్చేది చాలా తక్కువ సమయం. అందులో యిటువంటి డిస్టర్బెన్సెస్ గౌరవసభ్యులు లేచి చేస్తుంటే అసలే టైము సరిపోదు. మాకు యిచ్చిన టైములోనే మేము మాట్లాడకుండా చేస్తే ఎట్లాగు?

శ్రీ ఎస్. విజయరామరాజు : ఇపుడు దాదాపు 400 కోట్ల రూపాయలు ఓవర్ డ్రాఫ్టుతో, 250 కోట్ల రూపాయల లోటు బడ్జటుతో యీ 7 కోట్లమంది ఆంధ్రప్రదేశ్ ప్రజానీకాన్ని ఏ విధంగా అభివృద్ధిలోనికి తీసుకురాగలరు? ఈ పేద ప్రజలైన హరిజనులను, గిరిజనులను, వెనుకబడిన తరగతులవారిని పైకి తీసుకురావడానికి ఏమి పథకాలు వేసారు? ఎంత డబ్బు ఖర్చుపెట్టదలిచారు? ఈ తెలుగుదేశం ప్రభుత్వం ఆత్మ అభిమానం

పదాలతో ఓట్లు సంపాదించి యీ సబ్సిడీ బియ్యంకొరకు డబ్బు 120 కోట్ల రూపాయలు ఎంతకాలం తెచ్చిపెట్టగలరు? అవి ప్రణాళికలో ఉన్న పథకాలు కావు కదా? ఈరోజు యీ రాష్ట్ర ప్రజలు అభివృద్ధి పారిశ్రామిక అభివృద్ధిమీదనే ఆధారపడి ఉంది. కాబట్టి పరిశ్రమల స్థాపనకు యీ రాష్ట్రంలో యుద్ధ ప్రాతిపదికమీద ప్రణాళికలు వేసుకొని ఒక రివల్యూషన్ తీసుకురావాలి. భూస్వాముల చేతిలో ఉండే భూములను, ఎండోమెంట్సు భూములను స్వాధీనము చేసుకున్న వారినుంచి భూములను యీ ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆ భూములను జిల్లాలలో బీద రైతులకు, సాగుచేసుకునే గిరిజన, హరిజన కుటుంబాల వారికి పంచి యివ్వాలి అప్పుడే యీ రాష్ట్రం బాగుపడుతుంది. ఈ రాష్ట్రంలో బలహీన వర్గాలవారు భూస్వాములనుండి భూములను స్వాధీనం చేసుకొని పంచినపుడు మాత్రమే ఆ బీద ప్రజలు బాగుపడతారు. మన రాష్ట్రంలో లభ్యం అయ్యే వనరులను మనమే స్వయంగా వినియోగించుకొని మన రాష్ట్రమును అభివృద్ధి చేసుకోవాలి. ఉదాహరణకు యిపుడు 225 కోట్లరూపాయలు యిరిగేషన్ బడ్జటుకు కేటాయించారు ఈ డబ్బు ఈ భారీ ప్రాజక్టులు పూర్తి కావడానికి ఏమి సరిపోతుంది? అందువల్లనే రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలుగా కొన్ని ప్రోజెక్టులు పూర్తి కాకుండా అసంపూర్ణంగా ఉన్నాయి అవి యింకా 10 సంవత్సరాలకైనా పూర్తి అవుతాయని నమ్మకంలేదు. ఇపుడు యీ ఎక్స్‌పలేషన్ చార్జస్‌ను తట్టుకోవడానికి ఏమి చేయదలచుకున్నారో యీ బడ్జటులో విశదీకరించలేదు. ఇక మెడికల్ అండ్ హెల్త్ విషయం తీసుకుంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రాష్ట్రంలోని రూరల్ ఏరియాస్‌లో ఎక్కువ చేస్తామంటున్నారు. కాని మా ప్రాంతంలోని ఆరోగ్య ప్రాథమిక కేంద్రాలలో డాక్టర్లు 30 కేంద్రాలలో దాదాపు లేరు

30 మంది డాక్టర్సు ఇవాళ కాదు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2 సంవత్సరాల నుంచి లేరు. ఇప్పుడున్న హాస్పిటల్స్‌లోనే డాక్టర్సుని పెట్టలేని వీరు ప్రాథమిక కేంద్రాలు, మండలాలు ప్రవేశపెడతారట. ప్రవేశ పెట్టే దమ్ము, సత్తా వీరి దగ్గర వుందా? పొదుపు చేస్తాను అంటారు ముఖ్యమంత్రిగారు. పొదుపు ముందు, తరువాత వారు పుట్టారని ముఖ్యమంత్రిగారు ఉపన్యాసాలలో చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్పొరేషన్స్‌ని సృష్టించి దాని ద్వారా శాసనసభ్యులకు అదనపు సౌకర్యాలుకలుగచేస్తున్నది దానివల్ల ప్రజాధనం దుర్వినియోగమవుతోందని ముఖ్యమంత్రిగారు అనేక సభలలో రొమ్ము గుద్దుకొని మాట్లాడారు. అట్లా మాట్లాడిన ముఖ్యమంత్రిగారు ఇవాళ చేస్తున్న పని ఏమిటి? ఎంతమంది శాసన సభ్యులకు కార్పొరేషన్ చైర్మన్ పదవులను యిచ్చారు? ఎన్ని కార్పొరేషన్స్‌ని క్రొత్తగా సృష్టించారు? మా ప్రభుత్వ కాలంలో ఒక వేళ శాసనసభ్యునికి కార్పొరేషన్ చైర్మన్ పదవి యిచ్చినా ఒక జీతమే తీసుకొనేదానికి అవకాశం వుండేది. కాని వీరు అట్లా చేయలేదు. ఇట్లా కార్పొరేషన్స్ చైర్మన్ పదవులను యిచ్చి చాలా గొప్ప

పని చేశారు. ఎయిర్ బస్ కాబినెట్ అని ఈ ముఖ్యమంత్రిగారు ఎన్ని సభలలో అన లేదూ ? డజను లోపల మంత్రులను వేస్తామన్నారు ఇవాళ ఎంతమంది ఉన్నారు ? ఇంకా ఎంతమంది వస్తారు ? ఆ ఆశతోనే చాలా మంది శాసన సభ్యులు పొగడుతున్నారు. రవాణా సౌకర్యాలు, రాష్ట్రంలో ఏ ప్రాంతములో చూసినా బస్ టాప్‌ల మీద కూర్చొని ప్రయాణాలు చేస్తున్నారు. కొత్తగా వచ్చిన రవాణా మంత్రిగారు ఎవరో నాకు తెలియదు వారు ఏ రైతు వేషమో. కూలీ వేషమో వేసుకొని ఒకసారి బస్‌లో ప్రయాణం చేస్తే ప్రయాణీకులు పడే యిబ్బందులు అర్థమవురాయి ? బస్‌లు చాలవు. బయలుదేరిన బస్సు గమ్యం చేరుతుందో లేదో తెలియదు. రోడ్ సదుపాయం బాగా లేదు.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క రోడ్‌ని కూడా మరమ్మత్తు చేసినట్లు లేదు. జిల్లా పరిషత్తు రోడ్స్. పంచాయితీ రోడ్స్ చాలా వున్నాయి. వాటిని ఆర్ అండ్ బివారు తీసుకొంటే మెరుగుపడుతుందనుకొంటే ఏదో బ్యాన్ వుందని చెబుతున్నారు. కొత్త రోడ్లను తీసుకునే అభిప్రాయం వీరికి లేనట్లు తెలుస్తున్నది. స్వర్గీయ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మన ఆంధ్ర ప్రదే పర్యటనకు వచ్చినపుడు మూడవ స్థానములో వున్న ఆంధ్రప్రదేశ్ 18వ స్థానంలోకి దిగజారింది అన్నారు. ఇంకా ఎంత క్రిందకు దిగజారు తుందో తెలియదు. ఆమె చాలా ఆవేదనను వ్యక్తం చేశారు. అది నిజమా కాదా అనేది ఆర్థిక మంత్రిగారు తెలియచేయాలి. జనరల్ అడ్మినిస్ట్రేషన్ కలెక్టర్లు జిల్లాకు రారాజు లుగా ప్రవర్తిస్తున్నారు. సామాన్యులు యిచ్చే ఫిర్యాదులను పట్టించుకోవడం లేదు. శాసన సభ్యులనే చిన్నచూపు చూస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుంచి జిల్లా కలెక్టరు అనేది మరచిపోయి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగానో, కార్యదర్శి గానో పని చేయడం మొదలు పెట్టారు. వారు జిల్లా కలెక్టరు అని మరచిపోయారు. ఎన్. టి. రామారావుగారి మీటింగులు ఎక్కడ అవసరమో అక్కడ ఏర్పాటు చేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కాండిడేన్ వీక్ కాబట్టి అక్కడ మీటింగులు పెట్టాలని చెప్పారు. లోటు పాట్లను సరిదిద్దుకొని మంచి పనులు చేయడం వల్లతిరిగి అధికారంలోకి రాగలిగారు.

( చప్పట్లు )

మంచిపనులుచేస్తే ఇంకా కొన్నిసంవత్సరాలపాటు పాలనకు అవకాశం వుంటుంది. లేకపోతే వారికి ఓట్లు వేసిన ప్రజలే రాళ్లు వేయడానికి సిద్ధముగా వుంటారు. ప్రజలకు అవ సరమైన పనులు చేసి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి. దారిద్ర్య రేఖకు దిగువున వున్న ప్రజలను పైకి తీసుకురావాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు (పిఠాపురం) : అధ్యక్షా. ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ఈ శాసన సభలో ప్రజల సమస్యలను ప్రభుత్వానికి నివేదించి ప్రజల

అభివృద్ధికి తోడ్పడడం ద్వారా వారి జీవన పరిస్థితులు మెరుగుపడతాయని ప్రజలు ఆందోళన, ఆవేదన చెంది మనలను యిక్కడకు పంపించారు. ఇక్కడ గత నాలుగు రోజుల నుంచి జరుగుతున్న ఖర్చుల సరళిని చూసి నేను కూడ బాధపడుతున్నాను. ఎంతో విలువ అవసరమైన సమయాన్ని వినియోగించుకొని అధికార పక్షానికి సూచనలు యివ్వవలసిన వారు ఈ రోజున అనవసరమయిన, ఉపయోగం లేని సమస్యలపై కాలమును వృథా చేయడాన్ని ప్రజానీకము ఎంత మాత్రం సహించరని మనవి చేస్తున్నాను.

తెలుగుగంగ పథకం రామారావుగారి ఇంటికి నీళ్ళు తీసుకు వెళ్ళడానికే పని చేస్తుందనీ, అనేకమంది నిరుపయోగమయిన సమస్యలు లేవనెత్తారు. ఆ తెలుగుగంగ పథకం కార్యక్రమంలో ఉన్న లోటుపాట్లు ఏమిటో దానికి తీసుకోవలసిన చర్యలు ఏమిటో సూచించవలసిందిగా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను. అదే విధంగా కట్టుకున్న బట్టను, పెట్టుకున్న బొట్టును గురించి కాకుండా ప్రజలను మనలను ఎన్నుకొని ఇక్కడికి ఎందుకు పంపించారన్న కారణాన్ని గుర్తించి దానికి ఉపయోగించే విధంగా ఉండాలని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మన గౌరవ ప్రతిపక్ష సభ్యులు చెబుతున్నారు. మేము వింటున్నాము. దారిద్ర్య రేఖకు దిగువున వున్న వారి సంఖ్య పెరిగి పోతొందనీ, భారీ ప్రాజెక్టులు కుంటుపడుతున్నాయనీ అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరగడం లేదనీ వారు చెబుతున్నారు. ఈ ప్రభుత్వం పరిపాలనలోకి వచ్చి ఎంత కాలం అయింది ? అంతకు ముందు ఉన్న ప్రభుత్వం ఎన్ని సంవత్సరాలు పరిపాలించింది ? ప్రాజెక్టులు ఎప్పుడు స్థాపించారు అనే విషయాలు మర్చిపోయారు. 10-30a.m.

గత రెండు సంవత్సరాల నుంచీ వచ్చిన ప్రభుత్వం ప్రాజెక్టులు స్థాపించిన వెంటనే రెండు సంవత్సరాలలోనే నిర్మాణపు పనులు ప్రారంభించిందా ? రెండు సంవత్సరాలలోనే పూర్తి అవుతాయా ? గత 35 సంవత్సరముల పాలనలో ఏమి జరిగింది, సమస్యలు లేవనెత్తినప్పుడు మనం ఏమి చేసామనేది మర్చిపోయి అనుకోని విధంగా వారియొక్క ఈ ప్రకటనల ద్వారా మా పార్టీ వారికి ఇంకా మీరు ప్రజలలో బలం చేకూర్చిన వారవుతున్నారు. ఎందుకంటే మనం అనుకునేవన్నీ బయట ప్రజలు కూడా వింటున్నారు. 36 సంవత్సరముల నుంచి వారేమి నిర్వాకం చేశారు అని అనుకుంటున్నారు. రు. 258 కోట్ల లోటు బడ్జెటుతో తెలుగు దేశ ప్రజానీకాన్ని సముద్రంలోకి త్రోసి వేస్తున్నారని చెబుతున్నారు.

మరి రు.258 కోట్లు లోటు లేకుండానే పరిమితమయిన పనులు చేపట్టి పరిమితంగానే మిగులు బడ్జెటు ప్రవేశపెట్టినట్లయితే ఈ కార్యక్రమాలు అనుకున్న విధంగా, ప్రజలు ఆలోచించి టువంటి విధంగా, తపనతోటి ఆందోళనతోటి ఈ పనరులు ఉండే పద్ధతితోనే

సమీకరించి ఎన్నో ఆశలు పెట్టుకున్న. ప్రజలకు సేవ చేయాలనే ఈ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజల కుపయోగకరంగా భారీ ప్రాజెక్టులను, విద్యుచ్ఛక్తి కర్మాగారాలను చేపట్టి సర్వతోముఖంగా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోయేదానికి ఆలోచన తప్ప, లేకపోతే ఈ లోటు బడ్జెటులతోటి, ఓవర్ డ్రాఫ్టులతోటి మా మంత్రులు కానీ, మా పార్టీ సభ్యులు కానీ నిరుపయోగమయిన కార్యక్రమాలు చేపట్టరోరని అలాంటి దానికి అవకాశం లేదనీ మనవి చేస్తున్నాను. నేను మా ప్రభుత్వానికి మనవి చేసేది ఏమంటే మనం ఎంత త్వరితంగా కార్యక్రమాలు చేపట్టినప్పటికీ, ప్రజలు మనమీద అంత కంటే ఉధృతంగా, అంతకంటే తీవ్రంగా ఆశలు పెట్టుకున్నారు. కాబట్టి గత 35 సంవత్సరాలుగా వారు బాధపడి, నిరసించి ఉన్నారు. ఈ ప్రభుత్వం వెంటనే వారికి మేలు కలిగేలాగా చూడాలి. వారు ఈ ప్రభుత్వం వస్తే దాహలు తీరరాయనీ, మంచినీటి బాధ తీరుతుందనీ, తినడానికి తిండి, ఉండడానికి వసతి కలుగుతుందనే, మన కార్మికులు మన రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు కలుగుతాయనీ ఆశతో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కోరుకుంటున్నారు. దానికి పరిమితమయిన కావలసిన ఆర్థిక వనరులు లేక పోవడం వల్ల వారిని ఒకేసారి సంతృప్తిపరచలేకపోయినా, వారు మీ మీద పెట్టుకున్న ఆశలను నిలుపుకునేలా చేయాలి. ప్రతిపక్షాల వారు బిచ్చం సాధకం వద్దు అన్నా, ఇంకే మన్నా మన ప్రజానీకం ఏమి చెబుతోంది, వారు ఏమి కోరుకుంటున్నారు వారికి మనం ఏం చేయాలనే ఆలోచన చేసి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను, మనం ప్రవేశపెట్టిన కార్యక్రమాలను సక్రమంగా, సవ్యంగా ప్రజలకు అందే విధంగా మనం చేయాలి. ఎంతో త్వరితంగా, పటిష్టవంతంగా ఒక ప్రాతిపదికగా చేస్తేనే తప్ప ప్రభుత్వం అనుకున్నది సాధించలేదు. అధికారుల యొక్క లోపం వల్ల కానీ, అలసత్వం వల్ల కానీ ఎన్నో కార్యక్రమాలు అనుకున్న విధంగా, ప్రజలకు అందడం లేదు. పేద ప్రజలకు గృహనిర్మాణం మరి మంచినీటి సరఫరా అన్నాము. కానీ ఆ విధంగా జరగడం లేదు. అక్కడ ఉన్నటు వంటి సమితుల అధ్యక్షులు, ఉద్యోగస్థులు అందరా పాత నాయకులకు, పాత ప్రలోభాలకు లోనయి ఉన్నారు. ముఖ్యంగా ప్రజానీకం సమస్యలకు ఇబ్బంది పడుతున్నదో తెలుసు కోలేని పరిస్థితులలో అవి నడుస్తున్నాయనీ, ఆ విధంగా ఉపయోగం లేనిచోట ప్రవేశపెట్టి, నిజంగా అవసరం ఉన్న ప్రజలకు ఈ సమస్యలను తీర్చలేకపోతున్నాము. మన ప్రభుత్వ పరంగా పరాక్రమవంతంగా ఈ కార్యక్రమాలను చేపట్టాలి. మనం చేపట్టిన కార్యక్రమాలను ప్రతిపక్ష సభ్యులు నిరసించినా ఏమాత్రం విరమించుకోవలసిన అవసరంలేదు. సంక్షేమ కార్యక్రమాల ద్వారా భారీ ప్రాజెక్టులు చేపట్టి రైతాంగానికి మీడియం ఇరిగేషన్ మైనర్ ఇరిగేషన్ పద్ధతుల్లో మన ప్రభుత్వం అధికంగా ప్రవేశపెట్టి ప్రతి మనిషి కూడా సుఖసంతోషాలతో జీవించడానికి అనువైన పద్ధతులను ఈ ప్రభుత్వం కల్పిస్తుందని మేము భావిస్తున్నాము.

నా నియోజక వర్గంలో ఉన్న ప్రత్యేక సమస్యలను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. పెదవాగు ప్రాజెక్టు గత 10 సంవత్సరాల క్రింద నిర్మాణం అయింది. దానికి కాలువలను కానీ ఏమీ లేవు ఆది అడవి ఇటువంటి చెట్టు లేని భూమిని రిజర్వుడు ఫారెస్టు అని అడ్డంకి పరచి గిరిజనులను సేద్యం చేసుకోనివ్వడం లేదు. 30 సంవత్సరముల నుంచీ సేద్యం చేయబడుతూన్న భూమి, గిరిజనులు సేద్యం చేసుకోబోతే పోలీసు కేసులలో ఇరికించి వారిని నానా బాధలు పెట్టారు. అడవులు కొట్టి సేద్యానికి భూమి లేకుండా చేసింది గత ప్రభుత్వం. ఈ ప్రభుత్వం వారు స్వయిన్న నిర్ణయంచేసి ఆ ప్రజలకు సహాయం చేయాలి. ఇంకా రెండు ప్రాజెక్టులు శాంక్షన్ అయి ఉన్నారు వాటికి రిజర్వుడు ఫారెస్టు వంకతో కేంద్ర ప్రభుత్వం అనుమతి కావాలని వాటిని శాంక్షన్ చేయడం జరగలేదు. అదే విధంగా ఏడమ కాలువను లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము చేపట్టడం లేదు. అక్కడ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆ కార్య క్రమాలు కావాలని అందరూ చూస్తున్నారు. ఇటువంటి కార్యక్రమాలను చేపట్టి నా నియోజక వర్గానికి సత్వరమే మేలు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రంగస్వామినాయుడు (పుత్తూరు) :- అధ్యక్షా, ఆర్థిక శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన అప్రొప్రియేషన్ బిల్లుకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ ముఖ్యంగా కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఇంత వరకు అనేక మంది పెద్దలు ఇది లోటు బడ్జెట్ అని, ఓవర్ డ్రాఫ్ట్ అని విమర్శనాత్మకంగా, నిరుత్సాహపడే విధానంగా మాట్లాడుతూ వచ్చారు. ఇంత విశాలమైన ఆంధ్రప్రదేశ్‌లో గతంలో మనకు వచ్చిన కొన్ని పెనుతుఫానుల వల్ల, కరవు కాటకాల వల్ల మనం ఎదుర్కొన్న సమస్యలకు తగిన ప్రతిఫలాలు కేంద్రం నుంచి రాని కారణంగానే ఇంత లోటు బడ్జెట్‌ను మనం ఎదుర్కొంటున్నాం. ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారి ఆధ్వర్యంలో గతంలో కాంగ్రెసు పార్టీ చేసిన పొరపాట్లు కాని, బడ్జెట్‌లో వున్న లోటుపాట్లు కానీ లేకుండా సక్రమమైన పద్ధతిలో పొదుపు మార్గాల ద్వారా కొంత ఆదా చేసుకోవచ్చని ఇదివరకు గవర్నమెంటుకు రావలసిన రెవిన్యూను ఎగ్గొడుతున్న కొన్ని సంస్థల నుంచి కూడా మనకు కావలసిన వనరులను సమీకృతం చేసుకుని మన ప్రణాళికలో పెట్టుకున్న అంశాలను పూర్తి జయప్రదం చేసుకొంటామనే దృఢ విశ్వాసంతో మనం ముందుకు సాగిపోతున్నాము. గతంలో 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ కార్యక్రమాలకు వెచ్చించిన డబ్బుచాలా తక్కువ. ఇది వరకు ఎన్నడూ లేనంతగా పెద్ద మొత్తాన్ని సంక్షేమ కార్యక్రమాలకు మన ప్రభుత్వం వినియోగిస్తున్నది. ముఖ్యంగా బియ్యం పథకం క్రింద దాదాపు 165 కోట్ల రూపాయల వ్యయాన్ని భరిస్తున్నాం. ఇది పేద ప్రజానీకానికి ఎంతో వుపయోగకారకమన్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసు. కాంగ్రెస్ వారు ఈ పథకాన్ని విమర్శించేవారు. దాదాపు 60 సంవత్సరాల

వయస్సు వచ్చే వరకు కష్టించి, కృశించి పోయిన పేద ప్రజలకు ఏదో 30 రూపాయలు పెన్షన్ రూపంలో ఇస్తే అది కూడా పొరపాటా ? అకాల మరణాల వల్ల భర్తలను కోల్పోయిన వితంతువులకు, రిక్షా కార్మికులకు ఇచ్చే పెన్షన్ కానీ, అదే విధంగా కొన్ని సంక్షేమ కార్యక్రమాలకు పెట్టిన డబ్బుకు సరైన ప్రతిఫలం చూపలేక పోయినా, ఇది సమాజంలో దాదాపు 150 మంది కటిక దారిద్ర్య రేఖలో వున్న వారికి వుపశమనం కలిగించే దానికి ఇస్తున్న ఈ పథకాన్ని విమర్శించడం అంత మంచిది కాదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలకు పెట్టే డబ్బు వ్యయంలో లాభం లేదనో, పెట్టుబడికి తగిన ప్రతిఫలం లేదనో, అభివృద్ధి లేదనో అనుకోవలసిన అవసరం లేదు. ఆర్థిక వనరులను సమీకృతం చేసుకుంటూ ఈ సంక్షేమ కార్యక్రమాలను మరింత హెచ్చుగా ప్రజలకు అందించిన నాడే మన సమాజంలో గౌరవం వుంటుంది. ఇప్పుడు ఎదుర్కొంటున్న ఒడిదుడుకులను ముఖ్యంగా చూస్తున్నాం. కొంత మంది సభ్యులు చెప్పే రాడికల్స్ కలాపాలు, నక్సలైట్స్ కలాపాలు ఇవన్నీ ఎందుకు వచ్చాయంటే సమాజంలో వారికి న్యాయం చేకూర్చలేకపోయినప్పుడు మనిషికి తగిన సౌకర్యాలు లేనప్పుడు చూసివూరుకోలేక ఇలాంటి వ్యవహారాలు జరుగుతున్నాయి. ఇలాంటి వారికి ఇతోధికమైన అవసరాలు ప్రభుత్వం ద్వారా కల్పించడం వల్ల వారు మనిషిగా ప్రవర్తించడానికి, న్యాయం చేహూర్చ డానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం చేపట్టిన విషయాలలో మంచి నీటి సమస్య మిగిలిపోయిందన్న విషయం అందరికీ తెలుసు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో చిత్తూరు జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా వర్షాభావం వల్ల దాదాపు 150 అడుగులు త్రవ్వినా మంచినీరు పడడం లేదు. అటువంటి గ్రామాలన్నీ కూడా రక్షిత మంచి నీటి పథకం క్రింద తీసుకుని సహాయం అందించినట్లయితే మంచినీటి కొరత తీర్చే దానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను. దాదాపు 500 మంది జనాభా కలిగిన గ్రామాలకు అంతా ఈ పథకం విస్తరింప జేయాలి ఈ పథకం విస్తరింప జేయడానికి ఆ గ్రామాలలో రెండు, మూడు బోర్లు వేయడానికి దాదాపు 40 వేలు, 50 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. కాబట్టి రక్షిత నీటి పథకం క్రింద చేసినట్లయితే దాదాపు లక్ష రూపాయలతో కొంతనీటిని అయినా పైపులు ద్వారా అందించేందుకు వీలుంటుంది. ఈ సంక్షేమం పథకాల క్రింద ఏర్పాటు చేస్తున్న బియ్యం పంపిణీ విధానంలో మార్పు తీసుకురావాలి. ఆ మార్పు రానప్పుడు ప్రభుత్వం తలపెట్టిన ఈ సంక్షేమ కార్యక్రమం వల్ల పూర్తిగా మనం ఆశించిన ఫలితాలను ప్రజలకు అందించలేక పోతున్నాము. దీనిలో చాలా పొరపాట్లు జరుగుతున్నవి. కొంత మంది డీలర్లు పచ్చకార్డులను వారి దగ్గరనే పెట్టుకుని కంట్రోల్ చేస్తున్నారు. 10 కేజీలు ఇచ్చి 15 కేజీలు ఇచ్చామని, 15 కేజీలు ఇచ్చి 20 కేజీలు ఇచ్చామని

కార్డులో ఎంట్రీలు వేసి ఇస్తున్నారు. ఇలాంటి కారణాలలో ప్రవేట్ డీలర్లను తీసివేసి ప్రభుత్వం ద్వారా నిరుద్యోగ విధానంలో వున్న యువకులను అపాయింట్ చేసి నిర్ణీత కాలాన్ని వెచ్చించి ఆ కార్డు ద్వారా పంపిణీ అయ్యేటట్లు చేయకపోతే మనం చాలా అన్యాయం చేసిన వారమవుతాము.

బియ్యం పరిస్థితి తీసుకున్నట్లయితే 24 గంటలలోగా క్లోజింగ్ రిపోర్టులు తాలూకా ఆఫీసుకు పంపిస్తున్నామని చెప్పి సక్రమంగా పంపిణీ జరగడంలేదు. అధికారులందరి దృష్టికి తీసుకొచ్చాము. అయినా న్యాయం చేకూర్చలేదు. అంతేగాకుండా కొన్ని షాపులలో జరుగుతున్న పొరపాట్లు గుర్తించి అక్కడవున్న రెవిన్యూ అధికారులకు చెప్పితే వారు ఆరునెలలయినా, సంవత్సరమయినా పొరపాట్లు సవరించకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. బియ్యం పంపిణీ విధానంలో ఒక పంథాలో మార్పు తీసుకురావాలి. మన ఆంధ్రప్రదేశ్ ఎప్పుడయితే వ్యవసాయక రాష్ట్రం అయిందో అధిక పంటలను పండించి ఇతర రాష్ట్రాలకు ఆహారాన్ని అందిస్తున్నామో అప్పుడు ఇది ఒక కీలకమైన అభివృద్ధిని సాధించింది. కాబట్టి ఈ రాష్ట్రంలో బహుళార్థ సాధక ప్రాజెక్టులు ఏర్పాటుచేసి ఈ ప్రాజెక్టులకు చేసిన వ్యయాన్నంతా కేంద్ర ప్రభుత్వం ఎందుకుగాను భరించకూడదని మనవిచేస్తున్నాను. గత ప్రభుత్వాలు ఎందుకు కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకరాలేదు. ఈ బహుళార్థ సాధక ప్రాజెక్టులంతా కేంద్ర ప్రభుత్వమే చేపట్టాలి. రాష్ట్ర ప్రభుత్వానికి వున్న ఒక పరిమితమైన వనరులను ఈ ప్రాజెక్టులమీద వెచ్చించితే సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు కుంటుపడతాయి. కేంద్ర ప్రభుత్వం ఎప్పుడయితే మన రాష్ట్రంలోని వుత్పత్తులను అంతా గిడ్డంగులకు తీసుకుంటారో అప్పుడు మనం ప్రవేశపెట్టే ప్రాజెక్టులకు అయ్యే వ్యయాన్నంతా కూడ కేంద్ర ప్రభుత్వమే భరించాలని గట్టిగా ఒత్తిడి తేవాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా చిత్తూరు జిల్లా అప్‌లాండ్‌లో వుంది. అక్కడ నదీ జలాలువేవు. అంతకంటే ముఖ్యంగా అక్కడ ఇండస్ట్రీస్ పెట్టడానికి ప్రభుత్వం సంకల్పించలేదు. అలాంటి ప్రాంతాలలోని వ్యక్తులు చాలామంది నిరుద్యోగులు. వాళ్ళు దగ్గరగావున్న పొరుగు రాష్ట్రాలకు వెళ్ళిపోయారుకాబట్టి ఆ ప్రాంతాలలోని ప్రజలకు కొంత వుద్యోగ అవకాశాలు కలిగేటట్లుగా చేయాలి. ఎక్కడయితే వందలు, వందల కోట్ల రూపాయలు డబ్బు ఖర్చు పెట్టి ప్రాజెక్టులకు వెచ్చిస్తున్నామో ఆ నదీ జలాలు వినియోగంలేని ప్రాంతాలలో కనీసం దాదాపు 100 అడుగుల లోతునుంచి నీరుతీసి ఏదో కొద్దిగా పొలం పండించుకుని ప్రాణం పట్టుకున్న రైతులకు ఆహారధాన్యాలు వుత్పత్తిచేసి, వ్యవసాయానికి వుపయోగపడే కరెంటు చార్జీలను పూర్తిగా రద్దు చేస్తే ప్రభుత్వానికి పెద్ద నష్టం వుండదు. రాయలసీమ ప్రాంతంలో వ్యవసాయం, బావులమీద ఆధారపడి వున్నది. దాదాపు 100 అడుగుల లోతునుంచి నీరు తీసుకోవలసి వస్తున్నది. అలాంటప్పుడు వాళ్ల బాలి, చాలని నీటితో ఏదో ఒక

అర ఎకరం పొలంతో జీవనం చేయవలసి వస్తున్నది. అలాంటి వాళ్ళకు వ్యవసాయానికి వినియోగపడే కరెంటుమీద చార్జీలను ప్రభుత్వం పూర్తిగా రద్దుచేయాలి. ఇదివరకే స్లాబ్ రేటు క్రింద 50 రూపాయలు కట్టేవిధంగా వుపశమనం కలిగించింది. పండిన పంట సగం కరెంటు చార్జీల క్రింద పోవడమో, కరెంటు మోటార్లు కాలిపోవడమో ఇలాంటి పరిస్థితి వల్ల రైతు ప్రయోజనం పొందకపోయినా మన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ స్లాబ్ రేటు పథకం ద్వారా కొంత వుపశమనం కలిగించినా ఆ చార్జీలు పూర్తిగా తీసివేయాలని మనవి చేస్తున్నాను.

(Mr. Speaker in the chair)

స్త్రీ సంక్షేమం విషయం తీసుకుంటే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత వారికి గుర్తింపు లభించింది. సమాజంలో 50 శాతం స్త్రీలు వున్నప్పటికి అంతసముందు తగిన గుర్తింపులేదు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత ప్రత్యేక గుర్తింపుతో మహిళలకు ప్రత్యేక విశ్వవిద్యాలయమును స్థాపించడం జరిగింది. దానికి అనుబంధంగా ప్రతి జిల్లాలో డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలనే వుద్దేశ్యం కూడా ప్రభుత్వానికి వుంది. ఉద్యోగినులు అయిన స్త్రీలు వుండడానికి హాస్టల్స్ నిర్మాణం, స్త్రీలకు ఉద్యోగావకాశాలలో 30 శాతం రిజర్వేషన్లు, యింకా యితర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం, స్త్రీలను ప్రత్యేకంగా ఈ ప్రభుత్వం గుర్తించిందనడానికి నిదర్శనం. కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిన ఈ సంక్షేమ కార్యక్రమాలను పరిష్కరించడానికి పూనుకున్నప్పుడు లోటు బడ్జెట్‌ను చేపట్టడం అవసరం. ఈ లోటు బడ్జెట్‌కు, ఓవర్ డ్రాఫ్ట్‌కు భయపడవలసిన అవసరంలేదు. ఈ సువిశాలమైన ఆంధ్ర ప్రదేశ్‌లో భగవంతుని దయవలన పంటలు బాగా పండుతే ఒక్క సంవత్సరంలో లోటును పూడ్చుకోవచ్చు. అందువల్ల సంక్షేమ కార్యక్రమాలను విస్మరించకుండా అభివృద్ధి కార్యక్రమాల కొరకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను రాబట్టడానికి ప్రయత్నం చేయాలి. అంతేకాని సంక్షేమ కార్యక్రమాలను మరువరాదు. అధ్యక్షా, మన ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంతో సహకరించడానికి సిద్ధంగా వున్నామని చెబుతూ వచ్చారు. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావలసిన డబ్బు యివ్వకుండా యిరకాటంలో పెడుతున్నది. సాధ్యం అయితే అసెంబ్లీలో వున్న సభ్యులు ఢిల్లీ వెళ్ళి పార్లమెంట్ ముందు ధర్నాచేసి న్యాయమైన కోర్కెలద్వారా డబ్బు రాబట్టడానికి సిద్ధంగా వుండాలని మీద్వారా వారిని కోరుతున్నాను. మనం ఓవర్ డ్రాఫ్ట్‌కుగాని, లోటు బడ్జెట్‌కుగాని భయపడవలసిన అవసరం లేదు. ప్రతిపక్షాలు యిచ్చే ఈ పిరికి సలహాలను ఏమాత్రం పాటించకుండా ధైర్యంగా అభివృద్ధి కార్యక్రమాలను సాధిస్తూ, రైతు సంక్షేమానికి పాటుపడాలని మనవిచేస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు మీకు నా ధన్యవాదాలను సమర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

జైహింద్.

శ్రీ యం. ఓంకార్ :- అధ్యక్షా, స్పీకర్‌గార్కి, డిప్యూటీ స్పీకర్‌గార్కి ఒక మనవి. ఇతర సభ్యులు మాట్లాడుతున్న సమయంలో రాజకీయ ప్రాముఖ్యం కలిగిన సమస్యలను క్లారిఫై చేయడానికి మేము మధ్య మధ్య లేస్తూ వుంటాము. చిల్లర విషయాలకు లేవము. అటువంటప్పుడు క్లారిఫై చేయడానికి మాకు అవకాశం యివ్వాలి. ఆరోగ్యం సరిగా లేనందున కేకలు వేయలేను. నేను లేచినప్పుడు గమనించి అవకాశం యివ్వగలరు. నేను మూడు, నాలుగు విషయాల మీద మాట్లాడదలచుకున్నాను. మొదటి విషయం మీరు 2275 కోట్ల 60 లక్షల 69 వేల 900 రూపాయల వోటెడ్ అండ్ ఛార్జ్‌డ్ ఎమవుంట్ వినియోగించడానికి బిల్లును ప్రవేశపెట్టారు. బిల్ తప్పకుండా పాస్ అవుతుంది. గమనించవలసిన ప్రధాన విషయం ఏమంటే జరుగవలసిన ప్రధానమైన వర్క్స్ రోడ్ల నిర్మాణంగాని, బిల్డింగ్స్ నిర్మాణం, హౌసింగు కాలనీల నిర్మాణం, ఇరిగేషను వర్క్స్, మంచి నీటి వర్క్స్, యివన్నీ జూన్ 15 లేక 17 వ తారీకు లోపల పని చేయడానికి దొరికే టైమ్. మీరు వసూలు చేసిన ఈ డబ్బును వెంటనే విడుదల చేసి ఆ కార్యక్రమాలు త్వరగా అమలు జరిగేలా చూడాలి. సాధారణంగా మార్చి ఆఖరుకు బడ్జెట్ మంజూరు అవుతుంది. కాని తరువాత సంవత్సరం మార్చి ఆఖరునాటికి అప్పుడు హడావుడి పడి ఖర్చు చేస్తారు. ఈ 11 నెలలు పడుకుంటారు. ఆ హడావుడిగా పెట్టే ఖర్చులో పనికి వినియోగపడేది తక్కువ, దుర్వినియోగపడేది ఎక్కువ వుంటుంది. అందుకే కొందరు సభ్యులు అప్రొప్రియేషన్ బిల్లునుమిస్‌అప్రొప్రియేషన్ బిల్లుగా వర్ణించడంలో ఆశ్చర్యంలేదు. ఈ ప్రధానమైనలోటును సరిదిద్దుకోకుండా వుంటే లాభం లేదని మనవి చేస్తున్నాను .మీకు ఏవైనాయిబ్బందులు వుంటే తొలగించుకొని వెంటనేఅమలులోకివచ్చేవిధంగాచూడాలి. మరో విషయం ప్రభుత్వోద్యోగుల రిటైర్‌మెంట్ వయఃపరిమితి విషయంలో రకరకాల వదంతులకు ఎందుకు అవకాశం యిస్తారు ? 58 సంవత్సరాల రిటైర్‌మెంట్ వయఃపరమితి అమలులో వుంది. అది వుండగా 30 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన వారు రిటయిర్ అవుతారా, దానికి ఏమి చెబుతారని ప్రశ్నించడం, 30 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన వారిని రిటయిర్ చేయమని చెప్పడం జరిగింది. వెంటనే 33 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన వారిని రిటైర్ చేస్తారని సెక్రటేరియట్‌లో వదంతులు బయలుదేరాయి. ఒక సూత్రం అమలులో వుండగా రెండవ సూత్రాన్ని కూడా పెట్టినప్పుడు 32-34-35 సంవత్సరాలు అలా సర్వీస్ నిబంధనలు పెరుగుతూ వుంటాయి. 58 సంవత్సరాలు నిండిన ప్రభుత్వోద్యోగులను మాత్రమే రిటైర్ చేస్తామనే ఒక సూత్రాన్ని మాత్రమే వుంచి మిగతా నిబంధనలను తొలగించాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. యిక గొల్ల కురవల గురించి ప్రత్యేకంగా చెప్పవలసి వుంది. సమాజంలోని బలహీన వర్గాలలో వారు కూడా ఒకరు. వారికి గొర్రెల పెంపకం ఒక్కటే జీవనాధార వృత్తి. గత నాలుగు,

ఐదు సంవత్సరాలుగా అనేక అంటు వ్యాధులు వలన సగం గొర్రెలు చనిపోయాయి. ఉదాహరణకు నా నియోజక వర్గంలోని పెంచికలపేటలో సుమారు పదివేల గొర్రెలు వున్నాయి. గత సంవత్సరం బ్లూ టంగ్ వ్యాధి వలన ఐదు వేల గొర్రెలు, ఈ సంవత్సరం రిండర్‌పెస్ట్ వ్యాధి వల్ల నత్తురు విరేచనాలతో మూడు వేల గొర్రెలు చనిపోయాయి. యిక రెండువేలలోపు గొర్రెలు మిగిలాయి. గత రెండు సంవత్సరాలుగా నా నియోజక వర్గంలో లక్షవరకు గొర్రెలు చనిపోయాయి. వారి జీవనాధారం ఏమి రావాలి? యాదవ మహాసభలను జరపడం, వాటికి మంత్రులు కూడా హాజరు కావడం జరిగింది. కొందరు రాష్ట్రమంత్రులు హాజరై ఎన్నో వాగ్దానాలు కూడా చేశారు. కానీ వాళ్ళకు యిప్పటి వరకు ఏ సహాయం అందలేదు. షిప్ బ్రీడింగ్ కో ఆపరేటివ్ సొసైటీస్ వారు కూడా ఏమీ సహాయం అందించడం లేదు. మీరు వారికి ఎంతవరకు సబ్సిడీ యిస్తున్నారనేది వేరే విషయం. యిచ్చే సబ్సిడీ పొలిటికల్ పర్పస్ గురించి వినియోగించడం జరిగింది. కేంద్ర మంత్రి యిప్పించారు కనుక కాంగ్రెస్ వారికి హక్కు వుందందే కాదు రాష్ట్ర మంత్రి యిప్పించారు కనుక హక్కు మాదని తెలుగుదేశం వారు మాట్లాడారు తప్ప పని జరుగలేదు. వరంగల్ జిల్లాలో యస్.యఫ్.డి.ఎ., డి.ఆర్.డి.ఎ., లేదా కస్టర్డ్ స్కీమ్సు క్రింద విధిగా వీళ్ళకు అప్పులు యిచ్చి వీళ్ళ జీవన వృత్తిని నిలబెట్టడానికి ప్రత్యేక ప్రయత్నం చేయండి. బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫైనాన్స్ కార్పొరేషన్, సబ్సిడీలు, అప్పులు యిచ్చి వారి జీవనం నిలబెట్టుకుంటే మీ వంతు బాధ్యతను నిర్లక్ష్యం చేసినట్లు అవుతుంది. చిన్నకారు, సన్నకారు రైతులు నేడు విపరీతంగా ఋణగ్రస్థులై వున్నారు. ఇంతకుముందు కామ్రేడ్ రాజేశ్వరరావుగారు సూచించిన దాన్ని నేను బలపరుస్తున్నాను. ఒక సంవత్సరం కరువు కాటకాలు వచ్చినప్పుడు వడ్డీ మాఫీ చేయాలి. వరుసగా రెండు సంవత్సరాలు కరువు కాటకాలు వచ్చినప్పుడు అసలుకు కూడా మాఫీ చేయాలి. అంకెల రీత్యా పెద్ద నష్టం వస్తున్నది. ఏమీ రాదంటున్నారు. చిన్నకారు రైతులు ప్రభుత్వానికి చెల్లించే పరోక్ష పన్నులు హెచ్చు మొత్తాలలో వుంటున్నాయి. అవి కలిసి వస్తాయి. దాన్ని మీరు కనిపెట్టకుండా డైరెక్టు పన్నులు ఎక్కువ వేస్తే లాభం లేదు.

11-30a.m. కాబట్టి వారి సంక్షేమ కార్యక్రమాలలో ఇది కూడా ఒక భాగంగా చేర్చాలి. చివరి విషయం ఏదైనా కానీ ఈ డబ్బు సక్రమంగా వినియోగించుకోవడానికి ప్రభుత్వం ఏమి క్రొత్త పథకాలు ఆలోచిస్తున్నదో కానీ దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టంచేసి యంత్రాంగం నియమించాలి. తరువాత ఈ కంబర్‌సం ప్రొసీజర్ తొలగించాలి. స్కీముల మంజూరు డబ్బు మంజూరు చేయడంలో సూపరింటెండెంట్ ఇంజనీర్లకు కానీ, జిల్లా కలెక్టర్లకు కానీ జిల్లా పరిషత్‌లలో ఉండే అధికార్లకు కాని అధికారాలు పెంచి, డబ్బు సత్వరంగా పంపిణీ అయ్యేట్లు చూడాలి. ఫండ్స్ లాప్స్ కాకుండా చేయాలి.

శ్రీ దామోదరరెడ్డి రామిరెడ్డి :- (తుంగతుర్తి) :- అధ్యక్షా, నేను ఈ సభ ముందు కొన్ని విషయాలు మాట్లాడదలచుకున్నాను. మొదటిది నిరుద్యోగ సమస్యను సంబంధించినది. ఎ.పి.పి.ఎస్.సి. గ్రూప్ 1 పరీక్షలు 1983న అనౌన్స్ చేశారు. ప్రిలిమినరీ ఎగ్జామినేషన్స్ డిసెంబరు 1983లో జరిగాయి. ఏప్రెల్‌లో రిజల్ట్స్ కూడా వచ్చాయి కానీ ఇంతవరకూ మెయిన్ ఎగ్జామినేషన్ కాలేదు. ప్రభుత్వం కానీ, సర్వీస్ కమిషన్ కానీ కారణం చెప్పడంలేదు. చెప్పవలసిందిగా కోరుతున్నాను. యు.పి.పి.ఎస్.సి., ఐ.ఎ.ఎస్. ఎగ్జామినేషన్స్ సెంట్రల్ గవర్నమెంటు రెగ్యులర్‌గా పద్ధతి ప్రకారంగా జరుపుతారు. అదే రకంగా మన రాష్ట్రంలో కూడా చేయాలని కోరుతున్నాను. అభ్యర్థులు దరఖాస్తు చేసుకోడానికి డిసెంబరులో ప్రకటన చేస్తారు. జూన్‌లో ప్రిలిమినరీ ఎగ్జామినేషన్స్. జులైలో రిజల్ట్స్, సెప్టెంబరులో మెయిన్ ఎగ్జామినేషన్ జరుగుతుంది. తరువాత మార్చిలో ఇంటర్వ్యూలు జరిపి ఫైనల్ రిజల్ట్స్ వస్తాయి. ఇదే రకంగా ఎ.పి.పి.ఎస్.సి. లో కూడా జరపాలి. అప్పుడే అభ్యర్థులు ప్రిపేర్ కావడము జరుగుతుంది. ఈ విషయంలో శ్రద్ధ వహించాలి. గ్రూప్ 4 పరీక్షలు ఫిబ్రవరిలో జరిగాయి. ఆ పరీక్షా పత్రాలు లీక్ అయినట్లుగా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలో వచ్చింది. కానీ ఇంత వరకూ దానిపై చర్య తీసుకోలేదు. పరీక్షలు తిరిగి నిర్వహిస్తారా? లేక లీక్ అయిన సెంటర్లలోనే పెడతారా అనే విషయం ప్రభుత్వం తెలపాలి. తెలుగుదేశం ప్రభుత్వం కిలో రెండు రూపాయల బియ్యం పథకం చేపట్టింది. దానిని సెంట్రల్ గవర్నమెంటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రిగారన్నారు. కాని సెంట్రల్ ఎందుకు చెయ్యాలి? మన ప్రభుత్వమే ఎందుకు చేయకూడదు? చేపట్టిన కార్యక్రమాన్ని పూర్తి చేయవలసిన బాధ్యత మనకుంది, శ్రీ సి. నరసింహం కమిటీ అనే దానిని 1973లో రైస్ ప్రొక్యూర్ చెయడానికి మూడు పాయింట్స్ మీద కమిటీ వేశారు. అడ్మినిస్ట్రేటివ్‌గా ఫిజిబిలిటీ ఉందా లేదా, ఫైనాన్షియల్‌గా ఫిజిబిలిటీ ఉందా లేదా అనేది పరిశీలించి రు. 164 - 165 కోట్లు సెంట్రల్ గవర్నమెంటు ఇస్తే బాగుంటుందని రికమెండ్ చేసింది. అదే విధంగా ప్రభుత్వం హోల్‌సేల్ రైస్ ప్రొక్యూర్ చేస్తే బాగుంటుంది. అలా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉంది. సెంట్రల్ మీద నింద వేయకుండా చేసుకోగలుగుతుంది అని మనవి చేస్తున్నాను. ఆ తరువాత ఓంకార్‌గారు చెప్పినట్లుగా గొర్రెలకు వ్యాధులు సోకడం మా ఆత్మకూర్‌లో కూడా ఉంది. గొర్రెలు రిండర్ పెస్ట్ వచ్చి చనిపోతున్నాయి. వాటికి బ్యాంకు లోన్ తీసుకుని ఉంటారు. వ్యాధులు సోకి గొర్రెలు చనిపోతే బ్యాంకుల లోను ఏ విధంగా కట్టగలరు? కనుక రిండర్‌పెస్ట్, బ్లూటంగ్ వ్యాధులు రాకుండా వాక్సిన్ ఇస్తే బాగుంటుంది. వ్యాధి సోకిన తరువాత మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి తీసుకువెడితే వ్యాధి ముదరకుండా మార్కెట్‌కు పంపమని సలహా ఇవ్వడమే కానీ ముందు జాగ్రత్తగా వాక్సిన్ ఇవ్వడం మాత్రం జరగడంలేదు. ఈ విషయంలో తగు చర్య తీసు

కోవాలని కోరుతున్నాను. మా తుంగతుర్తిలో 30 పడకల హాస్పిటల్ ఉంది. ఒక లేడీ మెడికల్ ఆఫీసర్ ఉండవలసిన అవసరం ఉంది. ఒక్క డాక్టరే ఉన్నాడు. మిగతా వారు రావడం లేదు. ఎందుకో తెలియదు. వచ్చినా వారిని ట్రాన్స్‌ఫర్ చేస్తారు. సూర్యాపేటలో సివిల్ హాస్పటల్ ఉంది. ఎక్స్‌రే ప్లాంట్ ఉంది రాని రేడియోగ్రాఫ్ లేదని మెడికల్ ఆఫీసర్ అన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో చర్య తీసుకోవాలి. ఇక ఇర్రిగేషన్ విషయానికి వస్తే ఇందిరాగాంధీగారు ఒకసారి జనగాంకు వచ్చినప్పుడు పోచంపాడు హైలెవెల్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని రిపోర్టు సబ్మిట్ చేయమని చెప్పారు. సబ్మిట్ చేశారో లేదో ప్రభుత్వం చెప్పాలి. దాని ద్వారా మెదక్, జనగాం, సూర్యాపేట కరువు ప్రాంతాలకు నీటి సరఫరా అవుతుందని విజ్ఞప్తి చేస్తున్నాను, జనగాం, సూర్యాపేట, భువనగిరి ప్రాంతాలలో 15 సంవత్సరాలనుంచి కరువు పరిస్థితులు ఉన్నాయి. ప్రజలు బాధపడుతున్నారు, ప్రపంచ ఆరోగ్య సంస్థవారు 1964 లో ఒక రిపోర్టు సబ్మిట్ చేశారు 2000 ఎ.డి. వరకూ అక్కడ నీరు లేక పూర్తిగా ఎడారి కాగలిగే అవకాశం ఉందన్నారు. ఆ ప్రాంతాలకు నీరు త్వరగా వచ్చేటట్లు చేయాలని కోరుతున్నాను. కాకతీయ హైలెవెల్ కెనాల్‌ను త్వరగా మా ప్రాంతానికి వచ్చి, ఈ స్థితి నుండి కాపాడాలని కోరుతున్నాను. మా ప్రాంతంలో రోడ్లు కూడా చాలా అధ్వానంగా ఉన్నాయి. సూర్యాపేట నుంచి రోడ్డు గత 15 సంవత్సరాలుగా మరమత్తులు లేకుండా ఉంది. త్వరగా రిపైర్స్ చేయించాలి. కరెంటు సమస్య కూడా ఉంది. మాది వెనుకబడిన ప్రాంతం, వేలాది మోటార్లు గత సంవత్సరం కాలిపోయాయి. దీని విషయంలో శ్రద్ధ తీసుకోవాలనీ, ప్రతి బావికి మోటారు కనెక్షను వచ్చేట్లు చేయాలని కోరుతున్నాను

* శ్రీ ఎన్. వెంకటరెడ్డి (సల్లకుంట):- అధ్యక్షా, తోటి సభ్యులు సంక్షేమ కార్యక్రమాల గురించి అనేక సూచనలు చేశారు, మా జిల్లాకు సంబంధించిన కొన్ని సమస్యల గురించి నేను తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను.

అనంతపురం జిల్లాలో దాదాపు 25 వేలు గొట్టపు బావులు శాంక్షన్ చేశారని తెలిసింది. ఆ ప్రాంతం క్షామ ప్రాంతం కాబట్టి, వర్షాలు లేవు కాబట్టి సేద్యపు నీటి కోసం వాటిని శాంక్షన్ చేశారు కాని ప్రతి గొట్టపు బావి క్రింద 20 వేల ఎకరాల వరకూ నీరు పారే అవకాశం వుంటేగాని, స్ప్రింగ్స్ వుంటే గాని తీసుకోము అని చెబుతున్నాము . అది కరువు ప్రాంతం కనుక ఆ నిబంధనను సడలించి కనీసం పదివేల ఎకరాలకు స్ప్రింగ్‌వుంటే గొట్టపు బావులు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. హిందుపురం, మడకసిర, కదిరి తాలూకాలను జ్యూయలాజికల్ సర్వే వారు సర్వే జరిపి ఆ ప్రాంతం రాబోయే 40, 50 సంవత్సరాలలో ఏడారిగా మారే అవకాశం వుందని తెలిపారు. ఆ ప్రాంతంలో నదులు లేవు,

వర్షాలు లేవు, పంటలు లేవు. ఈ పరిస్థితుల వల్ల ముసుపటి ప్రభుత్వం కర్నాటకలోని భద్ర నది నుండి మా ప్రాంతానికి నీరు తీసుకురావడానికి ప్రయత్నాలు జరిపారని, ఆ ప్రభుత్వంతో, అక్కడి ఇంజనీర్లతో చర్చలు జరిపారని తెలిసింది. అది ఎంతవరకూ అయినదో నాకు తెలియదు కాని అదృష్టవశాత్తూ మన రాష్ట్రానికి ఆప్తులూ, మన నాయకు నకూ మిత్రులూ అయిన హెగ్డేగారు కర్నాటక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినారు కనుక తిరిగి వారితో చర్చలు జరిపి మా ప్రాంతాలకు తొందరగా భద్ర నది నుండి నీరు అందించాలని కోరుతున్నాను.

అక్కడి క్షామ ప్రాంతాలలో పంటలు లేకపోగా కనీసం పశువులకు గడ్డి కూడా లేదు. వర్షాలు పడటానికి ఇంకా కనీసం మూడు నెలలు పడుతుంది కనుక వెంటనే అక్కడి పశువులకు గడ్డి సప్లయి చేయటానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మా ప్రాంతంలో గనులు ఎక్కువగా వున్నాయి. అక్కడ కంకర కొట్టటానికి కూలీలు పని చేస్తూ వుంటారు. ఆ క్వారీలలో చిన్న చిన్న రాళ్ళకైతే మిషనులు వాడతారు కాని పెద్ద పెద్ద కంకర రాళ్ళను పురుషులు, స్త్రీలు, పిల్లలు కొడుతూ వుంటారు. ఈ ఎండాకాలంలో వారు చాలా ఇబ్బందిపడుతున్నారు. ఎక్కడ కూలీలు కంకరకొట్టి పనిచేస్తున్నారో అక్కడ వారికి షెడ్స్ వేయాలని మనవిచేస్తున్నాను. మా తాలూకాలో మిల్క్ చిల్లింగు సెంటర్ ఏర్పాటు చేయటానికి సర్వే జరిగింది. దానిని వెంటనే ఏర్పాటు చేయాలనికోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) :- అధ్యక్షా, నేను ఈ శాసన సభకు కొత్తగా ఎన్నికయి వచ్చినవాడ్ని. నా నియోజకవర్గానికి సంబంధించిన కొన్ని విషయాలను మనవి చేయదలచాను. మన తలసరి ఆదాయం 47 రూపాయలకు పెరగడం మన అభివృద్ధికి చిహ్నమని మనవి చేస్తున్నాను. నిరుటి సంవత్సరం కంటే ఈ సంవత్సరం మన ఆదాయం పెరిగినా కూడా లోటు బడ్జెటుగానే వుంది. ఏ అభివృద్ధి చెందుతున్న దేశమైనా రాష్ట్రమైనా లోటు బడ్జెటు కలిగివుండటం సర్వసాధారణమైన విషయం నిన్న ఓంకార్‌గారు చెప్పినట్లు మనకు రావలసిన పన్నులు సక్రమంగా వసూలు చేసుకుంటే, కమర్షియల్ టాక్సెస్ గాని, ఎక్సైజ్‌లో కాని, సినిమాలకు సంబంధించి కాని వున్న లీకేజ్‌ను అరికట్టి మనకు రావలసిన పన్నులను వసూలు చేస్తే 600 కోట్లు వరకూ రావడానికి అవకాశం వుంది. కనుక వాటిని వసూలు చేస్తే మనకు లోటు వుండదు కనుక రావలసిన పన్నులను వసూలు చేయడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

నిరుటి బడ్జెటుకు ఈ బడ్జెటుకు తేడా లేదని కొందరు సభ్యులు చెప్పారు. గత

ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం వుంచి గత ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన మ్యాండేట్‌ను దృష్టిలో పెట్టుకొంటే అది సరైనదేనని అభిప్రాయపడుతున్నాను. కిలో రెండు రూపాయల బియ్యం, సగం ధరకే ధోవతి, తొక్కేవాడికే రిక్షా, గృహ నిర్మాణము మొదలైన సంక్షేమ కార్యక్రమములు ఈ ప్రభుత్వం చేపట్టినందువనే ప్రజలు తిరిగి అధికారంలోకి రావడానికి ఈ పార్టీని ఎన్నుకొన్నారు కనుక వాటినే తిరిగి తీసుకొని ప్రోత్సహించినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ బడ్జెటులో వ్యవసాయ కార్మికులకు కేటాయింపు ఎక్కువ చేసినందుకు అభినందిస్తున్నాను. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ప్రైస్ ఇండెక్స్ పదకొండున్నర పర్సెంట్ పెరిగింది కనుక క్రొత్త పన్నులు వేయకుండా రావలసిన వాటిని సక్రమంగా వసూలు చేసుకోవాలని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఈ బడ్జెటులో వంశధార ప్రాజెక్టు గురించి ప్రస్తావించి పూర్తి చేస్తామని చెప్పడం ముదావహమైన విషయం. కాని ఈ సందర్భములో ఒక విషయం మనవిచేయదలచాను. వంశధార సర్కిల్‌ను ఎత్తివేసున్నట్లుగా అపోహలు వున్నాయి. నాకు అనేక టెలిగ్రాములు కూడా వచ్చాయి. ఆ సర్కిల్‌ను ఎత్తివేయకూడదని మనవి చేస్తున్నాను. వ్యవసాయంలో మనం ఎంతో అభివృద్ధిని సాధిస్తున్నాము కనుక వ్యవసాయాన్ని కూడా ఒక పరిశ్రమగా భావించాలి.

ఎందుకంటే ఎన్నో విషయాలకు సంబంధించి కార్పొరేషన్సు పెడుతున్నారు. మాది శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన ప్రాంతం ఎక్కువ మెట్ట ప్రాంతం గల ప్రదేశము. మెట్ట ప్రాంతాలలో లాంగ్ టర్మ్స్ లోన్స్ ల్యాండు మార్టిగేజ్ బ్యాంక్స్ ద్వారా యిస్తున్నారు. అయితే పెద్దవారే వుపయోగించుకుంటున్నారు. సన్నకారు రైతులు వుపయోగించుకోలేక పోతున్నారు. వారి అభివృద్ధి కొరకు యీ మెట్ట ప్రాంతాలలో కార్పొరేషనును పెట్టి డబ్బు యిచ్చి ఆ విధంగా వారిని అభివృద్ధి పరచవలసిన అవసరముంది. దానివల్ల అనేక సమస్యలు అధిగమించడానికి అవకాశముంది. డీఫారెస్టేషను జరుగుతున్నది ఈ సందర్భములో ఒక విషయాన్ని మా ప్రాంతానికి సంబంధించి గుర్తు పెట్టుకోవాలి. వాతావరణములో చేంజెస్ వస్తున్నది. మా భూముల్లో జీడి, మామిడి కొబ్బరి తోటలు వేసుకోడానికి అవకాశం వస్తున్నది. అందువల్ల మెట్ట ప్రాంతాలకు కార్పొరేషనును పెట్టి యీ భూములను సద్వినియోగపరచాలని మనవి చేస్తున్నాను. మా ప్రాంతము వెనుకబడిన బీద ప్రాంతం అయినందుకు అక్కడి ప్రజలు చాలా మంది విశాఖపట్నముకు మిగతా ప్రాంతాలకు వలస పోతున్నారు. మా జిల్లా పాపులేషను తగ్గి పోయే పరిస్థితి వస్తున్నది. ఆ విషయం పరిశీలించాలి. ఇక నీటి వసతి గురించి చెప్తాను. మాది ఎప్పుడూ సముద్ర తీరప్రాంతం, ఉప్పునీరు తప్ప మంచి నీరు దొరకదు. నా నియోజకవర్గములో పదివేల మంది మత్స్య పారిశ్రామికులు వున్నారు. మంత్రి రామ

కృష్ణుడుగారు వచ్చినప్పుడు, మాకు సముద్ర నీరు తప్ప మంచి నీరు లేదని, మంచి నీటి వసతి కల్పించే విషయములో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. పది లక్షల రూపాయలు కళింగపట్నముకు గ్రాంటుగా యిచ్చారు. కాని మ్యాచింగ్ గ్రాంట్ యివ్వాలంటే పంచాయితీలకు కష్టంగా వుంది. ఎగ్జిక్యూటివ్ పవర్సు, స్టాట్యూటరీ పవర్సు ప్రెసిడెంటుకే వుంటాయి. మళ్ళీ ఎన్నికల్లో అతనే గెలవాలనే దృష్టితో వుంటాడు, పంచాయితీలకు డబ్బు సహాయం అందదు. పంచాయితీ బడ్జెటు పదివేలకు మించి ఉండదు, వాస్తవ దృక్పథముతో ఆలోచిస్తే వాటికి రాబడి లేదు. మ్యాచింగ్ గ్రాంటు కట్టుకోవాలంటే పంచాయతీలకు నికర ఆదాయం లేదు. అందువల్ల దాని గురించి మాకు ఎగ్జంషన్ యివ్వాలని మనవి చేస్తున్నాను. పోతే మత్స్యపారిశ్రామికులు బి. సి. ల లిస్టులో వున్నారు. ఎ.తో అనాగరిక పరిస్థితిలో వుండి వారి ఆర్థిక స్థితి ఏమీ బాగా లేదు, అందుకని వారిని ఎస్.సి. ల క్రింద తీసుకొని వారి సమస్యలను పరిష్కరించాలి. ఏడవ ప్రణాళికలో ఎస్.సి. లకు ఎక్కువ ఫండ్సు యిచ్చారు గాబట్టి వారిని కూడ ఆ లిస్టులో చేరిస్తే వారు ఎక్కువ ఉపయోగపడతారు. ఇక ఎలక్ట్రిసిటి గురించి చెప్పాలంటే పంచాయతీలు లైట్సు వేయడం లేదు. పంచాయతీలకు రాబడి లేకపోవడం వల్ల ఎలక్ట్రిసిటిని వినియోగించుకొనే పరిస్థితి లేదు. పంచాయితీలకు ఆదాయం పెంచే మార్గాలను కల్పించి వాటిని స్థిరపరచాలని మనవి చేస్తున్నాను. ఇక విద్య గురించి చెప్పాలంటే, కార్పస్ ఫండును కట్టమంటున్నారు. మాది వెనుకబడిన ప్రాంతం, అది కట్టకపోవడం వల్ల విద్యా రంగములో మేము అభివృద్ధి చెందడం లేదు. అందుకని మాకు, కార్పస్ ఫండు అనే దానిని లిఫ్ట్ చేయాలని కోరుతున్నాను. వుద్యోగులకు సాలరీస్ పెంచుతూ పే రివిజన్ కమీషనును వేయడం వల్ల తెలుగుదేశము ప్రభుత్వం వారికి వ్యతిరేకం కాదని నాయకులు ప్రస్ఫుటం చేశారు. 30 ఏండ్ల సర్వీసు పూర్తి అయినవారిని రిటైరు చేయమని హామీ యిచ్చారు. అందుకని ఉద్యోగులు సహకరించి మనము చేసే చట్టాలు ప్రజలకు ఉపయోగపడేట్లు చూస్తారని భావిస్తూ నాకు యీ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి) :- అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన ఎప్రోప్రియేషను బిల్లు సందర్భములో కొన్ని సూచనలు చేస్తాను. నిన్న ఓట్ ఆన్ ఎకౌంటు బడ్జెటుమీద మాట్లాడినప్పుడు కొన్ని సూచనలు చేశాను. ప్రజా సంక్షేమ కార్యక్రమాలే గాకుండా దీర్ఘకాలిక అభివృద్ధి కార్యక్రమాలను యీ ప్రభుత్వం చేపట్టాలని సవినయముగా మనవి చేయడం జరిగింది. కాని మొత్తంగా ఓట్ ఆన్ ఎకౌంటులో ఎప్రోప్రియేషనులో చూసినప్పుడు యీ ప్రభుత్వము ఏదో అవకాశాన్ని సమయానికి వినియోగించుకోవాలనే వుద్దేశముతో కొన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారని అనిపిస్తున్నది.

అందుకని రాష్ట్రం మొత్తంమీద చూచినప్పుడు దీర్ఘకాలిక భవిష్యత్తును చూచుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే భావితరాలకు వుపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. ప్రత్యేకంగా నా నియోజకవర్గానికి సంబంధించి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. నేను 1978-83 మధ్యన శాసనసభ్యుడిగా వున్నప్పుడు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు తప్పితే గడిచిన రెండు సంవత్సరాలలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగినట్లు కన్పించడం లేదు. అంటే అసలు అభివృద్ధి అనేది జరుగుతున్నదా లేదా అనే అనుమానం కూడ కలుగుతున్నది. ప్రత్యేకంగా యిప్పుడున్నటువంటి పరిస్థితి. ఇదివరలోలాగా ప్రతి గ్రామానికి బస్సు సక్రమమైనటువంటి పంథాలో నడవడంలేదు. కొన్ని గ్రామాలకు అసలు బస్సులే పోవడంలేదు. కొన్నిచోట్ల రవాణా సౌకర్యాలు లేవు, రోడ్లు మరమ్మత్తు చేయడంలేదు. అక్కడి పరిస్థితి చూస్తే యికమీదట బస్సువేసినా అది ప్రయాణంచేసే పరిస్థితిలో కన్పించడం లేదని మనవిచేస్తున్నాను. అంతేకాదు, విద్యుచ్ఛక్తికి సంబంధించి అప్పుడే మా నియోజకవర్గములో 99 పర్సెంటు మేన్ గ్రామాలకు విద్యుచ్ఛక్తి యివ్వడం పూర్తి అయింది. ఈనాడు చూస్తే యింకా హేమ్లెట్సు, చాలా గ్రామాలు అట్లాగే నిలిచిపోయి వున్నవి, ఇంతకుముందు స్నేహితులు చెప్పినట్లు యిదివరలో ప్రతి శాసన సభ్యుడికి మూడు గ్రామాలకు ఎలక్ట్రిసిటి కోటా యిచ్చారు, యిప్పుడు యిస్తున్నారో లేదో తెలియదు. అప్పట్లో ప్రతి శాసనసభ్యుడు ప్రత్యేకంగా ఏ గ్రామానికి అవసరమో ఆలోచించి ఆ గ్రామాన్ని ఆ కోటాద్వారా తెప్పించి ఎలక్ట్రిఫై చేయించడం జరిగింది. ఇంకా కొన్ని గ్రామాలు అట్లాగే నిలిచిపోయి వి. హరిజన గిరిజన గ్రామాల్లో స్ట్రీటు లైట్సు, గాని హరిజనులకు అగ్రికల్చరల్ మోటార్సు సెట్సుకు కనెక్షన్సు యివ్వడంగాని లేక ఎక్కడివి అక్కడే నిలిచిపోయినవి మనవి చేస్తున్నాను. అంతేకాదు, బలహీనవర్గాల హౌసింగు ప్రోగ్రాం విషయములో చాలా అవకతవకలు జరిగినవి మనవిచేస్తున్నాను. మేమే కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు వేయి రూపాయల నుండి నాలుగువేల రూపాయల యిండ్ల కనస్ట్రక్షనుమొదలుపెట్టాము ఇప్పుడుచాలామందిచెప్పారు,మీరుయిచ్చిందివేయిరూపాయలేగాని మేము యిప్పుడు ఆరువేలు యిస్తున్నామని. అప్పుడు కట్టినవి పూరి కొంపలు అయినా పర్ణశాలల్లాగా వుండి వాటిలో హరిజనులు బలహీనవర్గాలవారు వుండడానికి వీలు వుండినది. కాని యిప్పుడు యిచ్చే ఆరువేల రూపాయల యిండ్లు కనీసం నివాసయోగ్యంగా లేవని మనవిచేస్తున్నాను. కావాలంటే ఒక హౌస్ కమిటీని వేయండి. నా నియోజకవర్గములోని గ్రామాలను చూపిస్తాను. అవి ఎంతవరకు నివాసయోగ్యంగా వున్నవో చూపించడానికి సిద్ధంగా వున్నాను. నిన్న చెప్పాను. నిరుద్యోగ సమస్య ఎప్పటికప్పుడు పెరిగిపోతున్నది. నిరుద్యోగం తీరుస్తారని యువకులు తెలుగుదేశానికి ప్రాధాన్యత యిచ్చారు. వారిని యివాళ నిరాశ, నిస్పృహలతో నిరుత్సాహపరచడం జరిగింది. మీరు ప్రభుత్వానికి వచ్చారు గనుక వారి నిరుద్యోగ సమస్యను సంపూర్ణంగా పరిష్కరించాలని మనవిచేస్తున్నాను, మేము

మదరాసు రాష్ట్రానికి బార్డరులో వున్నాము తిరుత్తని దగ్గర మంచి యిండస్ట్రీస్ వచ్చినవి మన రాష్ట్రములో యితర రాష్ట్రాల నుండి వచ్చినవారు ఎక్స్‌ట్రాయిన్ యిండస్ట్రీస్ పెట్టారు. కాని వారు కోయంబత్తూరు నుండి కార్మికులను తీసుకొని వచ్చి వుద్యోగములో పెడుతున్నారు సన్స్ ఆఫ్ ది సాయిల్‌కు - లోకల్ పీపుల్‌కు - ప్రాధాన్యత యివ్వాలనే సిద్ధాంతాన్ని మరచిపోతున్నారు నగరికి చెందినవారిని పెట్టకుండా వేరే వారిని తెచ్చిపెట్టుకుంటున్నారు వారిలో ఒక్క అగ్రిమెంటుచేసుకుంటే బాగుంటుంది ఇతర రాష్ట్రాల వారిని తెచ్చి పెట్టుకుంటుంటే మన ప్రాంతము వారిలో నిరాస, నిస్పృహ ఏర్పడుతున్నదని మనవి చేస్తున్నాను. ఏదైనా ఒక యిండస్ట్రీ పెట్టినప్పుడు ఆ ప్రాంతము వారికే ప్రాధాన్యత యిస్తే బాగుంటుంది. మనసంహడ ఎక్కువ యిండస్ట్రీస్ ఏర్పాటుచేస్తే బాగుంటుంది. అక్కడ యింకా కొన్ని యిండస్ట్రీస్ స్థాపిస్తే బాగుంటుంది కార్వేటి నగరం చాలా ప్రఖ్యాతి గాంచిన పట్టణము, ఇప్పుడు ఆ పట్టణానికి ఏమి ప్రాధాన్యతలేకుండాపోయింది. ప్రత్యేకమైనటువంటిది ఏది చేయలేని పరిస్థితిలో వున్నాము

నేను శాసన సభ్యునిగా ఉన్నప్పుడు దీనిని తాలూకా హెడ్‌క్వార్టర్ చేయాలని ప్రయత్నం చేసినాను కాని సమయం తక్కువ కాబట్టి ఆ విధంగా చేయడానికి వీలులేక చేయలేదు మన ముఖ్యమంత్రిగారు యెన్నికలప్పుడు వచ్చినప్పుడు వారు కూడా 11-30a.m. ప్రమాణం చేసినారు కాంగ్రెసు వారు చేయలేదు తాము చేస్తామని ముఖ్యమంత్రిగారు కార్వేటినగరం వెళ్ళినప్పుడు చెప్పినారు. కాని యిప్పుడు తాలూకాలు కాకుండా మండలాలు చేస్తామంటున్నారు. దానికి బదులు అక్కడొక ఇండస్ట్రీని ప్రారంభించి అక్కడున్న నిరుద్యోగులకు కాని బలహీనవర్గాలవారికి కాని జీవన భృతిని యేర్పాటుచేస్తే బాగుంటుంది. అంతేకాకుండా మనమిత్రులు దాగారెడ్డిగారు చెబుతూ ఉంటారు ఈ ప్రభుత్వం చేసేవిధంగా ఉందంటే చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని. అంటే చెప్పేది ఒకటిచేసేది ఒకటి అన్నారు. అటువంటి పరిస్థితులకు దిగజారకుండా మీరేది చెబుతున్నారో అది చేస్తే బాగుంటుంది. మీరు యే ఉద్దేశ్యంతో ప్రజలకు వాగ్దానాలు చేసినారో వాటిని నెరవేరిస్తే బాగుంటుంది వాగ్దానాలు చేసి ప్రజలను యెంతకాలం నమ్మించగలరు. నిత్యావసర వస్తువుల పంపిణీ సక్రమంగా జరగడంలేదు. చాలామంది డీలర్స్‌ని అప్పాయింట్ చేసినారు ఆ డీలర్స్ నీతినిజాయితీగా ప్రవర్తించినప్పటికీ ప్రభుత్వాధికారులతో కాని అధికారులతో కాని సరిపడకపోతే అతన్ని హింసించడం జరుగుతున్నది. ఇటువంటి నిదర్శనాలు చిత్తూరు జిల్లాలో ఉన్నాయి. వారు ప్రజలకు యే విధంగా నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నారు? అది సక్రమంగా జరుగుతున్నదా? లేదా? సరిగా జరుగుతున్నప్పుడు ఆ డీలర్స్‌ను యెందుకు తీసివేయాలో అర్థం కాకుండా ఉంది. మనం శాసన సభ్యులము కాని, మంత్రివర్యులు కాని తాలూకా ఆఫీసులకు వెళ్ళి ఆ డీలర్స్‌ను తీసివేయమని చెప్పడం ఆ పరిస్థితికి దిగజారడం జరుగుతున్నదంటే ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. ప్రభుత్వం ఆ విధంగా జరగకుండా

జోక్యం చేసుకోవాలి. సబ్సిడీ జనతా చీరలు ప్రతివారికి సక్రమంగా అందడంలేదు. దీనిలో కూడా యింబాలన్సెస్ ఉన్నాయి. అవి ప్రతి ఒకరికీ యెవరయితే ఆర్థికంగా దెబ్బతిన్నారో ఆ బలహీనవర్గాల వారికి సక్రమంగా పంపిణీచేస్తే యింకా బాగుంటుందని మనవి చేస్తున్నాను. అంతేకాదు నగిరి పట్టణంలో కోఆప్టెక్స్‌లు యెప్పుడో శాంక్షన్ అయినాయి. కాని అవి యింతవరకు యే రూపం ధరించలేదు. అటువంటి వాటిని కూడా ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించి అక్కడ వారి ఆర్థికపరిస్థితులు మెరుగుపరచాలి. అంతే కాదు బడ్జెటు చూసినాము తెలుగుగంగకు మద్రాసు వారు రూ. 60 కోట్లు యిచ్చినారు. అది తప్ప యే ఒక నయాపైసా కూడా మన ప్రభుత్వం ఖర్చుపెట్టినట్లు లేదు.

మద్రాసువారితో మాట్లాడినప్పుడు యీ తెలుగుగంగ యెప్పుడు వస్తుంది? యింకా 2. 3 దశాబ్దాలుకయినా ఆ నీరు త్రాగుతామా అనే సందేహం వెలిబుచ్చినారు. దీనికి ఆర్థిక స్తోమత బాగా ఏర్పాటుచేయాలని చెప్పినారు. మన మిత్రుడు యేమన్నారంటే కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ యివ్వలేదు లేకపోతే యీ తెలుగు గంగ యెప్పుడో పూర్తి అయ్యేది మద్రాసుకు నీరు అందిచేవారమని అన్నారు ఇప్పటికీ కూడా మించిపోయింది లేదు. దీనిని తొందరగా పూర్తిచేస్తే మన ప్రాంతమే కాదు, యితర ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందడానికి, మద్రాసు రాష్ట్రానికి మంచినీరు అందించడానికి యిబ్బంది ఉండదు. కాని అందులో కొన్ని మార్పులు చేసి యీ కృష్ణా జలాలను నెల్లూరు జిల్లాలో, నాయుడుపేట, వెంకటగిరి, సూళ్ళూరుపేట ప్రాంతాలకే కాకుండా యింకా చిత్తూరు జిల్లాలో ఉన్న పుత్తూరు, చంద్రగిరి, నగిరి ప్రాంతాలకు తరలించి పుసస్థలీ నది ద్వారా ఆ వాటర్‌ను తీసికొనిపోతే బాగుంటుంది, ప్రభుత్వం దీనిని యిన్వెస్టిగేషన్ చేసి ఆ విధంగా నీరును తీసికొనిపోయి మంచినీరు యిస్తే, మన ఆంధ్ర రాష్ట్రం బాగుపడడమే కాకుండా మద్రాసు రాష్ట్రంలోని మిత్రులకు మంచినీరు యిబ్బంది లేకుండా ఉంటుంది ఇక మన రాష్ట్రంలో చేనేతకార్మికుల పరిస్థితి తమకు తెలియనిదికాదు ముఖ్యంగా నగిరి నియోజకవర్గంలో చేనేత కార్మికులు చాలామంది ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితి చాలా వెనుకబడి ఉంది. బడ్జెటులో కాని, గవర్నరుగారి ప్రసంగంలో కాని యీ చేనేత కార్మికులకు యెటువంటి సహాయం యిచ్చినట్లు లేదు. ఈ చేనేత కార్మికులు చాలా బీదవారు. ఈనాడు వారు పాత పద్ధతులలోనే కాయకష్టం చేసి బ్రతుకుతున్నారు. కనుక వారికి పవర్‌లూమ్స్ యేర్పాటుచేసి ఆ పవర్‌లూమ్స్ ద్వారా వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచి జీవన ప్రమాణాన్ని పెంచుతారని ఆశిస్తున్నాను. ఎందుచేతనంటే హేండులూం వీవర్స్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి పవర్‌లూమ్స్ యివ్వవలసి ఉంది. కేంద్రం నుంచి వచ్చిన పవర్‌లూమ్స్‌ను ఆంధ్ర రాష్ట్ర హేండ్‌లూమ్ డిపార్టుమెంటు వారు చేనేత కార్మికులు యెక్కడ ఉన్నారో అక్కడ వారికి కోఆపరేటివ్ చేసిన మీద కాని వ్యక్తిగతంగా కాని యిచ్చి బ్యాంకులు ద్వారా అప్పులు కలుగజేసి వారు తయారుచేసిన వెరైటీ ఆఫ్ క్లాత్‌కు

సరియైన మార్కెటింగు యేర్పాటుచేస్తే వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని మనవి చేస్తూ అధ్యక్షులు వారు యీ సమయం యిచ్చినందుకు అభినందనలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. వి. చిన అప్పలనాయుడు (బొబ్బిలి) : అధ్యక్షా, యీ సందర్భంగా ఆర్థిక శాఖామాత్యులు గారు ప్రవేశపెట్టిన అప్రాప్రియేషన్ బిల్లును సమర్థిస్తూ 2,3 విషయాలు చెప్పదలచుకున్నాను. మన ప్రభుత్వం యెన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. ఇకమీదట యింకా అధికమైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి చేయాలి. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా నుంచి, విశాఖపట్టణం నుంచి కొన్ని వెనుకబడిన తాలూకాలను కలిపి విజయనగరం జిల్లాను యేర్పాటు చేయడం జరిగింది. ఈ జిల్లా కేవలం వర్షాధారంగా ఉన్నటువంటి జిల్లా. ఎన్నో రకాలయిన నీటి వనర్లు ఉన్నాయి 1972-73లో ఆ నాడు ప్రభుత్వాలు వెంగళరావుసాగర్, జంఝావతి ప్రాజక్టులకు ఫౌండేషన్ స్టోన్ వేయడం జరిగింది. ఇవి రూ 10 కోట్లు, రూ. 15 కోట్లతో కూడిన ప్రాజక్టు. ఇంతతక్కువ వ్యయంతో కూడిన ప్రాజక్టులు 12 సంవత్సరములయినా నేటికి పూర్తి కాకుండా అశ్రద్ధ చేయడం జరుగుతున్నది. దీనికి గత రెండు సంవత్సరాలుగా కోటి రూపాయలు చొప్పున నిధిని మంజూరు చేయడం జరిగింది. ఈ నాటికి సగం పని కూడా పూర్తి కాకుండా ఉంది. కనుక యీ పూర్తి బడ్జెట్టులో యెక్కువ నిధులు కేటాయించి ఆ రెండు ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతున్నాను. గత సంవత్సరంలో ఒక రిజర్వాయర్ ప్రాజక్టు కూడా స్టార్ట్ చేయడం జరిగింది 7వ పంచవర్ష ప్రణాళిక లోపల రూ. 8 కోట్లతో దీనిని పూర్తి చేయాలని కోరుతున్నాను. మా బొబ్బిలి నియోజకవర్గంలో బొబ్బిలి, సీతానగరం చక్కెర కర్మాగారాలు ఉన్నాయి. ఇవి 7 సంవత్సరాల క్రిందట మూతపడే పరిస్థితి ఉండేది. ఆనాడు తాత్కాలిక ప్రాతిపదిక మీద ఎన్.ఎస్.ఎఫ్ వారి కంట్రోలులో యీ 8 సంవత్సరములలో నడిపించడం జరిగింది. 1984 సంవత్సరం జనవరి 6వ తేదీన ప్రభుత్వం దీనిని పూర్తిగా స్వాధీనం చేసుకోవడానికి పూజ్యులు రామారావుగారి కేబినేట్ లో నిర్ణయించడం జరిగింది. 5 మాసాలు అయినా కాని యెటువంటి చర్యలు తీసుకోలేదు. త్వరలోనే దీని విషయం పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

ముఖ్యంగా మా ప్రాంతము విజయనగరంలో "కోరాడు" జాతి అని ఒకటి వుంది. అతి సామాన్యమైన జనం వారు. వీరిని ఏ కులంలోకి చేర్చుకోలేదు. ఎన్నోసారలు ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. ఎస్.టి. ల క్రింద చేర్చుతామని అన్నారు కానీ చేయలేదు. బి. సి. 'ఎ' లోగాని, ఎస్. సి. లోగాని ఏది వీలుగా తోస్తే ఆ కమ్యూనిటీలో చేర్చాలి. చేర్చనందువల్ల వారి పిల్లలను చదివించుకోలేనట్లు ఓ.సి. లో ట్రీట్ చేస్తున్నారు. విద్యా

విధానములో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వము చేపట్టింది గ్రామ స్థాయిలో వున్న విద్యా విధానము 1:40 రేషియో ప్రకారం ఉపాధ్యాయుల సంఖ్య వుండటం లేదు. అందువల్ల గ్రామ స్థాయి పాఠశాలలు చాలా యిబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కనుక ఆ రేషియో ప్రకారం తక్షణం ఉపాధ్యాయులను చేయవలెనని కోరుతున్నాను.

పాడి పరిశ్రమ తీసుకొంటే పాలకు తక్కువ రేటు వుంది. ఇటీవలం ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి గారు పాల రేటును పెంచారు ఇది కూడా చాలదు ఏది పెంచినా నేరుగా రైతుకే ముట్టుతుంది. దానిని ఇంకా ఎక్కువ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె చంద్రశేఖర రావు (సిద్దిపేట): అధ్యక్షా, ఆర్థిక శాఖా మంత్రి గారు ప్రవేశపెట్టిన ఎప్రాప్రియేషన్ బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ సందర్భంగా కొన్ని విషయాలు మనవి చేయదలచుకొన్నాను. గతములో ప్రభుత్వం చెప్పిన సంక్షేమ కార్యక్రమాలకు మరింత హెచ్చు నిధులు కేటాయించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ సందర్భంగా బలహీన వర్గాల యొక్క గృహనిర్మాణాల విషయంలో కొంత మంది పెద్దలు ఆవేశనిగా విమర్శిస్తున్నారు. గత అనేక సంవత్సరాలు తరబడి, చాలా తక్కువ మొత్తాలతో కట్టిన పద్ధతిలో అపహాస్యంగా రూ. 1000 ల యింటికి కేటాయించారు. ఇప్పుడు సహృదయంతో చేపట్టిన కార్యక్రమాన్ని సరిగ్గా లేదని అనటం బాగు లేదు. లోగడ ప్రభుత్వాలు నిర్మించిన 30 గ్రామాలలో మొన్న ఎన్నికలలో లలో తిరుగుతున్నపుడు, 30 గ్రామాలలో ఆ ప్రతి ప్రభుత్వాల కాలంలో నిర్మించబడ్డ పాకలు మట్టం అయ్యాయి గౌరవ సభ్యులు, ఏదయినా మంచి కార్యక్రమం ప్రభుత్వము చేపట్టినపుడు హర్షించాలి.

విద్యుచ్ఛక్తి విషయంలో చాలా మంది పెద్దలు మనవి చేశారు మా జిల్లాలో పెద్దపెద్ద నదులు లేవు. వున్నటువంటి మంజీరా మంచినీటి సరఫరాకు వాడుతున్నారు. ఎక్కువమంది రైతులు భూగర్భ జలాల మీద ఆధారపడి వున్నారు. ఆనాడు ఇందిరా గాంధీ గారు పార్లమెంటు సభ్యులుగా రావడం, వచ్చినపుడు 100 శాతం గ్రామాలు ఎలిక్ట్రిఫయి చేయాలని, ప్రతి గ్రామానికి ఒక్కొక్క ట్రాన్స్ ఫార్మర్ 100 శాతం చేయాలని వారు అన్నారు. ఈనాడు చాలా గ్రామాలలో కరెంటు వేయాలన్న పోల్స్ లేవు. మెటీరియల్ కోసము చాలా మంది జవాబు కష్టపడుతున్నది. 210 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని పెంచాలని ప్రభుత్వము యొక్క నిర్ణయానికి చాలా సంతోషము. మెటీరియల్ విషయంలో చాలా వీక్ గా వున్నాయని అనుమానంగా వుంది. దీనికి సపరేట్ బోర్డు పెట్టి, పోల్స్ వగైరా సక్రమంగా కావలసిన చోట త్వరితాంగాదికి వేయ్యాలి.

రైతాంగానికి గత ప్రభుత్వములో ఇస్యూ చేయబడిన పాస్ బుక్స్‌లో యింకొక రైతుయొక్క భూముల విషయం వ్రాయబడి వున్నాయి. అస్తవ్యస్తంగా వున్నాయని అన్నారు. వాటిని నిర్మాణాత్మకమైన పద్ధతిలో చేపట్టి, ఏ రైతుకు సంబంధించిన భూమిని ఆ రైతు పాస్ బుక్‌తో సర్వే నెంబరుతోటి వివరంగా వ్రాసేటట్లు చూడాలి. అపుడే ఎక్కడకు పోయినా బ్యాంకులో అప్పు దొరకదానికి వీలుంటుంది. ఈ సౌకర్యాన్ని రైతాంగానికి కలుగజేయాలని, ఇది చాలా ముఖ్యమైన విషయంగా పరిశీలన చేయాలని కోరుతున్నాను. నా నియోజక వర్గంలో సిద్ధిపేటలో నాలుగు సంవత్సరాల నుండి 83 ట్రాన్స్‌ఫార్మర్స్ ఇప్పటికీ మంజూరు కాలేదు. సత్వరం సరఫరా చేయటం కోసము విజ్ఞప్తి చేస్తున్నాను. హైలెవెల్ ఛానెల్స్ ద్వారా నీటి సరఫరా చేస్తామని అన్నారు. వెనుకబడిన మెదక్ జిల్లాకు సేద్యపు నీరు తక్కువగా లభిస్తున్నది. ముందుగా రావలసిన పోచంపాడు కెనాల్ నీరు, ఆనాడు వున్న పెద్దలు మాకు అన్యాయం చేశారు. ఆనాడు మాకు రావలసిన రాయితీ రాలేదు. మా జిల్లాలో నిరుద్యోగ సోదరులు చాలా బాధపడుతున్నారు. సంగారెడ్డి సిద్ధిపేటకు 160 కి. మీ దూరంలో వుంది. పేద పిల్లలు అంత దూరం వెళ్ళి ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీలో రిజిస్టరు చేయాలన్న ఎంత కష్టంతో కూడుకొన్నదో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వము వారు దయచేసి సిద్ధిపేటలో ఒక సబ్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

పాలశీతల కేంద్రమును ఏర్పాటు చేశారు. భవన నిర్మాణం కూడా అయింది మెషినరీ వచ్చింది. 1-2 సంవత్సరాలయింది. మెషినరీ యూజ్ చేయకపోవడంవల్ల రస్ట్ పట్టింది. లక్షల రూపాయలు దుర్వినియోగం అవడం మంచిదికాదేమోనని అంటున్నాను. దాన్ని కూడా ప్రభుత్వము సత్వరమే ఫంక్షన్ అయ్యేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను. సబ్సిడీ రైస్ రూ. 2 లకు కేజీ పథకం చాలా మంచిదే. కాని గ్రామాధికారుల ద్వారా కార్డుల పంపిణి సరియైన పద్ధతిలో జరుగలేదు కనుక కార్డులను తిరిగి సరియైన పద్ధతిలో ఇస్యూచేసి అర్హులకు బియ్యం అందేలా చూడాలి. సమాజంలో ఏ వర్గానికి సహాయం అందాలో వారికి అందేలా పార్టీ విభేదాలు మాని ప్రతిపక్ష సభ్యులు ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై నిర్మాణాత్మకమైన సలహాలను ప్రభుత్వానికి అందించాలని కోరుతున్నాను. ప్రభుత్వము దానిని సహృదయంతో అంగీకరించాలని మనవి చేస్తున్నాను. ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహారావు (బన్సువాడ) :- అధ్యక్షా, ఎన్నో ప్రాజెక్టులు యీ రోజున రాష్ట్రంలో ప్రారంభించాలంటే కోట్లాది రూపాయలు కావాలి. అయితే దానికి ఒక మార్గం ఉంది. ఈ రోజున ఎపుడో నిజాము కాలంలో కట్టిన ప్రాజెక్టులను గుచేసుకుంటే వాటిని పునర్జీవింప చేసుకుంటే మనకు చాలా ఆదాయం కలిసి వస్తుంది

అంతేకాకుండా కొత్త ప్రాజెక్టులను నిర్మాణం చేసుకోవడానికి ప్రణాళికలో యింకా డబ్బు వెచ్చించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. కొన్ని చోట్ల గండ్లు పడిన కట్టలు, చెరువులు రిపేర్ కాకుండా అట్లాగే ఉన్నాయి. వాటిని అన్నింటినీ పునర్జీవింప చేస్తే అనేక గ్రామీణ ప్రాంతాలలో యీ చెరువులు నిండి వ్యవసాయానికి, త్రాగే మంచి నీరు లభ్యం కావడానికి అవకాశం ఉంటుంది. కాని యీ చెరువులు రిపైర్ కాకుండా ఎన్నో అవకతవకలు జరిగాయి. రాష్ట్రంలో ఎన్నో చిన్న చిన్న ప్రాజెక్టులు కట్టడం జరిగింది. ఈ ప్రాజెక్టు క్రింద ఎంతో భూమి సాగు కావాలి. కాని అది సాగుకావడంలేదు. ఉదాహరణకు రాజోలిబండ ప్రాజెక్టు క్రింద 200 ఎకరాలు వ్యవసాయం జరుగవలసి ఉంటే కేవలం రెండు ఎకరాలు మాత్రమే సాగు అవుతున్నది. అందుకు కారణం ఏమిటో తెలియదు. ఈ విధంగా జరగడానికి కారణం ఇదివరకు కాంగ్రెసు వారి హయాములో డబ్బు చాలా దుర్వినియోగం జరిగింది. ఇపుడు యీ తెలుగుదేశం ప్రభుత్వం దానిని సరి చేయాలి. ఈ రోజున కరువు గ్రామీణ ప్రాంతాలలో విలయతాండవం చేస్తోంది. ఎక్కడ చూచినా రిజర్వాయర్లలోని నీరు బాగా అడుగుకుపోతున్నది. అందువల్ల యీ పిల్ల కాలవల చివరన ఉన్న మైలెండు భూములు సాగు కాకుండా పోతున్నందువల్ల గ్రామాలలో పంటలు లేక కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ ప్రాజెక్టులు బాగుచేయడానికి సంవత్సరానికి 5, 10 లక్షల రూపాయలు కేటాయిస్తే ఆ డబ్బు ఎక్కడికి పోతున్నదో ఎవరికీ తెలియడంలేదు. ఇదివరకు కాంగ్రెసు పరిపాలనలో డబ్బు అంతా కూడా కంట్రాక్టర్లు తినేశారు. కాని యీ ప్రభుత్వం వచ్చిన తరువాత అది వారికి కుదరడం లేదు. కాబట్టి యిపుడు యీ కాలువలు మరమత్తు చేయకపోతే నిజామాబాదు జిల్లా అంతా కూడా కరువు ప్రాంతంగా మారిపోతుంది.

తరువాత 10 సంవత్సరములనుంచి రైతులు అందరూ ఎంతో ఆందోళన చేసినా ఒక డిస్ట్రిబ్యూటరీ కెనాల్ కూడా మరామత్తు చేయకపోవడం ఘోరంగా ఉంది. ఇట్లా ఎందుకు జరుగుతున్నదో ఏది అడ్డం వచ్చిందో తెలియదు. ఈ మరమ్మత్తులు జరగక పోవడంవల్ల సుమారు రెండువేల ఎకరాలకు నీరు అందక రైతులు నానా కష్టాలు పడుతున్నారు. ఏదో రు. 500 కోట్లు, 800 కోట్లు వెచ్చించి భారీ ప్రాజెక్టులను ప్రారంభించి డబ్బులేక వదిలివేసేకంటే ఉన్న చిన్న వనరులను మరమ్మత్తు చేసుకుంటే మంచిదని నేను అనుకుంటున్నాను. వారు చెప్పినట్లు సింగూరు ప్రాజెక్టు పని పూర్తి అయితే కూడా నీరు లభ్యం కావడానికి చాలా అవకాశం ఉంటుంది. ఆ సింగూరు ప్రాజెక్టు ఎంతో ప్రయోజనకరమైన ప్రాజెక్టు. అట్లాగే దశాబ్దిగా నిర్మాణం కాకుండా నిజాముసాగర్ ప్రాజెక్టు ఉంది. కాబట్టి యీ ప్రాజెక్టు నిర్మాణాలకు ఎక్కువ నిధులు కేటాయించవలసిందిగా ఆర్థికమంత్రిగారిని కోరుతున్నాను. అంతేకాకుండా నదీ తీరాలలో

ఉండే గ్రామాలలో సాగును వీలుగా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రారంభించాలి. దానివల్ల మెట్ట ప్రాంతాలలో ఉండే పొలాలు కూడా సాగుచేసే వీలు కలుగుతుంది. గోదావరి నదీ తీరంలో ఆ విధంగా లిఫ్ట్ ఇరిగేషన్ చేయడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఈ రోజున ఉద్యోగాలు దొరకక చదువుకున్నవారు కూడా మలపుల మాడిపోతున్నారు. ఇపుడు యీ సింగరేణి గనులను మన రాష్ట్రంలో అభివృద్ధి చేస్తే అందులో సంవత్సరానికి కనీసం 50 వేలమందికి ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది. ఇపుడు కేంద్ర ప్రభుత్వము వారు యిచ్చిన డబ్బును సద్వినియోగం చేయకుండా దుర్వినియోగం చేస్తున్నారు. అటువంటి పరిస్థితులలో దుర్వినియోగం చేసే అధికారులను శిక్షించే అవకాశం యీ ప్రభుత్వానికి ఉంది. కేంద్ర ప్రభుత్వం వారు యిచ్చే డబ్బు వినియోగించి తెలంగాణాలోని అనేక ప్రాంతాలలో పరిశ్రమలు స్థాపించి యీ ప్రాంతాలను అభివృద్ధి చేయవచ్చును. ఇపుడు సింగరేణి కాలరీస్ మేనేజిమెంటును సరిగా దిద్దకపోతే మనవ గనుల ద్వారా చాలా నష్టం వచ్చి నష్టాలుపాలు అవుతాము.

కాబట్టి యీ సింగరేణి కాలరీస్ మేనేజిమెంటును బాగు చేయడానికి ఒక కమిటీని వేసి వారు ఏమి చేస్తున్నారో, ఎందుకు ఉత్పత్తి పడిపోయిందో పరిశీలన చేయించాలని కోరుతున్నాను. ఇపుడు బొగ్గు కొరత చాలా ఉంది. ఉత్పత్తి కూడా పడిపోతున్నది. కొత్తగనులను ప్రారంభించి బొగ్గును వెలికిదీయడానికి ఏమీ ప్రణాళికలు తయారుచేయడం లేదు. ఈ విషయాలన్నీ ఆర్థిక మంత్రిగారు పరిశీలన చేయించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :- అధ్యక్షా, యీ అప్రోప్రియేషన్ బిల్లును కనుక క్షుణ్ణంగా పరిశీలిస్తే గతసారి మనము ఏసెంబ్లీలో పాస్ చేసిన బడ్జెటును యిక్కడ పాస్ చేసిన తరువాత ఫైనాన్స్ డిపార్టుమెంటువారు ఆ పద్దులను మార్చడము జరిగింది. అట్లా చేయడానికి వారికి అధికారం ఉందా ? ఒకవేళ వారికి అధికారం ఉందనుకున్నా దానికి కూడా కొంత లిమిట్ ఉంది. ఎందుకంటే యిక్కడ మనము పాస్ చేసే బడ్జటు ఒక రకంగా ఉంటుంది. కాని వారు ఎక్స్‌పెండిచర్ చేసేది మరొక రకంగా ఉంది. ఇపుడు మనము యీ గృహనిర్మాణ పథకాలకు ఎక్కువ డబ్బు యిస్తున్నాము. అదే రకంగా అగ్రికల్చర్ ఇరిగేషను పద్దులకు కూడా ఎక్కువ మొత్తాలు కేటా ఇస్తున్నాముకాని యీ పద్దులమీద గితసారి ఏ విధంగా గవర్నమెంటు ఖర్చు చేసారు అనేది చూస్తే మనకు ఏమి జరుగుతోందో అర్థం అవుతుంది. మనము పరిశ్రమల గురించి గత సారి బడ్జటులో రు. 580.56 లక్షలు కేటాయిస్తే దానితో రు. 237.67 లక్షలు ఖర్చు పెట్టాము. ఇపుడు రివైజ్ చేయబడిన బడ్జటులో ఖర్చు పెట్టడానికి వీలులేక తగ్గించుకున్నాము. అట్లా ఎందుకు తగ్గించాము. ఈ ప్రభుత్వం యువకులకు ఉద్యోగ అవకా

శాలు కల్పిస్తామని ఎన్నికలలో హామీలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో చిన్నతరహా పరిశ్రమలు రు. 69.2 లక్షలలో రు. 58.22 లక్షలు ఖర్చు చేసాము. ఇపుడు అయితే ఏదైతే గత ఎసెంబ్లీలో పాస్ చేసిన దానిని వర్గించారో ఆ డబ్బును వచ్చే సంవత్సరానికి వెచ్చించేలా ప్రణాళికలు వేసుకుంటే ఇ డస్ట్రీసు మన రాష్ట్రంలో అభివృద్ధి చేసుకో గలుగురాము. కాని యిపుడు అటూగ జరగడంలేదు.

ఇక ఇర్రిగేషన్ విషయంలో చూస్తే రు. 6344.17 లక్షలు గత అసెం
12-00a.m. బ్లీలో కేటాయించారు. ఖర్చు పెట్టి ది రు. 6658.71 లక్షలు మాత్రమే. ఈ రకంగా ఎందుకు చేయవలసి వచ్చి ది ? రాబోయే సంవత్సరానికి రు. 6658.71 లక్షలు ప్రపోజ్ చేశారు. ఎప్పుడైతే బడ్జెట్ ప్రపోజల్స్ పెడతామో అప్పుడే మనం ఎంత కేటాయించుకోవాలో, ఏ రకంగా ఖర్చు చేసుకోవాలో అసలునేది లేదా ? గత అసెం బ్లీలో అడిగాము. అగ్రికల్చరుకు ఒక కమిటీ, ఇరిగేషన్‌కు ఒక కమిటి వేస్తే ఆయా సబ్జెక్టులలో ఆసక్తి ఉన్నవారు మెంబర్లుగా ఉన్నప్పుడు, సభలో మాట్లాడడానికి అవకాశం లేని వారికి ఏ రకంగా చేస్తే బాగుంటుందో అనేది అధికార్లతో ముఖాముఖి మాట్లాడడానికి అవకాశం కల్పించాలి కేటాయించిన డబ్బు ఏ రకంగా వృధా కాకుండా చూడాలో కాని ఏదో న్యూమరికల్ నెంబర్లు వేసి చేయడం సరికాదు. లేజిస్లేచర్ పాస్ చేసిన బడ్జెట్ ప్రాపర్‌గా ఖర్చు కాకపోతే ప్రజల ద్వారా ఎన్నుకొన్న మనం సభకు అన్యాయం చేసినట్లు సభను తక్కువగా అంచనా వేసినట్లు అవుతుంది.

గృహ నిర్మాణం గురించి చాలా చెప్పారు. దానికి ఎంతో ఖర్చు చేస్తున్నట్లు చెబుతున్నారు. 1983-84లో గృహ నిర్మాణానికి కేటాయించిన దానికంటే తక్కువ ఖర్చు పెట్టడం అయింది. 1983-84లో రు. 51.06 లక్షలు కేటాయిస్తే ఖర్చు చేసింది మాత్రం రు. 49.46 లక్షలు. ఈ సంవత్సరం కేటాయింపు రు. 49.22 లక్షలు. ఈ రకంగా ఎందుకు ప్రపోజ్ చెయ్యాలి ? ఈ పరిస్థితులెందుకు వచ్చాయి ? అందుకే కమిటీస్ వేసుకొని సక్రమంగా చర్చించుమని చేస్తే ఈ అవకతవకలుండవు. ఈ బడ్జెటు చూస్తే, గత సంవత్సరం జరిగిన ఖర్చును చూస్తే, చెప్పేదొకటి, చేసేదొకటి అవుతోంది. ఆ రకంగా ఉండరాదు. ఈ అప్రోప్రియేషన్ బిల్లు విషయంలో మరొక సంగతి. గవర్నమెంటు ఉద్యోగులను కాన్ఫిడెన్సులోకి తీసుకోకుండా ఉండడం వలనే ఈ అవకతవకలు జరుగుతున్నాయి వారియొక్క జాబ్స్ పర్మనెంటుగా ఉంటాయో, ఎప్పుడు పోతాయో తెలియదు. 33 సంవత్సరాల సర్వీసుకు రిటైర్‌మెంటా, 35 సంవత్సరాల సర్వీసుకు రిటైర్‌మెంటా అనే ఆలోచనతోనే ఉన్నారు కాని ఈ ప్రభుత్వం మీద విశ్వాసం వుండి, ప్రభుత్వం ఉన్నన్ని రోజులుంటాము, 58 సంవత్సరాల వరకూ ఉంటామనే నమ్మకం లేదు. ఎక్కడకు వెళ్ళినా ఇదే చర్చ. తీసేసిన తరువాత ఏం చేయాలి,

చేయాల్సిన కార్యక్రమమేమిటి అనే దృష్టి ప్రభుత్వము చేసే మంచి పనులకి ఏ విధంగా సహకరిద్దాము, వాటి ఫలితాలను ప్రజలకు ఏ విధంగా అందచేసి, వారి మెప్పును పొందుదామనే ఆలోచన లేదు.

సుప్రీం కోర్టువారు మొన్నటి రిట్ పైన ఒక జడ్జిమెంటు ఇచ్చారు. గత సంవత్సరం 58 సంవత్సరాల నుండి 55 సంవత్సరాలకు తగ్గించారు. తిరిగి 58 సంవత్సరాలకు పెంచారు. ప్రభుత్వం ఈ రకంగా పదే పదే రిటైర్‌మెంటు వయస్సు పెంచడం వల్ల తగ్గించడం వల్ల మేము ఇచ్చే జడ్జిమెంటు కూడా మారుతూ వస్తుంది అన్నారు. ఆరకంగా లేకుండా చూడాల్సిందని కూడా వారు సలహా ఇచ్చారు. దానిని దృష్టిలో వుంచుకోవాలి. 58 సంవత్సరాలకే రిటైర్‌మెంట్ అని ఖచ్చితంగా చెప్పాలి. ఆ రకమైన హామీ ఈ సభ ద్వారా ఇవ్వాలి. అప్పుడే ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వంతో సహకరించి, చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు చేయూతనిస్తారు. లేకపోతే కార్యక్రమాల అమలు సరిగ్గా ఉండదు. ఎన్నికల సమయంలో 58 సంవత్సరాల నుంచి తగ్గించమని ముఖ్యమంత్రిగారు ఉద్యోగ సంఘాలతో జరిగిన ఒప్పందంలో ఖచ్చితంగా చెప్పారు. ఈ రోజు దానికి వారు వెనక్కి వెడుతున్నారేమో అనే అనుమానం వస్తుంది. ఈ అప్రోప్రియేషన్ బిల్లు సందర్భంలో రిటైర్‌మెంట్ వయసు 58 సంవత్సరాల నుండి తగ్గించమనే హామీని సభ ద్వారా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు) :- అధ్యక్షా, ప్రభుత్వ పాలసీ, ప్రభుత్వానికి ఉన్న బడ్జెటు రూపంలో చేపట్టడం జరిగింది. ఉన్న వనరులను బట్టి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను, రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను ఏ విధంగా అమలు చేయాలనేది ప్రభుత్వం చేయవలసిన పని ముఖ్యంగా మనం అసెంబ్లీలో కూర్చుని ఎన్ని చట్టాలు చేసినా, ఎన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తలపెట్టినా, వాటిని ప్రజల వద్దకు తీసుకువెళ్ళేది ప్రభుత్వ యంత్రాంగము, ఉద్యోగులే. అటువంటప్పుడు ఆ ప్రభుత్వోద్యోగుల ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటేనే మనం చేసే సంక్షేమ కార్యక్రమాల ఫలితాలు ప్రజలకు దక్కుతాయి. ఆ మేరకు ప్రభుత్వ ప్రజలకిచ్చిన హామీని సక్రమంగా నిర్వహించినట్లవుతుంది.

ప్రతిపక్షంలో వున్న మేము ప్రభుత్వ పక్షానికి కొన్ని సలహాలు ఇవ్వడం సహజం. వాటిని సహృదయంతో స్వీకరించి, మంచి చేయడానికి ప్రయత్నించాలి కానీ మేము ఇచ్చే సలహాలను పనికిరానివిగా అనుకుంటే పొరపాటు ముఖ్యంగా ఈ కిలో రెండు రూపాయల బియ్యం పథకం వల్ల చాలా తక్కువ మంది లాభం పొందుతున్నారు. దీనిని విస్తృత పరచాలి. అర్హత ఉన్న వారందరికీ ఈ స్కీమును విస్తృత పరచాలి. దాంతో పాటు ఈ పథకానికి కావలసిన అదనపు వనరులను కూడా సంపాదించుకునే ప్రయత్నం

చెయ్యాలి. ప్రభుత్వానికి నా తరఫున మా పార్టీ తరఫున ఈ ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో సహకారం ఉంటుందని మనవి చేస్తున్నాను. వ్యవసాయ కార్మికుల కోసం పెన్షను పథకం గురించి గవర్నరుగారి ప్రసంగంలో చెప్పడం జరిగింది.

నిజంగా ఈరోజు సమాజంలో ఎవరయితే అవసరానికి కోరుతున్నారో ఎవరికయితే అవసరమున్నదో, ఆ ప్రజలను మనం ఆదుకోవాలి. తెలుగుదేశం పార్టీ ప్రజలకిచ్చిన వాగ్దానాలను సక్రమంగా అమలుపరచి వారికి మేలు చేయడమే ప్రభుత్వం యొక్క బాధ్యత. ఈ సంక్షేమ కార్యక్రమాలను విస్తారపరచండి. అవసరమయితే వనరులను సంపాదించడానికి మీతోబాటు మేముకూడా ఉన్నాం. రాష్ట్రానికు కావలసిన వనరులను సంపాదించడానికి మేముకూడా సహకరిస్తాము. అనేక విషయాలలో ఈ బడ్జెటులో మైనారిటీలను ఎలాట్‌మెంటు సరిగా జరగలేదు.

శ్రీ పి. మహేంద్రనాధ్ :- నిన్న నేను స్టేట్‌మెంటు చదివినప్పుడు చెప్పానండి. కులీ కుతుబ్‌షా కార్పొరేషన్‌కు రెండు కోట్లు ఇచ్చాము.

శ్రీ మహ్మద్‌జానీ :- కులీకుతుబ్‌షా ఒక్కటే మైనారిటీలకు సంబంధించింది అనుకుంటే పొరపాటు. వెనుకబడిన తరగతులకు, షెడ్యూలు జాతులకు, వేరేవారికి మీరు హెడ్డింగులతో బడ్జెటులో పొందుపరచారు. ఎట్లాయితే షెడ్యూలు తరగతులను చేసారో అలాగే మైనారిటీలకు సంబంధించి ఎక్కడా పొందుపరచలేదు. అలా మీ బడ్జెట్‌లో ఉంటే కనుక ఈ సభా ముఖంగా ఇప్పుడే నేను క్షమార్పణ కోరుకుంటాను. అలాంటిది నేను చూడలేదు. ఈ విషయం నేను ఫైనాన్సు మినిస్టరుగారి దృష్టికి తెస్తున్నాను.

సన్నకారు రైతాంగానికి కూడా కావలసిన పరిస్థితులు మీరు ఇచ్చినదానిలో సరిగా లేవు. గుంటూరునుంచి నేను ఈ సభకు రావడానికి బయలుదేరుతున్నప్పుడు నా కారును ఆపివేసి గుంటూరు జనరల్ హాస్పిటల్‌లో వి. ఆర్. సి. 2 ఇంజక్షన్సులేవు దీనివల్ల పట్టణంలో అనేకమంది ఇబ్బందులకు గురవుతున్నారు. ఏవిధంగానయినా ఈ విషయం సభలో రెయిజ్ చేయమని కోరడం జరిగింది. మెడికల్‌గా దాని సంగతి నాకు తెలియదు. ఇక్కడ మెడికల్ మినిస్టరుగారు ఉంటే దాని సంగతి పట్టించుకుని గుంటూరు ప్రజలకు మేలు చేయమని; వాటి కొరత తీర్చమని కోరుతున్నాను. నేను ఇంకొక విషయం మాత్రం చెప్పి నా ప్రసంగాన్ని ముగిస్తాను.

మన రాష్ట్ర బడ్జెటులో తెలుగుగంగ ప్రాజెక్టుకు అపరిమితమయిన ఇంపార్టెన్సు ఇవ్వడం జరిగింది. తప్పనిసరిగా అన్ని ప్రాజెక్టులకు ఇంపార్టెన్సు ఇవ్వవలసినదే. నా నియోజకవర్గంలోని గుంటూరు ప్రజలకు త్రాగడానికి నీళ్ళకు ఎంతో ఇబ్బంది పడు

తున్నారు. అక్కడి స్కీముకు 9.60 కోట్ల రూపాయలు ఎలాట్‌మెంటు జరిగింది. దురదృష్టవశాత్తుఅక్కడిప్రాజెక్టుకుసంబంధించికేటాయింపుసరిగాజరగలేదు. అధ్యక్షా, మీద్వారా నేను రిక్వెస్టు చేసేది ఏమంటే నన్ను ఎన్నుకున్న ప్రజలకు కనీసం మంచినీళ్ల ప్రొవైడ్ చేసేదానికి కృషి చేయవలసిన అవసరం ఉన్నది. ఆ మేరకు వాటర్ స్కీముకు సంబంధించి వనరులను వెంటనే గ్రాంటు చేస్తారని, నా ప్రజలకు మంచినీరు పోసిన వారవుతారని కోరుతున్నాను.

శ్రీ ఎం. కృష్ణారెడ్డి (జడ్చర్ల) :- అధ్యక్షా, 1985-86 సంవత్సరానికిగాను గౌరవ ఆర్థికమంత్రిగారు ప్రతిపాదించిన అప్రోప్రియేషన్ బిల్ రాష్ట్రాభివృద్ధికి దోహదకారిగా ఉన్నందున దానిని బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ముఖ్యంగా వ్యవసాయం, ఎలక్ట్రిసిటి, మంచినీటి సౌకర్యాన్ని గురించి ఈ మూడు విషయాల్లో చెప్పదలచుకున్నాను.

ముఖ్యంగా ఎలక్ట్రిసిటీ గురించి బడ్జెటులో ఎప్పటికప్పుడు కేటాయింపులు బాగానే జరుగుతున్నాయి కానీ ఇదంతా కూడా ఎక్కువగా జనరేటింగ్ స్టేషన్ల మరమ్మత్తులకు కానీ,కాలిపోయినట్రాన్స్‌ఫార్మర్స్ బాగుచేయడానికికానీ సరిపోతుంది. గ్రామాలలోరైతులకు ఎక్కువ సహాయపడడంలేదు. గ్రామాలలో మనంపోయి చూస్తే, వెనుకబడిన ప్రాంతాలను ఆలోచన చేసినట్లయితే ఎలక్ట్రిసిటీ విషయంలో కొన్ని టార్గెట్స్ ప్రతి జిల్లాలోనూ, ప్రతి తాలూకాలోనూ ఇస్తున్నారు. అవి ఏ రకంగా ఉంటాయో సరిగా అర్థం కావడంలేదు. ఈ రాష్ట్రాభి వృద్ధికికానీ, దేశాభివృద్ధికికానీ ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ఇరిగేషన్ సోర్సెస్ పైన ఆధారపడి ఉంటుంది టార్గెట్ ఫిక్స్ చేసేటప్పుడు పర్సెంటేజ్ ఆఫ్ ఇరిగేషన్ ఏరియా, ఏ డిస్ట్రిక్టులో తక్కువ ఉన్నదో, ఏ ప్రాంతాలలో తక్కువ ఉన్నదో దానిని ప్రపోర్షనేట్‌గా ఎలక్ట్రిసిటి సప్లయి ఎక్కువ చేయాలి. అలా చేస్తేనే అన్ని ప్రాంతాలకు వ్యవసాయోత్పత్తులు సరిగా చేసేదానికి అవకాశం ఎక్కువ ఉంటుంది. 200 కోట్ల రూపాయలు మన బడ్జెటులో కేటాయించారు. దానికి అదనంగా వేరే మార్గాలు అన్వేషించవలసిన అవసరం ఉంది. ఇంకా రు. 20 కోట్లు ఎక్కువచేసి వెనుకబడినప్రాంతాలలోభారీవనరులఅవకాశంతక్కువఉన్నదో, అటువంటి ప్రాంతాలలో బావులకు ఎలక్ట్రిసిటీకనక్షన్లుయివ్వాలనికోరుతున్నాను. వ్యవసాయఉత్పత్తి-మనభారతదేశంలోఆంధ్ర రాష్ట్రం వ్యవసాయ రాష్ట్రం. నూటికి 80 మంది వ్యవసాయంమీద ఆధారపడి ఉన్నారు. ఈ దేశాభివృద్ధికి 40 శాతం రాష్ట్ర ఇన్‌కమ్ వ్యవసాయంనుంచీ వస్తున్నది. దానిని అభివృద్ధి పరచడానికి ముఖ్యంగా భారీ వనరులే కాకుండా, మంచి సేద్యపు పద్ధతులద్వారా వ్యవసాయం అభివృద్ధి చేయవలసిన అవసరం ఉన్నది. మనకు కావలసిన ధాన్యం మనం పండించుకుంటూ, ఎక్కువ ఎక్స్‌పోర్టు క్రాప్స్ పండించాలి. అంతే రాష్ట్రాభివృద్ధి, దేశాభి

వృద్ధి ఎగుమతులమీద ఆధారపడి ఉంది. ఎగుమతిచేసే పంటలను గురించి గవర్నరుగారు ప్రసంగంలో తెలిపారు. సెరీ కల్చర్, గార్డెన్స్ పెంపకం ఎక్కువ చేయాలనివారు చేసిన సూచన చాలా హర్షించదగిన విషయం. సెరీకల్చర్‌కు ఫారిన్ ఎక్స్‌పోర్టు ఉన్నది తోటల అభివృద్ధిలో క్యాబినెట్ తీసుకున్నట్లయితే ఇంకా అనేక ఇతర దేశాలకు ఎక్స్‌పోర్ట్ చేయడానికి అవకాశం ఉంది. ప్లాంటేషన్ క్రాప్స్, అంటే కాఫీ, టీ కూడా ఎక్కువ చేసే దానికి అభివృద్ధి చెయాలి. టి అండ్ పి సిస్టాన్ని సరిగా పనిచేసేట్లు చూడాలి. అది సరిగా ఆశించిన ఫలితాలను ఇవ్వడంలేదు. దానిని మెరుగుపరచవలసిన అవసరం ఉన్నది. వ్యవసాయోత్పత్తులు 1957-58 సంవత్సరంలో 59 లక్షల టన్నులుండే 1983-84 నాటికి 118 లక్షల టన్నులకు చేరుకొంది. ఇది హర్షించదగిన విషయం. 1984-85లో ఇంకా తగ్గే అవకాశం ఉంది. అస్థవ్యస్థ పరిస్థితులవల్ల, అతి వృష్టి, అనావృష్టి, కరువుకాట కాలవల్ల వ్యవసాయోత్పత్తి తగ్గే సూచనలు కానవస్తున్నాయి. రబీ పంట కూడా సరిగా లేదు. ఆ విషయంలోకూడా శ్రద్ధ వహించాలి

నిన్న మొన్న పేపరులో చూసాను. తెలుగు గంగ మన హైదరాబాదు మీదుగా పోయే మాదిరి కార్టూన్స్‌చేసి దానిని విపరీతంగా వర్ణిస్తున్నారు. తెలుగుగంగకు హైదరాబాదుకు మార్గం ఉందోలేదో తెలియదుకానీ హైదరాబాదుకు కృష్ణా జలాలకు వచ్చేటట్లు చేసే అవకాశం ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని పెద్ద పెద్ద పట్టణాలద్వారా వనపర్తి, కొల్లాపూర్, అచ్చంపేట, నాగర్‌కర్నూలు, షాద్‌నగర్, జెడ్చెర్లమీదుగా హైదరాబాదుకు మంచినీరు తెచ్చుకునే అవకాశం ఉంది. తద్వారా ఇండస్ట్రీస్ అభివృద్ధి అయ్యేందుకు అవకాశం వుంది. ఈ విషయాలన్నిటిపైన సరయిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, నాకు మీరిచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ (ఇబ్రహీంపట్నం) :- అధ్యక్షా, మన రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులుగారు ప్రవేశపెట్టిన అప్రొప్రియేషన్ బిల్లును సమర్థిస్తున్నాను. ఈ ప్రభుత్వం కానివ్వండి, ఏ పార్టీ కానివ్వండి, దాని సిద్ధాంతాలేమయినా కానివ్వండి సామాన్య మానవుని కావలసిన అవసరాలను గుర్తించాలి, తరతరాలుగా భారతదేశాన్ని దోపిడీ విధానానికిగురవుతున్న పరిస్థితి ఏర్పడుతోంది. ఆనాడు రాజులు కానివ్వండి, నవాబులు కానివ్వండి, ఆ తరువాత బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కానివ్వండి సామాన్య మానవునికి కావలసిన అవసరాలు తీర్చకుండా తమ స్వార్థానికి ఉపయోగించుకొన్నారు. వారికి కావలసిన సంక్షేమ పథకాలు ఏ మాత్రం చూడడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి 30 సంవత్సరాలు దాటినా ఏ కొద్ది మందోఫలితాలను అనుభవించారు కానీ, మారుమూల గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు కావలసిన అవసరాల వైపు కన్నెత్తి చూడకుండా ప్రజలందరినీ నిర్లక్ష్యానికి గురిచేశారు. కాబట్టి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రెండు సంవత్స

రములలో ప్రజల కనీస అవసరాలను గుర్తించి, మన రాష్ట్ర నాయకులందరూ కలిసి తెలుగుదేశం పార్టీ ఏ విధంగా మారుమూల గ్రామాలలో వున్న ప్రజల వద్దకు చొచ్చుకు పోయి పార్టీని తరతరాలుగా ప్రజలలో ఎక్కడ నిలిచిపోతుందో అనే భయంతో సంక్షేమ పథకాలు ఏ మాత్రం కనబడడం లేదనే వారి యొక్క విమర్శ సరయినది కాదు.

హైదరాబాద్ చుట్టు ప్రక్కల వున్న ప్రాంతాలలో వున్న ఫ్యాక్టరీల వైపు కన్నెత్తి చూసినట్లయితే రంగారెడ్డి జిల్లాలో ఐ డి పి.ఎల్., హెచ్. ఎ. ఎల్. మరియు హెచ్.ఎం. టిల వంటి పలు రకాల కర్మాగారాలను స్థాపించారు. ఇందుతో తెలంగాణా ప్రాంతం వారికి ఉద్యోగ రీత్యా ఎలాంటి సదుపాయాలను కల్పించకుండా వేరే రాష్ట్రేతరులకు సదుపాయాలు కల్పించారు. మన రాష్ట్ర నిరుద్యోగ సమస్య తీర్చలేదు. మెదక్‌లో వున్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీకో 10 వేల మంది వున్న ఇండియన్ విభాగాన్ని మద్రాసుస్టేట్‌కు తరలించారు. 39 మంది ఎం.పిలు మన రాష్ట్రంలో వున్నా దానిని గురించి కన్నెత్తి చూసి అయినా మాట్లాడలేదు. నిజంగా చాలా ఆశ్చర్యం కలుగుతుంది తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ కార్యక్రమాలు సబ్సిడీ బియ్యం, చేనేత చీరలు, దోవతులు గ్రామాలలో మంచినీటి ఎద్దడి, శాశ్వత గృహనిర్మాణ పథకం, రైతులకు కరెంటు స్లాబ్ సిస్టమ్, సహకార బ్యాంకులు, భూమి పన్నుల శిస్తు మాఫీ, మహిళల సంక్షేమం వంటి పథకాలు, మారుమూల వున్న గ్రామాలలోని ప్రజలు సైతం ఈ పథకాల గురించి హర్షిస్తున్నారు. ఈ పథకాల క్రింద 100 కోట్ల రూపాయలు కేటాయించినందుకు కూడా ప్రజల హర్షిస్తున్నారు. ఇంకా కొన్ని సంక్షేమ పథకాల వైపు ఈ ప్రభుత్వం దృష్టిసారించి సామాన్య మానవుని కనీస అవసరాల గురించి పట్టించుకోవాలని కోరుతూ నాకు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి) :- అధ్యక్షా, అప్రోప్రియేషన్ బిల్లుపై నేను మాట్లాడేది ఏమిదంటే మనం ఇంతవరకు మంజూరు చేసింది రూ. 1940, 50, 79, 200 ఖర్చు చేసినది రూ. 335,04,90,300 లు కాగా రెండు కలిపితే రూ. 2275,55.69,800 లను మనం ఇప్పుడు ఆమోదించబోతున్నాము. దీనివల్ల ఆ ప్రదేశానికి ఏమాత్రం కొరత లేదని చెప్పడానికి పై నిధిని పరిశీలిస్తే బైటపడుతుంది. ఇంత డబ్బు ధారావాహినిగా ఖర్చుచేస్తున్నప్పటికి దాని లాభాన్ని పేద ప్రజలు పొందకపోవడాన్ని గూర్చి మా నాయకులు మిత్రులు నాగేశ్వరరావుగారు తమ వివరణలో మా అభిప్రాయం కూడా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దృష్టికి కొన్ని విషయాలను తీసుకురావలసిన అవసరం వున్నది. ఇప్పటికి 257 కోట్ల, 74 లక్షల రూపాయలు లోటు బడ్జెటుతో మన కార్యక్రమాన్ని నడపబోతున్నాము ఇది ఓట్ ఆన్ అకౌంట్ మాత్రమే. నిజంగా ఇంత లోటుతో వ్యవహారం నడుపుకుంటున్నాము. చాలామంది మిత్రులు మాట్లాడినారు. ఈ

లోటుతో భయపడవలసిన పనిలేదు. కానీ ఇంత లోటు అయినా, ఎంతవున్నా ఎక్కువ సంపాదించినా, ఎక్కువగా ఖర్చుపెట్టినా దీని వలన పేద ప్రజలకు చేకూరుతున్నది, చేకూరుతున్నది ఏమిటనేది పరిశీలించకుండా సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం, అందువలన ఎవరూ చేయని పని మేము చేస్తున్నామని సంతోషపడుతూ వుంటే, ఆ పేద ప్రజలు పడుతున్న బాధలను గమనంలోకి తీసుకోకుండా, ఋణం కూడా సముద్రంలో కలసి పోతూవుంటే ప్రజలు ఏమనుకుంటారు? ప్రజలు ఏమయిపోతున్నారో సరిగ్గా గమనంలోకి తీసుకోకపోతే మాత్రం ప్రజలకు సంజాయిషీ చెప్పుకోవలసిన పరిస్థితి వుందని మనవిచేస్తున్నాను. ఈ విధానం మారాలి. డబ్బు లేదని కాదు, డబ్బు వుంది రైతు బ్రతకకుండా, బలపడకుండా పేదప్రజలబాగుచేసేవిధానం దేశంలోవుండనిస్తుంగా దేశములో రైతుపండించినపంటకుగిట్టుబాటుధర అర్ధాంత్వం చేయటంనిది ఈ ప్రభుత్వం చేస్తున్నదన్న మాటలువాలామంది చెబుతున్నారు. ఈనాడు ముఖ్యంగా మిరపకాయలు పండించిన రైతు పరిస్థితి గమనించండి. ఈనాడు మిరపకాయలు పండించిన రైతు నుండి క్వింటాల్ రూ. 650 లకు వ్యాపారస్థులు కొనుక్కొని తిరిగి వాటిని రూ. 1,650 లకు అమ్ముతున్నారు. మనం ఏమి చేస్తున్నాం? దానిని గురించి మనం ఆలోచిస్తున్న తీరు ఏమిటి? ఈ విధంగా జరుగుతూ వుంటే రైతు బ్రతికేది ఎలా? రైతులకు ఏమయినా న్యాయం చేస్తామా అనేది పరిశీలించాలి. అదే విధంగా చింతపండు రూ. 3-50 పైసలకు వ్యాపారస్థులు కొనుక్కొని ప్రజలకు అదే చింతపండును రూ. 16-00 లకు అమ్ముతున్నారు, ఈ విధంగా మధ్య దళారీలు దోపిడీలకు పాల్పడుతూ వుంటే ఇంక మనం చేసేది ఏమిటి? అదే విధంగా పల్లికాయలు క్వింటాల్ రూ. 410 లకు కొంటున్నారు, అలా కొన్న పల్లికాయలను కిలో రూ. 10లకు అమ్ముతున్నారు.అవి కిలో రూ. 8-00లకు అమ్మవలసినది. ఇది దోపిడి అవుతుందా, కాదా? రైతు బక్కపడి, చిక్కిపోతూవుంటే రైతుకు కనీసం వడ్డీ మాఫీచేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తల్లి దండ్రులగిలగిలే తప్ప బిడ్డకు బుక్క దొరకదని ఆ పద్ధతులలో మనం దీనిని కంట్రోల్ చేసే శాసనాలతో అనుగుణ్యమైన పద్ధతులను అన్వేషిస్తే నిరుద్యోగం పోతుంది. అప్పుడే రైతు కూలీలు బాగుపడేఅవకాశంవుంటుంది చేనేత చీరల గురించి మావాళ్ళు చాలామంది చెప్పారు. చేనేత వృత్తి పూర్తిగానిర్ధకంఅయిపోయి వాళ్ళుఇతరదేశాలకు వలస పోవలసిన దుస్థితికిదిగజారి పోయింది. వాళ్ళు భీమిడీకి పోయి బ్రతుకుతూవుంటేఅక్కడజరిగినఅల్లరులవల్లఅమాయకులు తమప్రాణాలను కోల్పోయితిరిగి మనదేశానికిచేతులుపట్టుకొనివస్తే మనం ఆదరించేస్థితిలో లేము మన దేశంలో 750ప్రాథమిక సహకార సంఘాలున్నాయి చేనేత సహకారసంఘాల ద్వారా వుత్పత్తి చేసే జనతా చీరలు జనతా వస్త్రాలుగా పంపకం చేయవలసివస్తున్నది. అది మనం ఇక్కడ నుండి తీసి పంపకం చేయక మద్రాసులో కొనుక్కొస్తున్నాం. మద్రాసులో కొనుక్కున్న ధోవతులు జోడీలు తిరిగి ఇక్కడ రూ.20లకు అమ్ముతున్నాం.

16 రూపాయలకు అమ్మవలసిన ధోవతులను 22 రూపాయలకు అమ్మడం వలన 6 రూపాయల సబ్సిడీని పేద ప్రజలకు చెందవలసిన దాన్ని మధ్య దళారీలు తీసుకుంటున్నారు. నేను ఋజువు చేయడానికి సిద్ధంగా వున్నాను. ధోవతులను కొన్నవారికి తిరిగి ఆరు రూపాయలు యివ్వవలసిన అవసరం వున్నది. ఈ విధంగా చేనేత దిగజారిపోతూ వుంది. ఇది అన్నగారు తలపెట్టిన దానికి వెన్నుపోటు కార్యక్రమంగా వుంది. దీన్ని పరిశీలించవలసి వుంది. గీత వృత్తి వారి గురించి మీరు మాట్లాడలేదు. దాదాపు పది లక్షల మంది ఆ వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్నారు. దీని ద్వారా సుమారు వంద కోట్ల రూపాయలు ప్రభుత్వ బొక్కసానికి వస్తోంది. ఈ అప్రాప్రియేషన్ బిల్లులో వీరి పరిస్థితులను మెరుగుపరచడానికి చేయవలసిన ఖర్చును చూపించలేదు. ఏదో వుద్యోగులకు కావలసింది తప్ప వీరి గురించి చూపడం జరుగలేదు. కొద్దిగా సాంఘిక సంక్షేమ పద్దుల క్రింద వుంటే ఉండవచ్చు. గత ప్రభుత్వం వీరికి రూ. 5,000 యిచ్చేది, దాన్ని పది వేల రూపాయలకు పెంచాలి. వీరికి కూడా వృద్ధాప్యపు పింఛను లభించే విధంగా శాసనం చేయవలసి దిగా కోరుచున్నాను ఇక రజక వృత్తి వారిని తీసుకుంటే గ్రామాలలో బట్టలు ఉతికేందుకు నీళ్ళు దొరకక రెండు, మూడు మైళ్ళు వెళ్ళి బట్టలు ఉతకవలసి వస్తున్నది. ఎంత ఇబ్బందులు పడుతున్నదీ చూస్తే గానీ తెలీదు. దోభీ ఘాట్సు గురించి గత ప్రభుత్వంతో పోరాడాము. కానీ పని జరుగలేదు. ఈ ప్రభుత్వమైనా చేస్తుందనే ఆశతో వున్నారు. ఈ అప్రొప్రియేషన్ బడ్జెట్‌లో ఎక్కడయినా మీరు పొందుపరిచారా అంటే ఎక్కడా కళ్ళపడడం లేదు. రజకవృత్తి, గీత వృత్తి, చేనేత వృత్తుల పరిస్థితి యిలా వుంది. యిలాంటి చేతి వృత్తులకు అనుగుణమైన వాతావరణం కల్పించకపోతే వీరు ముందుకు పోలేరు. ఇక మంచినీటి పరిస్థితిని తీసుకుంటే చాలా దారుణంగా వుంది. ముఖ్యంగా మాది కరువుకాటకాలకు ఆలవాలమైన మెట్ట ప్రాంతం. అక్కడ దాదాపు రెండు సంవత్సరాల క్రితం రిగ్గులు వేశారు కానీ పంప్‌సెట్సును యిప్పటివరకు అమర్చలేదు. ఆ దుస్థితి మనకు పడితే మంచినీరు యిచ్చే పరిస్థితి ఎలా వుంటుంది? నేను నిన్ననే పరిశీలించాను, మా ప్రాంతంలో పంటలు అన్నీ ఎండిపోతున్నాయి. బావుల్లో నీరులేదు, పంటలు ఎండిపోతున్నాయి. పరిస్థితులు ఇలా ఉంటే కరువుకాటకాల్లో వున్న ప్రజలు ధారావాహికంగా ప్రభుత్వం దగ్గరకి వచ్చే ప్రమాదము ఉంది. దీన్ని అరికట్టాలంటే తాత్కాలికంగా లిఫ్ట్ ఇరిగేషన్ అయినా చేపట్టాలి. కావాలంటే ఆ తరువాత పెద్ద స్కీమ్సును చేపట్టవచ్చు ప్రజలను తక్షణమే కాపాడాలి. ప్రజల ఆశలను వమ్ముచేస్తే వారు క్షమించరు. నాకు ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వడిపూడి ప్రభాకరరావు :- అధ్యక్షా, ప్రభుత్వం చూపించిన ఈ ఓవర్ డ్రాఫ్ట్ మరియు లోటు బడ్జెట్ బహుశా అపరిష్కృతం అనుకుంటున్నాను. కారణం

వారు తీసుకున్న అప్పులు క్రెడిట్ కాలంలో చూపించి కొంతవరకు ఫిగర్సును సప్రెస్ చేసినట్లు కనబడుతుంది. బ్యాంకర్సు బ్యాలెన్స్‌షీట్‌ను విండో డ్రెస్సింగ్ చేసినట్లుగా ప్రభుత్వం కూడా లోటు బడ్జెట్‌ను కొన్ని ఫిగర్సును సప్రెస్ చేసి ప్రజలు వంగారు పడ తారనే ఉద్దేశ్యంతో ఆ విధంగా చేశారనుకుంటాను. కేవలం ప్రభుత్వాన్ని విమర్శించా లనే ఉద్దేశ్యంతో కాకుండా వాస్తవిక దృష్టితో చెబుతున్నాను. మీరు చేసే ఖర్చులో కొంత నిర్మాణాత్మక కార్యక్రమాలకు ఖర్చు చేయండి. కేవలం ప్రజలకు తాత్కాలిక ప్రయోజనాల కోసం కాకుండా తిరిగి పునరాలోచన చేసి ఖర్చు చేయండని మనవి చేస్తు న్నాను. ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఏనాడూ లేని విధంగా యిన్ని వందల కోట్ల రూపా యల లోటు బడ్జెట్ పెడితే ప్రజలకు కావలసిన డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ ఏ విధంగా చేయగలం? గతంలో ఏ ప్రభుత్వంకూడా ప్రకటనల మీద 80 లక్షలు, లేదా కోటి రూపాయలకు మించి ఖర్చు చేయలేదు. ఈ ప్రభుత్వం సంవత్సరంలో సుమారు ఆరు, ఏడు కోట్ల రూపాయలను కేవలం పేపర్‌లో పబ్లిసిటీ గురించి ఖర్చు చేసిందంటే, అంత అవసరం ఏమి వచ్చింది? ప్రతి రోజూ ఫుల్ ఎడ్వర్‌టయిజ్ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? ఆ ఖర్చు అభివృద్ధి కార్యక్రమాల మీద చేస్తే బాగుండేది. నేను అంత పబ్లిసిటీ అవసరం లేదనుకుంటున్నాను. దీన్ని మీరు పునరాలోచన చేయాలి. తరువాత ఉద్యోగుల వయఃపరిమితి విషయం. ఎంతో మంది మిత్రులు చెప్పినట్లుగా సెక్రటేరియట్‌లోను, జిల్లాలలోను ఎక్కడ చూసినా ఉద్యోగస్థులు తమ నెత్తిన ఎప్పుడు ఏమి వచ్చి పడుతుందో, రాత్రికి రాత్రి ఎదైనా ఆర్డినెన్సు ద్వారా 33 సంవత్సరాలకు టోటల్ సర్వీసును కుదించి రిటయిర్ చేస్తారేమో అనే భయంతో వున్నారు. ఆ విషయం అభూతకల్పన కాదని మనవి. గతంలో 1983 లో రామారావుగారు ఆర్డినెన్సు ద్వారా ఉద్యోగుల వయఃపరిమితిని 55 సంవత్సరాలకు తగ్గించడం, ఒప్పందాలకు భిన్నంగా ఉద్యోగుల సర్వీస్ విషయంలో మార్పులు చేసినప్పుడు, సర్వీస్ నిబంధనలను సవరించవలసిన అవసరం మన రాష్ట్రంలోనే కాదు, భారతదేశంలోనే వుంది. మన దేశంలో అన్ని రాష్ట్రాలు ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయఃపరిమితిని 58 సంవత్సరాలకు పెంచాలని చూస్తున్నాయి మన కేంద్ర ప్రభుత్వం యూనిఫాంగా 60 సంవత్సరాలకు పెంచాలనే ఉద్దేశ్యంలో వుంది. మనషుల జీవన ప్రమాణం పెరిగింది. ఉద్యోగికి 55 సంవత్సరాలు నిండేటప్పటికి అతనికి పెండ్లి కాని కూతుళ్లు, ఉద్యోగాలు లేని కొడుకులు ఉండి బాధ్యతలు ఎక్కువగా ఉంటున్నాయి. పొరబాటున రిటయిర్ అయితే భుక్తి గడిచే పరిస్థితి లేదు. కాస్ట్ ఆఫ్ లివింగ్‌తో పోల్చినప్పుడు పెన్షనరీ ఎమూల్యుమెంట్సు చాలా తక్కువగా ఉంటున్నాయి. కుటుంబాలను నడుపుకోలేని భయంకర పరిస్థితిలో ఉద్యోగస్థులు ఉన్నారు. 1983 వ సంవత్సరం జరిగిపోయింది 1984 లో శ్రీ నాదెండ్ల భాస్కరరావుగారి మినిస్ట్రిలో స్టేటస్‌కోను రిస్టోర్ చేసి 58 సంవత్సరాలకు

తిరిగి పెంచటం, తరువాత మళ్ళీ భాస్కరరావుగారు దిగిపోయి రామారావుగారు వచ్చాక దాన్ని కన్‌ఫర్మ్ చేశారు తప్ప ఆయన 1883 లో చేసిన తప్పును సరిదిద్దుకోవడానికి ప్రయత్నం చేయలేదు. 1983-84 మధ్యలో వేల కొలది ఉద్యోగులు రిటైర్ అయినారు. న్యాయానికి రామారావుగారు ఒక రేషనల్ అప్రోచ్‌తో, హ్యుమానిటేరియన్ అప్రోచ్‌తో 1983-84 మధ్య రిటైర్ అయిన వారికి అవసరం అయితే ఫుల్ పెన్షనరీ బెనిఫిట్స్ ఇవ్వాలి. లేదా ఉద్యోగానికి అర్హులైన వారికి 55 సంవత్సరాలు నిండినవారికి 58 సంవత్సరాలవరకు ఉద్యోగాలు యివ్వాలి. ఏది అయినా సముచితమేనని మీకు మనవి చేస్తున్నాను.

నిజాము కాలములో కాని మరొక ప్రభుత్వ కాలములో కాని ఎప్పుడైనాసరే ఇటువంటి మార్పును తీసుకువచ్చినపుడు ఉద్యోగులకు అవకాశమిచ్చి చేయడం జరిగేది. సర్వీస్ కండిషన్స్, పెన్షన్, ఎమాల్యుమెంట్స్ ఎఫెక్ట్ కాకూడదు, ఈ కండిషన్స్‌కిలోబడి వుండాలని సివిల్ సర్వీసెస్ రూలు నంబరు 2 లో వుంది. కాబట్టి ఎట్టి పరిస్థితులలోను 30 సంవత్సరాల సర్వీసుకాని, 33 సంవత్సరాల సర్వీసు అని లేకుండా 58 సంవత్సరాల లోపల రిటైర్‌మెంట్ అనే ఆలోచనను ఎంటర్‌టెయిన్ చేయకుండా వుంటామని స్పష్టమైన అనౌన్స్‌మెంటును ప్రభుత్వం చేయకపోతే ఈనాడు లక్షల ఉద్యోగుల మనస్సులలో భయాన్ని కలుగచేసి ఎఫిషియెన్సీని పాడు చేయడమే కాకుండా చాలమంది మానసిక వ్యధతో గుండె ఆగిపోయే పరిస్థితి కన్పిస్తోంది. ఈ భయాన్ని పోగొట్టడానికి ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేయాలి. ఈనాడు సమాజములో గణనీయమైన వృత్తి విద్యతో బ్రతికేవారు నేత పనివారు. భార్య, భర్త, పిల్లలు రాత్రి అనక, పగలు అనక రోజుకు 8 గంటలతో సంబంధం లేకుండా రోజుకు 15 గంటలు పనిచేసినా రు 10/- లు కూలి గిట్టుబాటు అయ్యే పరిస్థితి కన్పించడంలేదు. కాస్ట్ ఆఫ్ లివింగ్ పెరిగిన పరిస్థితులలో ఈ వృత్తిపైన జీవించే పరిస్థితి కష్టముగా వుంది. ఇక్కడ జీవనం నడవక భివాండీ ప్రాంతాలకు పోతే అక్కడ వస్తున్న మతకలహాలవల్ల అక్కడ వుండలేక తిరిగివచ్చి భిక్షాటన చేసుకొనే పరిస్థితి ఏర్పడింది. వారికి నూలును సబ్సిడీ ధరకు సరఫరా చేయాలి. రంగులుకాని, కెమికల్స్ కాని సబ్సిడీ ధరలకు యిచ్చి వారిని ఆదుకోవలసిన అవసరం వుంది. వారి కష్టనిష్టురాలు ఆలోచించాలి. అవసరమైతే వీరి దుస్థితి ఏమిటనేది పరిశీలించడానికి ఒక కమిటీని వేయాలి. ఇర్రిగేషన్ విషయం. ఈనాడు రు. 2/ లకు కిలో బియ్యం ఇస్తున్నామని ఎంతో ప్రచారము చేసుకొనగలిగిన అవకాశం ఎందుకు వచ్చింది? ఆనాడు ప్రభుత్వములలో వున్న నెహ్రూగారుగాని, ఆ తరువాత వచ్చిన ప్రధాన మంత్రులుకాని ఇర్రిగేషన్‌కు ఎక్కువ ప్రాధాన్యమిచ్చి అనేక ప్రాజెక్టులను పూర్తిచేసి కొన్ని లక్షల ఎకరాలలో పంట పండే పరిస్థితి తీసుకువచ్చారు. లక్షల టన్నుల పంట పండుతోంది. దానివల్ల రు. 2/ ల

కిలో బియ్యం యివ్వగలిగాము. రోజు రోజుకు జనాభా పెరుగుతున్నది. ఇప్పుడున్న ఆయకట్టులో పండే పంటలు ఇవాళవున్న జనాభాకు సరిపోతుంది. కొద్ది సంవత్సరాలయ్యేసరికి పెరుగుతున్న జనాభా అవసరాలు పెరుగుతాయి. పండే పంట స్థిరముగానే వుంటుంది. పెరిగే జనాభాను దృష్టిలో పెట్టుకొన్నపుడు - ఇప్పుడున్న ప్రాజెక్టులు నాగార్జునసాగర్, శ్రీశైలం, పోచంపాడు మొదలైన ప్రాజెక్టులకు తగినన్ని ఫండ్స్ ఎలాట్ చేసి, అవి పూర్తి అయి ఉత్పత్తినిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. రాబోయే కొద్ది సంవత్సరాలలో కన్పించని ప్రమాదం ఏర్పడుతోంది. ఈ ప్రాజెక్టులకు తగినన్ని ఫండ్స్ యిచ్చి వెంటనే పూర్తి చేయడానికి ప్రయత్నం చేయాలి. నిన్న ముఖ్యమంత్రిగారు సమాధానమిస్తూ ప్రారంభంలో 700 కోట్లు అన్నా 1500 కోట్లకు పోతుంది అన్నారు. 1500 కోట్లు కావచ్చు. ప్రతి ప్రాజెక్టును సెంట్రల్ ప్రాజెక్టుగా తీసుకోవాలని రిపీటెడ్‌గా చెప్పడం కన్నా స్వయంకృషితో ప్రయత్నంచేసి ఈ ప్రాజెక్టులకు ఇతర దేశాలనుంచో, వరల్డ్ బ్యాంక్‌నుంచో లోన్ తీసుకువచ్చే ప్రయత్నం చేయాలి. ఆ రకమైన ఇనీషియేటివ్ తీసుకొనవలసిన అవసరం వుంది. శ్రీశైలం ప్రాజెక్టును పూర్తిచేయాలనుకొన్నపుడు ఆనాడు ముఖ్యమంత్రిగావున్న వెంగళరావుగారు ఇనీషియేటివ్ తీసుకొని అరబ్ దేశాలవారిని ఆహ్వానించిలోను తీసుకురావడానికి ఎక్కువైన కృషి చేశారు. తరువాత వారు పదవినుంచి దిగిపోవడం, వారి ప్రయత్నం నీరుగారిపోవడం జరిగి వుండవచ్చు. ఈ ముఖ్యమంత్రిగారు కూడ ఇనీషియేటివ్ తీసుకొని ఏ అరబ్ దేశాల నుంచో లోను తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి. ఎంతసేపూ కేంద్రం తీసుకోవాలని చెప్పినంతమాత్రాన ఉపయోగము వుండదు. కేంద్రం దృష్టిలో మన ఒక్క - రాష్ట్రమే కాదు. అనేక రాష్ట్రాలు వున్నాయి. తెలుగుగంగ ప్రాజెక్టు పూర్తిఅయితే లోయర్ కృష్ణా డెల్టా ప్రాంతపు రైతులకు నీరు తగ్గే అవకాశం వుంది. పోలవరం ప్రాజెక్టునుంచి కృష్ణాజిల్లాకు నీరు డైవర్ట్ చేస్తే లోయర్ కృష్ణా డెల్టాలోవున్న రైతులకు కొంతనీరు సప్లిమెంట్ చేయడానికి అవకాశం వుంటుంది. గోదావరి లెఫ్ట్ బ్యాంక్‌నుంచి విశాఖపట్నం స్టీలు ప్లాంటుకు నీరు ఓపెన్ ఛానల్‌ద్వారా తీసుకువెడితే అప్‌లాండ్ ఏరియాలు పెద్దాపురం, తుని, అనకాపల్లి, ఎలమంచిలి ప్రాంతాలలో అనేక గ్రామాలకు మంచినీటి సదుపాయాన్ని కల్గించడమే కాకుండా సాగుకు నీటిని యిచ్చే అవకాశం వుంటుంది. ఈ ప్రాజెక్టు గురించి కేంద్రముమీదకు నెట్టకుండా మనమే ఇనీషియేటివ్ తీసుకోవడం అవసరం. గోదావరి బరాజ్ నిర్మాణం అయిపోయి చాల రోజులైంది. రిమోట్ కంట్రోల్ సిస్టమ్‌కు సంబంధించినవి జర్మనీనుంచి దిగుమతి చేసుకోవడం జరిగింది. షట్టర్స్‌ని ఫిక్స్‌చేసి రిమోట్ కంట్రోల్ సిస్టమ్‌ని ఆపరేట్ చేయడానికి ఆలస్యము చేస్తున్నారు. దానివల్ల రెండవ పంటకు నీరు ఇవ్వడంలో జాప్యము అవుతోంది. షట్టర్స్ ఫిక్స్‌చేసి నీరు యిస్తే ఉభయ గోదావరి జిల్లాల్లో 10 లక్షల ఎకరాల్లో రెండవపంటకు నీళ్ళు యిచ్చే అవకాశం వుంది. తొందరగా ఎలక్ట్రికల్ రిమోట్ కంట్రోల్ సిస్టము పూర్తిచేసే

ప్రయత్నం చేయాలి. సెకండ్ క్రాప్ నీరు యివ్వడంలో జరుగుతున్న కరప్షన్ తగ్గిపోతుంది. రెండవ పంటకు దరఖాస్తులు పిలవకుండానే నీటిని యిచ్చే అవకాశం వుంది. ఈ సంవత్సరం రెండవ పంట కాలములో ప్రభుత్వానికి ఫజే పడే చెప్పాం. అరణ్యరోదనే అయింది. షట్టర్స్ ఫిక్స్ చేస్తే నీటికి లోటు వుండదు కావలసినంత నీరు కాలువలలో వుంది అని చెప్పినప్పటికి ఫిన్ప్రియమకోలేదు. షట్టర్స్ నిర్మాణం పూర్తి అయినప్పటికి దానినీ ఆపరేట్ చేసే ఎలక్ట్రికల్ రిమోట్ సిస్టమ్ని కమీషన్ చేయడానికి కృషి చేయాలి. 130 సంవత్సరాల క్రితం సర్ ఆర్థర్ కాటన్ దయవల్ల వచ్చిన ఆయకట్టు క్రింద వున్న ఆయకట్టులో యింకా కొంత సర్వే చేయవలసిన అవసరం వుంది. సర్వే చేస్తే బరాజ్ వచ్చిన తరువాత ఉభయ గోదావరి జిల్లాల్లో 13000 ఎకరాలలో సాగు చేయుడానికి అవకాశం వుంటుంది. ఆ సర్వేను వెంటనే చేయించాలని కోరుతున్నాను.

అలాగే అమలాపురం తాల్యూకాలో సఖినేటిపల్లి లాక్ నుండి ఉప్పుటేరు కెనాల్ అని ఒక క్రొత్త కాలువ త్రవ్వడానికి స్వర్గీయ కళా వెంకటరావుగారు అమలాపురం ఎం. ఎల్. ఎ.గా వున్నప్పటి నుండి ప్రయత్నం చేశారు కాని అది ఇంతవరకూ కాలేదు. దానికి 20 లక్షలు అవుతుంది. 7,8 గ్రామాలకు త్రాగటానికి పుష్కలంగా నీరు లభిస్తుంది. ఆ ప్రాంతంలో మెట్ట పంటలు పండటానికి కూడా అవకాశం వుంటుంది కనుక దాని గురించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ సందర్భంలో ఒక విషయం మనవి చేస్తాను. ఈనాడు ఆంధ్రప్రదేశంలో అన్నపూర్ణ అనిపించుకుంటున్న ప్రాంతం అయిన గోదావరి బ్యారేజ్ క్రింద పది లక్షల ఎకరాలు సాగవుతున్నది. దానికి కారణం ఆంగ్లేయుడు అయినా పుణ్యపురుషుడు, ఋషీశ్వరుడు సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడనే చెప్పాలి. ప్రతిఫలాపేక్ష లేకుండా గుర్రాల మీద, కాలినడకన ఆయన తిరిగి కాలువలు డిజైన్ చేశారు.

అప్పటి ఆయకట్టును దృష్టిలో పెట్టుకొని డిజైన్ చేసిన కాలువలు అని. ఇప్పుడు వాటి క్రిందే ఆయకట్టు మూడు రెట్లు పెరిగింది. కనుక ఇప్పుడు తిరిగి వాటిని మోడరనైజ్ చేసి ఎక్కువ పంట పండించటానికి అవకాశాలు కల్పించేయాలని కోరుతున్నాను. ఈ సందర్భంగా నేను మనవి చేసేది కాటన్ దొరగారి జ్ఞాపకార్థం కేంద్రప్రభుత్వమును రిక్వెస్టు చేసి వారి మెమోరియల్ స్టాంప్ రిలీజ్ చేయించాలని, అందుకు మన ప్రభుత్వం ప్రయత్నించి, కేంద్రప్రభుత్వంతో సంప్రదించి వారి స్టాంపును విడుదల చేయించాలని కోరుతున్నాను. గోదావరి బ్యారేజ్ క్రింద లంక భూములున్నాయి, ప్రతి సంవత్సరం వచ్చే వరదల వల్ల ఒడ్డు కోసుకుపోవడం వల్ల లంక భూములు . గోదావరిలో కలిసిపోతుంటే ఏమీ చేయలేకుండా వున్నాము. విరిగిపోతున్న బాంక్స్ ను ఐడెంటిఫై చేసి ఎస్టిమేట్సు తయారుచేయించి కేంద్రం ఇచ్చే ఫ్లడ్ కంట్రోల్ ఫండ్ నుండి అయినా ఆ

ఆ ఎరోజన్‌ను కంట్రోలు చేయించి ఆ గట్లు కోసుకుపోకుండా చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

ముందు ప్రపోజల్స్ తయారు చేయిస్తే ఆ పిదప కేంద్రాన్ని రిక్వెస్టు చేయవచ్చు. ధవళేశ్వరం ఎస్. ఇ.కి ఈ కార్యక్రమం అప్పగించి ఎస్టిమేట్సు తయారు చేయించాలని కోరుతున్నాను. కమ్యూనికేషన్స్ విషయంలో ఒక నానుడి వుంది, బెస్టు కమ్యూనికేషన్స్ ఎక్కడ వుంటాయో అక్కడ బెస్టు సివిలిజేషన్ వుంటుంది అని. గ్రామీణ ప్రాంతంలో పంచాయితీలకు డబ్బు లేకపోవడం వల్ల, ఆర్ అండ్ బి టేకప్ చేయకపోవడం వల్ల కొన్ని గ్రామాలకు మైన్ రోడ్డుతో కనెక్షన్ లేకుండా వున్నాయి. ఒక రోగిని హాస్పిటల్‌కు తీసుకు వెళ్ళాలంటే మంచాన్ని తిరగేసి దానిమీద పడుకోబెట్టి మోసుకొని తీసుకువెళ్ళే పరిస్థితి వుంది. రోడ్లు డెవలప్ చేయటానికి పంచాయితీలకు ఎక్కువ డబ్బు కేటాయించాలని కోరుతున్నాను. కోనసీమకు మూడు ప్రక్కల గోదావరి, ఒక ప్రక్క సముద్రం వుంది. కోనసీమకు మెయిను భూమితో సంబంధం వుందంటే అది ముప్పయి మైళ్లు దాటితే కాని బ్రిడ్జిలేదు. కనుక ముక్తేశ్వరం నుండి కోటిపల్లి వరకు గోదావరిపై ఒక బ్రిడ్జి కట్టాలని కోరుతున్నాను. ముందుగా ఇన్‌ప్రిన్సిపల్ అంగీకరించి ఎస్టిమేట్స్ తయారు చేయవలసిందిగా కోరుతున్నాను.

ఇక, బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు సంబంధించి మురళీధరరావు కమీషన్ రిపోర్టు వుంది. రిజర్వేషన్స్ సరిగా అమలు కావడం లేదని గతంలో ఆందోళనలు రావడం వల్ల వెంగళరావుగారి ప్రభుత్వం, చెన్నారెడ్డిగారి ప్రభుత్వం బ్యాక్‌వర్డ్ క్లాసు వెల్‌ఫేర్ కమిటీలను వేయడం, ఆ కమిటీలు చేసిన సూచనలను దృష్టిలో పెట్టుకొని మురళీధర్‌రావు కమీషన్ వేయడం, ఆ కమీషన్ రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఆ రిపోర్టును ఆమోదించి టేబుల్‌మీద పెట్టాలని కోరుతున్నాను. అందుకు ముఖ్యమంత్రిగారు వెంటనే ఆ రిపోర్టును ఆమోదించి అసెంబ్లీ ముందుకు తీసుకురావలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్):- అధ్యక్షా, ఒక విషయం తమ దృష్టికి తీసుకు రాదలుచుకున్నాను. గత 28 సంవత్సరాలుగా మన శాసనసభలో ఒక ఆచారం వుంది. ఎసెంబ్లి సమావేశాలు జరిగేటప్పుడు బయట రాష్ట్రంలో ఎక్కడైనా ఒక ఘోర సంఘటన జరిగినప్పుడు ప్రభుత్వం దాని వివరాలు ఎసెంబ్లీలో ప్రకటిస్తూ వుండేది. ప్రభుత్వం తరపున ఏ మంత్రి అయినా దాని గురించి వివరించేవారు. మెహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి తాలూకాలో ఫయిరింగ్ జరిగి ఇద్దరు లంబాడీలు చనిపోయారని పత్రికలో వచ్చింది. అలాగే ఆళ్లగడ్డలో ఎన్నికల సమయంలో ఇద్దరు మర్డర్ చేయబడ్డారని తెలిసింది, ఆ రెంటి గురించి సోమవారంగానీ, మంగళవారంగానీ హోమ్ మినిస్టరుగారు స్టేట్‌మెంటు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :- అధ్యక్షా, బడ్జెటుపై ఈ రోజు జరిగిన చర్చను వెంకటేశ్వరరావుగారు ప్రారంభిస్తూ సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అధికముగా చేపట్టటం సమంజసము కాదన్నట్లు మాట్లాడారు. అదే సందర్భంలో వ్యవసాయ కూలీలకు పెన్షన్ ఇవ్వాలని చెప్పారు, ఒక ప్రక్క సంక్షేమ కార్యక్రమాలు పరిమితంగా తీసుకోవాలని చెబుతూ మరో ప్రక్క ఎలాటి పరిమితి లేకుండా వ్యవసాయ కూలీలందరకూ పెన్షన్ ఇవ్వాలని వారు చెప్పడంలో వున్న భావము ఏమిటో నాకు అర్థం కాలేదు.

ఏది ఏమైనా ఆ పక్షము నుండి యిక్కడ, కౌన్సిల్‌లో కూడ రెండు మూడు రోజుల నుండి జరుగుతున్న చర్చలలో మొత్తానికి వారు ఒక అభిప్రాయాన్ని కలిగించడానికి ప్రయత్నం చేస్తున్నారు. అది ఏమంటే, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ప్రాధాన్యత యిస్తున్నది, అంత ప్రాధాన్యత అవసరంలేదు. దానికి 1.00p.m. బదులు ప్రాజెక్టులు మున్నగు కార్యక్రమాలకు ప్రాధాన్యత యిస్తే బాగుంటుంది అన్నట్లుగా వారు తమ భావాన్ని వ్యక్తంచేశారు. నా బడ్జెటు స్పీచ్‌లోనే యీ విషయాన్ని చాలా స్పష్టము చేయడం జరిగింది. ఈ తెలుగుదేశము ప్రభుత్వము ఒక లక్ష్యం పెట్టుకున్నది. అదేమంటే, ఆర్థిక సాంఘికాభివృద్ధిని సమన్వయపరచడం, తద్వారా యీ 35 సంవత్సరాల కాలములో ఆరు ప్రణాళికలు అమలుపరిచినప్పటికీ ఆ ప్రణాళికల ప్రయోజనము పొందలేక ఇప్పటికీ నూటికి 52 మంది ప్రజలు దరిద్రరేఖ దిగువ వుండి సతమత మవుతున్నప్పుడు, వారికి ఆర్థికంగా సాంఘికంగా కనీస న్యాయం చేకూర్చాలంటే యింత మాత్రం సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టవలసిన అవసరముందని యీ ప్రభుత్వం గుర్తించిందని నేను వారికి మనవి చేస్తున్నాను. ఆ తరువాత వారు గ్రామీణ ప్రాంతాలలో మంచినీళ్ళ సదుపాయాలు సమకూర్చే విషయములో విద్యుత్ పథకాలు అమలుచేసే విషయములో చెప్పారు. దాదాపు యీ సభలో వున్నటువంటి అనేకమంది సభ్యులు యీ మంచినీటి పథకాల గురించి యీ విద్యుద్దీకరణ పథకాల అమలు గురించి వారి వారి నియోజకవర్గాలలో వున్నటువంటి యిబ్బందులను గురించి చెప్పారు. ప్రభుత్వం మరింత విస్తృతంగా యీ కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు సదుపాయాలు సమకూర్చమని కోరారు, వెంకటేశ్వరరావుగారికి నేను మనవి చేయదలచుకున్నాను. ప్రాబ్లెం సెంటర్సుగా గుర్తించబడినటువంటి గ్రామాలు లిస్టు 1, లిస్టు 2 నుండి 12,200 గ్రామాల్లో 83-84 వ సంవత్సరాంతానికి 10,771 గ్రామాలు కవర్ చేయబడినవి. నీటి వసతి కలిగించే కార్యక్రమాల్లో - మిగతా 1428 గ్రామాలు 84-85వ సంవత్సరములో చేపట్టడం జరిగింది. అవసరమైన కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. అందుకనే రాష్ట్ర ప్రభుత్వం వారు 20 కోట్లు రూపాయలను యీ కార్యక్రమానికై 85-86 వ సంవత్సరానికి కేటాయించడం జరిగింది, అట్లాగే ఏడవ ప్రణాళిక

ప్రతిపాదనలలో 200 కోట్లు పెట్టడం జరిగింది. కరువు పథకము క్రింద యిప్పటికి 11.41 కోట్ల రూపాయలు యీ మంచినీటి సరుపరాయం సరఫరార్చే నిమిత్తం ఖర్చు పెట్టడం జరిగింది. కొంతమంది సభ్యులు తెలంగాణా ప్రాంతములో విద్యుదీకరణ పథకాలు సక్రమంగా అమలు జరుగలేదు. అవి అమలు జరిగేట్లు చూడాలని చెప్పారు. ఆ విషయాన్ని ప్రభుత్వం గమనించింది, అవసరమైన చర్యతీసుకుంటుందని మనవిచేస్తున్నాను. తరువాత పెద్దలు రాజేశ్వరరావు గారు తమ ప్రసంగములో భూసంస్కరణల గురించి చెప్పారు. ఈ భూసంస్కరణల విషయములో సుప్రీం కోర్టు తీర్పును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం సవరణలు తయారుచేసినటువంటి మాట యిదివరలో రాష్ట్రప్రభుత్వ పరంగా రెవిన్యూ మంత్రిగా నేను సమాచారం ప్రకటించిన ప్రకారం వాస్తవమని చెబు తున్నాను. అది ప్రభుత్వ స్థాయిలో, మంత్రి వర్గములో పరిశీలనలో మొన్నటివరకు వున్నది. తరువాత వచ్చిన రాష్ట్రపతి స్థాయి అధికారాల కారణంగా యీ సవరణ చట్టం రూపం ధరించలేకుండాపోయింది.

నిన్ననే ముఖ్యమంత్రిగారు యీ విషయములో అవసరమైన చర్య తీసుకుంటామని సభకు హామీ యిచ్చిన సంగతి రాజేశ్వరరావుగారికి తెలుసునని నమ్ముతున్నాను. రెండవది దేవాదాయ ధర్మాదాయ భూములు వాటి ప్రయోజనము గురించి వారు మనవి చేశారు. ఈ విషయములో మనవిచేయదలచుకున్నాను. తెలంగాణాలో గత సంవత్సరం బలవంతా యినాముల రద్దు బిల్లులో దేవాదాయ ధర్మాదాయ భూముల రద్దు కూడచేర్చబడింది. ఉభయ సభలు ఆమోదించి ప్రెసిడెంటు ఆఫ్ ఇండియా ఆమోదానికి పంపించడం జరిగింది. వారి ఆమోదం యింకా రాలేదు. వారి ఆమోదం వచ్చిన వెంటనే అది అమలులోకి వస్తుంది. రెండవది, వారు చెప్పింది, 5 ఎకరాల తరి 10 ఎకరాల మెట్ట భూమి వున్న వారు తప్ప మిగతా వారిని ఆ భూముల నుండి తొలగించి పేదవారికి ఆ భూములు పంపిణీ త్వరగా చేయడానికి ప్రభుత్వపరంగా ఏమైనా చర్య తీసుకుంటే బాగుంటుందనే సలహా యిచ్చారు. దానిని పరిశీలించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఈ బలవంతా యినాముల రద్దు చట్టం సమగ్రమైనటువంటి చట్టం. ఇనాము ఎబాలిషన్ చట్టములో ఒక ఎగ్జంప్షన్ మాత్రం తొలగించి యీ బలవంతా యినాములను దేవాదాయ ధర్మాదాయ యినాములను రద్దుచేయడం జరిగింది. అవి రద్దుచేసిన తరువాత యీ భూముల ప్రయోజనము ఏ రూపంగా ఆ భూములు అనుభవిస్తున్నవారి నుండి తీసుకొని వారు చెప్పినట్లుగా భూమి లేనివారికి యితర ప్రజలకు అందేట్లు చేయ డానికి ఏమి చేయాలనేది ఒక సమగ్రమైనటువంటి పథకము రూపొందించి మరొక శాసనం ప్రవేశపెట్టవలసిన అవసరం వుంది. ప్రెసిడెంటు ఆఫ్ ఇండియా నుండి ఆమోదం వచ్చిన తరువాత ఆంధ్ర-తెలంగాణాలకు కలిపి యీ విషయం, పరిశీలించడం జరుగుతుం

దని మనవి చేస్తున్నాను. ఆ తరువాత వారు రైతులకు గిట్టుబాటు ధర లభించడానికి రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఇది రాష్ట్ర సబ్జెక్టు కానప్పటికీ, కేంద్ర పరిధిలో వున్నప్పటికీ ఒక అగ్రికల్చరల్ ప్రైసెస్ కమీషన్‌ను నియమించి ఎందుకు యీ విషయములో మనము ముందడుగు వేయకూడదనే సలహా యిచ్చారు. వారు యిచ్చినటువంటి సలహా నిజంగా ఆలోచించ దగినటువంటిది. దానిని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి నిజంగా అటువంటి అగ్రికల్చరల్ ప్రైసెస్ కమీషను నియమించినందువల్ల రాష్ట్ర రైతాంగానికి మేలుచేయడానికి ఉపయోగపడుతుంది అనుకుంటే రాష్ట్ర ప్రభుత్వానికి యీ విషయములో అభ్యంతరం వుండవలసిన అవసరంలేదు. ఈ విషయములో నిపుణులైనటువంటి వారి సలహా తీసుకొని అవసరమైన చర్యలు తీసుకొని యీ కమీషను ఎపాయింటుమెంటు అవసరమైతే ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. ఆ తరువాత వారు, సహకార సంఘాల పరపతి క్రింద ఈనాడు మనము రైతులకు అందిస్తున్న ఋణసహాయం, పంటలు పోయినా కూడ వడ్డీ మాత్రం పోదని, ఒకప్పుడు అసలుకంటే వడ్డీయే పెద్ద ఎత్తున వసూలు చేస్తున్నారని, ఈనాడు రైతు సంక్షేమంవల్ల ఈ పరపతి సంఘాలు పట్టింపు లేని వ్యవస్థగా వున్నాయని, ఆ పరిస్థితిని మార్పు చేయడానికి ఒక కమిటీని వేసి దాని పునర్వ్యవస్థీకరణ కొరకు అవసరమైన చర్యలు తీసుకుంటే బాగుంటుందనే సలహా యిచ్చారు. అది కూడ చక్కటి సలహా.

రాష్ట్ర ప్రభుత్వం దీనిని కూడా నిపుణులు ద్వారా పరిశీలన చేయించి అవసరమైన చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. ఇకపోతే ఈ విద్యుత్ పథకాల విస్తరణ కార్యక్రమాల విషయంలో కొన్ని గ్రామాలలో స్పెషల్ గ్యారంటీ యిస్తున్నందువల్ల యీ రూ. 50 ల హార్స్‌పవర్ అనే ఫ్లాట్ రేటు వారికి వర్తించకుండా యిబ్బందులు కల్గిస్తున్నారని, వారు చెబుతున్నారు. అది నిజమే అయితే యీ విషయంలో వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, అన్ని గ్రామాలకు ఒకే సదుపాయం కల్గించి యేదో స్పెషల్ గ్యారంటీ యిచ్చినందువల్ల ఆ గ్రామ రైతులకు న్యాయం కల్గిస్తామని, వారికి అన్యాయం చేయడం భరించరాని విషయం అని, అవసరమైన చర్యలు ఎలక్ట్రిసిటీ బోర్డు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. మంచినీటి వసతి గ్రామాలలో కల్గించడంలో, కొన్ని గ్రామపంచాయితీలకు ఆర్థిక వసతులు లేనందువల్ల వారు కంట్రిబ్యూషన్ కట్టలేని స్థితిలో వుండడంవల్ల యిప్పుడు అమలు జరుగకుండా పోతున్నది. అందువల్ల కనీసం కరువు ప్రాంతాలలో వారికి యీ కంట్రిబ్యూషన్ సంబంధన సడలించే పద్ధతి కనిపెట్టమని చెప్పినారు. దీనిని కూడా పరిశీలించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. రాష్ట్రంలోని కరువు ప్రాంతాలలోని [illegible] రైతులకు ప్రత్యేకంగా మేలు చేయడానికి ఎత్తిపోతల పథకాలు అమలుపరచాలని అన్నారు.

ఈనాడు యీ ప్రభుత్వం యీ కార్యక్రమాన్ని ఒక అపఖ్యాతిగా పెట్టుకున్నది. సన్నకారు చిన్నకారు మొత్తం రైతు లోకానికి మేలు కలగాలంటే తెలంగాణాలో ముఖ్యంగా మొత్తంలో కుష్కీ భూములను తరి భూములుగా మార్చడానికి అవసరమైన నీటి వనర్లు సమకూర్చినప్పుడు మాత్రమే వారికి న్యాయం చేకూర్చినట్లు అవుతుందని, లేకపోతే యీ రైతు లోకానికి న్యాయం జరగదనే భావనతో యీ ప్రభుత్వం వచ్చిందని, యీ విషయాన్ని పరిశీలిస్తుందని కొన్ని ప్రాంతాలలో పరిశీలనకు అప్పుడే ఒక స్పెషల్ డివిజన్‌ను వేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఉదాహరణకు మహబూబ్ నగర్ జిల్లా కరువు ప్రాంతంలో కల్వకుర్తి, అచ్చంపేట కూడా యెత్తు ప్రాంతంలో ఉండి యీ ప్రాంతం నుంచి నీరు తీసుకొని రావడానికి వీలులేనప్పుడు ఆ ప్రాంతం పరిశీలన చేసేందుకు, అఖిలపక్షం కమిటీ వారు యిచ్చిన సలహా మేరకు ఒక స్పెషల్ డివిజన్‌ను వేయడం జరిగింది. వారు పరిశీలన కూడా చేస్తున్నారు. అంతే కాకుండా కరువు నివారణ కార్యక్రమాలు చేపట్టే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం యీ ఎత్తిపోతల పథకం ఒక ముఖ్యమైన కార్యక్రమంగా గుర్తిస్తుందని మనవి చేస్తున్నాను. ఆ తర్వాత మిత్రులు ఓంకార్ గారి నియోజకవర్గంలో అనేకమంది గొల్లవారి గొర్లు చనిపోయినాయని, బ్యాంకు వారు వారికేమీ సదుపాయం కలుగజేయడం లేదని, దానిని గురించి పరిశీలించాలని కోరినారు. పరిశీలించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

సన్నకారు, చిన్నకారు రైతులు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. దానికి యిప్పుడే మనవి చేసినాను. ఈ సన్నకారు, చిన్నకారు రైతుల సంక్షేమానికి అతి ముఖ్యమైనది వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడానికి వారి పంట పొలాలకి సేద్యపు నీటి వనర్లు సమకూర్చడమే సరియైన సమాధానం దీనికి ఈ ప్రభుత్వం అవసరమయిన అన్ని చర్యలు తీసుకోవాలని అనుకుంటున్నది. వారికి కేటాయించిన మొత్తం సకాలంలో ఖర్చుపెట్టేటట్లు చూడాలని అన్నారు. దీనితో ప్రభుత్వం పూర్తిగా యేకీభవిస్తుందని కేటాయించిన మొత్తం పూర్తిగా ఖర్చు కావలసిందేనని, యెక్కడయినా ఈ కేటాయింపులు సక్రమంగా ఖర్చు పెట్టకపోతే ప్రభుత్వం అందుకు బాధ్యులైన వారి నుంచి సంజాయిషీ తీసుకుంటుందని వారిపై అవసరమయిన చర్యలు తీసుకోవడానికి వెనుకంజ వేయదని మనవి చేస్తున్నాను. మిత్రులు విజయరామరాజుగారు ఈ ఓవర్ డ్రాఫ్ట్ గురించి మాట్లాడినారు. ముఖ్యమంత్రిగారు 9-3-1985 న ఓవర్‌డ్రాఫ్ట్ పొజిషన్ రూ. 178 కోట్లు ఉందని చెప్పినారు. అంతకంటే యిప్పుడు చెప్పవలసింది యేదీ లేదనీ అనుకుంటాను. ఇతర శాసనసభ్యులు కూడా తమ నియోజకవర్గాలకు సంబంధించి రాష్ట్రంలో ప్రభుత్వపరంగా జరుగుతున్న కార్యక్రమాలు గురించి అనేక మంది సలహాలు యిచ్చినారు. ఈ సలహాలన్నీ ప్రభుత్వం పరిశీలిస్తుందని, దానిని పరిశీలించడమే కాకుండా

సముచితమైన సలహాలను ఆచరణ సాధ్యం చేయడానికి అవసరమయిన చర్యలు తీసుకుంటుందని మనవిచేస్తూ యీ అప్రొప్రియేషన్ బిల్లులను ఆమోదించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :- నేను రెండే రెండు పాయింట్స్ రెయిజ్ చేసినాను. ఈ రెండింటి గురించి చెప్పలేదు. ఈ బడ్జెట్టు విషయంలో డిస్కషన్ చేయడానికి యిక్కడ ఉండే సభ్యులతో కమిటీలువేస్తే వారు ఆఫీసర్స్ ఎదురుగా కూర్చుని ఈ హవుస్ నకు సరియైన ప్రపోజల్స్ పెట్టవచ్చును. ఆ విధంగా ఈ హవుస్ పైను సేవ్ చేసిన వారము అవుతామని అన్నారు. రెండవది ప్రభుత్వ సిబ్బందికి ఒక హామీ యివ్వాలని ఈ రెండింటికి మంత్రిగారు చెబితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :- నేను యిప్పుడే మనవిచేసినాను. మీరంతా సభ్యులకు మీరేవయిలే వ్యక్తిగతంగా సమాధానం చెప్పలేదో వారిచ్చిన సలహాలు అన్నీ పరిశీలించి అవి సమంజసమైనవి, సమగ్రమైనవి అనుకున్నప్పుడు ఆచరణ సాధ్యం చేయడానికి అవసరమయిన చర్యలు తీసుకుంటామని చెబుతున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :- దీనినే యింతకు ముందు గవర్నమెంటు ఒప్పుకోవడము జరిగింది. పోయిన బడ్జెట్టు సమావేశాలప్పుడు దీనిని ఒప్పుకున్నారు. ఇప్పటయినా ఆ కమిటీలను వేస్తారా ?

[ జవాబు లేదు ]

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :- నేను అడిగిన దానికి రిప్లయి యివ్వలేదు.

Mr. SPEAKER :- He has already replied. You cannot expect what you want.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :- సమాధానం రాకపోవడమే రిప్లయి అంటారా ? ఏమి సమాధానం చెప్పకపోవడమే రిప్లయి అంటే గమ్మున కూర్చుంటాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- ఈ బడ్జెట్టు కమిటీలు యేర్పాటు చేయడం ఇది ఒక మంచి సాంప్రదాయం. ఇది కూడా రూల్స్‌లో మార్పురావాలి దీనిని మనం ఇది వరకే చర్చించినాము. రూల్సు కమిటీ చర్చించి నిబంధనలలో మార్పు తీసుకొని వచ్చి బడ్జెట్టు, యితర సమస్యలు కూడా చర్చించడానికి వేర్వేరు కమిటీలను యేర్పాటు చేసి నిబంధన యేర్పడితే తప్ప యేమీ చేయలేము. ఇది మనకు సంబంధించిన సమస్య. మంత్రిగారికి సంబంధించినది కాదు. ఇది తమరే ఆలోచించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- మంచిది.

శ్రీ వడిపూడి ప్రభాకరరావు :- ఆర్థికశాఖామంత్రిగారు సమాధానం చాలా క్లుప్తంగా "కట్టే కొట్టె, తెచ్చె" అని చెప్పి 15 నిముషములలో ముగించినారు. ఇంకా యితర సభ్యులు లేవదీసిన అనేక ముఖ్య విషయాలను అందులో ఒకటి ముఖ్యమంత్రిగారు గవర్నమెంటు ఉద్యోగస్థుల రిటైర్‌మెంటు గురించి వయో పరిమితి 55 సంవత్సరములు పెట్టినారు. మరల భాస్కరరావుగారు వచ్చిన తరువాత దాన్ని 58 చేసినారు. దానిని మొట్టమొదట 55 సంవత్సరములకు తీసుకున్నారు. దానిని మార్చకుండా 55కు రివర్సు అని అంటే, మొదట్లో ఆయన తీసుకున్న నిర్ణయం తప్పు అని యిన్‌డైరక్టుగా ఒప్పుకున్నట్లే అని కామన్‌మేన్‌కు అనిపిస్తుంది. కాబట్టి 1983-84 లోపల భాస్కరరావుగారి మంత్రివర్గం, రామారావుగారి మంత్రివర్గం లోపల ఏమైనా అయితే ఉద్యోగస్థులు విరమింపబడినారో, వారికి పెన్షనరీ బెనిఫిట్ చేకూర్చడం కాని, లేకపోతే తిరిగి ఉద్యోగంలోకి రావాలని అభిలాష వున్న వారిని ఉద్యోగంలో కొనసాగించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ? అని నేను స్పష్టంగా లేవదీయడం జరిగింది.

ఇది హ్యూమానిటీ ప్రాబ్లం. ఒకసారి ఆ కాలము వున్నప్పటికీ కూడా, కాన్‌స్టిట్యూషనల్ రైట్ వున్నప్పటికీ కూడా, రామారావు గారిని దింపేసినా మెజారిటీ ఆఫ్ అసెంబ్లీ సభ్యులు ఆందోళన చేశారు. ప్రజలు ఆందోళన చేశారు. మరల ముఖ్యమంత్రిగా రీయిన్‌స్టేట్ చేశారు. అదేవిధంగా నోరులేని ఉద్యోగస్థులకు అన్యాయం జరిగిందని ఇదే ముఖ్యమంత్రిగారు భాస్కరరావుగారు చేసిన నిర్ణయాన్ని రివర్సు చేసిన తరువాత, గతములో చేసిన తప్పిదంవల్ల ఎవరయితే విక్టిమ్స్ అయ్యారో, వారికి తిరిగి సమాధానము చెప్పవలసిన నైతిక బాధ్యత ఈ ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి లేదా యని స్పష్టంగా ప్రశ్నిస్తున్నాను. తప్పనిసరిగా దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

**Sir P. Mahendranath : Sri, to all those who retired before attaining 58 years, the Government has passed orders for refixing pension, as if they had retired on attaining 58 years by allowing increments.**

రెండవ విషయం వారు చెప్పారు. అది భాస్కరరావు గారి ప్రభుత్వమా ? లేక రామారావు గారి ప్రభుత్వమా అనే ప్రశ్నలోకి వెళ్ళదలచుకోలేదు. ప్రభుత్వము ఒకటి న్యాయమని అంగీకరించింది. మరల దానికి భిన్నమైన ఆలోచన చేయలేదు. లేని విషయాన్ని చర్చకు తీసుకొనివచ్చి, దాని విషయంలో ఏదో చెప్పమని పలుమార్లు వత్తిడి చేయడం, చివరకు నిన్ననే ముఖ్యమంత్రిగారు దానిని స్పష్టం చేయడం, చేసిన తరువాత కూడా 83 సంవత్సరాలు ఏమంటారు ? 84 ఏమంటారు ? 85 ఏమంటారు ? అని అడగడం ఇది న్యాయం కాదు. ఒకసారి చాలా స్పష్టంగా ముఖ్య మంత్రిగారు చెప్పింది

ఏమిటంటే "అయ్యా," మేము ఒక నిర్ణయం తీసుకొన్నాము. దానికి భిన్నంగా మేము ఆలోచించడం లేదు' అని అన్నతరువాత, ఇంకా ఏముంటో చెప్పడని అంటే అర్థమయ్యేమాట కాదు. ఉద్యోగస్థుల మధ్య, ప్రభుత్వము మధ్య అనుసరంగా ద్వేష భావాన్ని సృష్టించడానికి కొన్ని రాజకీయ శక్తులు ఈ విధమైన ఎత్తుగడలు వేస్తున్నారా అనే అనుమానం కలిగే అవకాశముంది కనుక ఆ పని చేయవద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ వడిపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఆర్థిక శాఖా మంత్రిగారు, ఏదో వెస్టెడ్ ఇంటరెస్టుతోటి, రాజ్యాంగవిరుద్ధమైన పద్ధతుల లోనైనా ఉద్యోగస్తులను ప్రభుత్వము మీదికి రెచ్చగొడుతున్నారనే భావముతో మాట్లాడడం సరైనదికాదని మనవి చేస్తున్నాను. ఏ ఉద్దేశంతో, ఏ యాస్పెక్ట్‌తో ఏ రామారావుగారు 35 ఏండ్లు చేశారో, ఆ రామారావుగారి 58 సంవత్సరాలను స్టేటస్‌కో రెస్టోర్ చేసి, భాస్కరరావు గారి నిర్ణయాన్ని కాదని అసెంబ్లీదా యాక్సెప్ట్ చేసినపుడు, గతములో ఆయన చేసిన నిర్ణయం పొరపాటని మనవి చేస్తున్నాను. రామారావుగారిని ఏ అసెంబ్లీ స్థానము నుండి దించేశారో అదే స్థానానికి కూర్చోబెట్టడానికి మీరు, మరి ప్రజానీకం ఎందుకు సపోర్టు చేశారు ? ఎందుకంటే ఒక అన్యాయం జరిగిందనే ఉద్దేశముతో ప్రజానీకం మీరు సపోర్టు చేశారు; అలాంటప్పుడు మరల ముఖ్యమంత్రిగానే ఎందుకు కూర్చోబెట్టారు ? ఇంకో పదవిలో ఎందుకు కూర్చోబెట్టలేదు ? అలాగే ఏ ఉద్యోగస్తులయితే తనకున్న కాలంలో మిలిని పోగొట్టుకున్నారో, ఆ ఉద్యోగస్తులే ఇంకా 58 వరకు కంటిన్యూ చేయమని అడగడంలో తప్పేమి ? ఇది ప్రతిపక్షాలు రెచ్చగొట్టిన విషయమేనా ఆలోచన చేయండి? వారేదో ప్రభుత్వము మీద రెచ్చగొట్టుతున్నారనేది అభ్యంతరకరమైన విషయం. నేను అడిగిన దానికి అన్న ఆ మాటను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. అల్టీరియర్ మోటివ్స్ ఏమిటి.

Only on humanitarian grounds we are pointing out the constitutional right, Let the Minister clarify the doubt.

Mr. Speaker : Already sufficient explanation has been given in this connection. No further explanation would be given in this regard. I am not going to allow any more question on that count.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) : నిన్న ముఖ్య మంత్రిగారు 30 సంవత్సరాలకు క్లారిఫయి చేశారు. అదికూడా ఎంతో ఒత్తిడి చేస్తేగాని ఆమాట అనలేదు. ఇది అంతా ముసుగులో గుద్దులాట ఎందుకు ? 58 సంవత్సరాలైతేనే రిటైర్‌మెంట్, యింకో దానిని గురించి ఆలోచన లేదని అంటే సరిపోతుంది కదా, ఉన్న అపోహాలన్నీ

ఒకసారే పోతాయి. అయినా చాలా అపోహలు, మిస్ అండర్‌స్టాండింగ్ వున్నాయి. నష్టం మాకు కాదు. నష్టము అధికార పార్టీకి వుండకూడదని. మేము మిత్రపక్షాల వారము, జాగ్రత్తతో క్లారిఫయి చేయమని అడుగుతున్నాను. అర్థిక శాఖామాత్యుల వారిని క్లియర్‌గా 58కి తక్కువ వారి గురించి ఆలోచన లేదు అని చెప్పమనండి ?

Mr. SPEAKER: No further clarification is required on this count. I have already given my Ruling.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి: అది అన్యాయం.

మిస్టర్ స్పీకర్: ఒకసారి రూలింగ్ యిచ్చిన తరువాత మరల చెప్పడం సబబు కాదు. నేను ఫైనాన్స్ మినిష్టరుగారిని మరల అడుగను. ఇది వరకే రూలింగ్ చెప్పడం జరిగింది. నిన్ననే ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు.

Mr. Speaker: The question is:

"That the Andhra Pradesh Appropriation Bill 1985 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considered.

Mr. SPEAKER :- I shall now put the clauses to vote.

The question is :

"That Clauses 2, 3, Schedule Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

( Pause )

The Motion was adopted and Clauses 2, 3 Schedule, Clausel, Enacting Formula and long Title were added to the Bill.

Mr. SPEAKER : The Finance Minister will move the Bill to pass.

Sri P. Mahendranath : Sir, I beg to move "That the Andhra Pradesh Appropriation Bill, 1985, be passed."

Mr. SPEAKER : Motion moved.

The Question is :

"That the Andhra Pradesh Appropriation Bill, 1985 be passed.

(Pause)

The motion was adopted and the Bill was passed.

Mr. SPEAKER :- The question is :

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1985 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered

Mr. SPEAKER : I shall now put the clauses to vote.

The question is :

"That Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

( Pause )

The Motion was adopted and Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting formula and Long Title were added to the Bill.

Mr. SPEAKER : Now the Finance Minister will move the Bill for passing.

Sri P. Mahendranath : Sir, I beg to move :

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1985 be passed.

Mr. SPEAKER : Motion moved.

The question is :

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1985 be passed.

( Pause )

The Motion was adopted and the Bill was passed.

Mr. SPEAKER : Now the House stands adjourned to ɜet again at. 8-30 a.m., on Monday, the 18th March 1985.

(The House then adjourned to meet again at 8-30 a.m., on onday the 18th March. 1985.)

## APPENDIX

## REPORT ON THE DECISIONS OF THE BUSINESS ADVISORY COMMITTEE TAKEN AT ITS MEETING HELD ON 15TH MARCH, 1985

1-30p.m.

The following decisions were taken by the Business Advi-ry Committee at its meeting held on 15th March, 1985 in gard to the Business to be transacted in the Assembly.

| | |
|---|---|
| -3-1985 (Aonday) | 1. The Andhra Pradesh Abolition of Posts of part-time Village Officers Bill, 1985<br>2. Short Discussion on the Scarcity of Drinking water in the State. |
| ɩ-3-1985 ('uesday) | 1. Government Bills<br>2. Short Discussion on severe drought condition prevailing in the State |
| )-3-1985 (Vednesday) | 1. Government Bill<br>2. Short Discusssion on the Law and Oder·situation in the State. |

—]o[—